Postel No. MBN/08/2016-2018





పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు సమూలంగా వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :21 | సంచిక :172 | సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | మంగళవారం 17 సెప్టెంబర్ 2024 | పేజీలు :12 | వెల రూ5 /-


# రూ.4,944 కోట్ల అప్పు ఇవ్వండి

**ప్రపంచ బ్యాంకుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన**



**హైదరాబాద్:**ఇటీవలే రాష్ట్రానికి వచ్చిన ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందంతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మరియు అధికారులు సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. చర్చించిన అంశాల పై ప్రతిపాదనలు రూపొందించి పంపాలని ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందం సూచించింది. దానికి అనుగుణంగా ట్రామాకేర్ సెంటర్లు, డయాలసిస్ యూనిట్లు, వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్లు మరియు ఇతర అంశాలకు రూ.4,944 కోట్ల రుణం కావాలని ప్రతిపాదించింది రాష్ట్ర ప్రభుత్వం.

# రోడ్లపై చెత్త వేయకుండా జీహెచ్ఎంసీ సిబ్బందికి ప్రజలు సహకరించాలి

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** గణేష్ నిమజ్జనం నేపథ్యంలో బల్దియా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రోడ్లపై చెత్త వేయకుండా జీహెచ్ఎంసీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. మొత్తం 15 వేల మంది జీహెచ్ఎంసీ సిబ్బంది నిమజ్జనంలో పాల్గొంటున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో 465 క్రేన్స్, హుస్సేన్ సాగర్లో 38 క్రేన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జీహెచ్ఎంసీ నిమజ్జన కార్యక్రమాలు ఏర్పాటు చేసిందన్నారు. రేపటి నుంచి మూడు రోజుల పాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి అసలైన పని ఉంటుందని



జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి పేర్కొన్నారు.

**సెలవులు రద్దు...**

కాగా.. రేపటి మహా నిమజ్జనానికి జీహెచ్ఎంసీ తరఫున ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 160 గణేష్ టీమ్స్ పనిచేయనున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిమజ్జనానికి 10 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు అయ్యాయి. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. నిమజ్జనం మరుసటి రోజు అదనంగా మరో 500 మంది సిబ్బంది పాల్గొననున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 73 వినాయక పాండ్స్, పెద్ద చెరువులలో నిమజ్జనానికి ఏర్పాటు చేశారు. అలాగే రేపటి నుంచి మూడు రోజులపాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

# విద్యా సంస్థల దుస్థితిపై ప్రభుత్వం స్పందించాలి

**పెండింగ్ బిల్లులను చెల్లించాలి**
**విద్యా ప్రమాణాలను పెంచాలి**
**సీఎం రేవంత్ కు హరీష్ రావు లేఖ**

**హైదరాబాద్:**రాష్ట్రంలో రోజురోజుకీ పతనమవుతున్న విద్యావ్యవస్థ. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల తక్షణ పరిష్కారం కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాసారు. 9 నెలల మీ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్లెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ



పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. కేసీఆర్ పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు మీ పాలనలో సమస్యలకు నిలయాలుగా మారాయి. గురుకులాల దుస్థితి గురించి వార్తలు నిత్యకృత్యమైనా మీ ప్రభుత్వానికి పట్టింపులేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో కృషి చేసి పటిష్టపరిచిన గురుకులాలను మీ ప్రభుత్వం 9 నెలల్లోనే ధ్వంసం చేసింది. సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చిందని పేర్కొన్నారు. దాదాపు 1900 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యను చేరువచేయండి. ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించి విద్యా బోధన జరిగేలా చూడాలి. తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలి. సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను పునర్ ప్రారంభించి, స్కూల్ డ్రాపౌట్స్ తగ్గించేలా చూడాలి. పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలి. పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టళ్లల్లో పని చేసే అవుట్ సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి. పెండింగ్ లో ఉన్న వసతి గృహాల అద్దెలు చెల్లించాలి. వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. ఈ ఏడాది ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు గురుకుల పాఠశాల విద్యార్థులకు రావాల్సిన రూ. 62 ( కాస్మోటిక్ రూ. 50, హెయిర్ కటింగ్ రూ. 12) ఇప్పటి వరకు అందలేదు. కాలేజీ విద్యార్థులకు ప్రతి నెల అందాల్సిన రూ. 500 పాకెట్ మనీ ఇప్పటి వరకు అందలేదు. వెంటనే చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు.

## ట్యాంక్ బండ్ పై గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్:**హైదరాబాద్ ఇన్ చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ట్యాంక్ బండ్ పై గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. అయన వెంట పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి .. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి..ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్..ఎమ్మెల్సీ బలమురి వెంకట్..జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తదితరులున్నారు. నగర వ్యాప్తంగా మంగళవారం గణేష్ నిమజ్జనం ఉండడంతో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కి మంత్రి ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన క్రేన్లు, నిమజ్జనం తరువాత వ్యర్థాలను తొలగించడానికి శానిటేషన్ సిబ్బంది, విద్యుత్ వాటర్ వర్క్స్, పోలీస్ భద్రత తదితర అంశాల అధికారులతో చర్చించారు.



# మీరెందుకు భయపడుతున్నారు

**తెలంగాణ విమోచన దినోత్సవాలు నిర్వహిస్తే నేనే పాల్గొంటా..**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్**

పరేడ్ గ్రౌండ్ విమోచనోత్సవాలకు సీఎం రావాలి. నిజాం పాలన నుండి విముక్తి కల్పించిన పటేల్ మాకు ముమ్మాటికీ హీరోనే మేం ఆయన వారసులమే నని ఎంపి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే సర్దార్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. 6 గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. .కేసీఆర్ కుటుంబం ఖాళీగానే ఉంది కదా.. ఢిల్లీ సీఎం పదవిచ్చేందుకు రాజీనామా చేశారేమో నని బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎవరికి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో అధికారికంగా ఎందుకు ఉత్సవాలు నిర్వహించడం లేదు? పేరు మార్చి తెలంగాణ చరిత్రనే కనుమరుగు చేస్తున్నరు. నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన వారి త్యాగాలను అవమానిస్తున్నరు. అందుకే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం లేదు. కాంగ్రెస్ కు చేతనైతే తెలంగాణ విమోచన దినోత్సవం, పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తే తప్పకుండా నేనే హాజరవుతా. వారికి చేతకాకుంటే కేంద్రం పరేడ్ గ్రౌండ్ లో అధికారికంగా నిర్వహిస్తున్న, తెలంగాణ విమోచన దినోత్సవానికి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు. ఏమన్నారంటే. విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవ లేకుండా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతున్నా. హుస్సేన్ సాగర్ లో గణేశ్ నిమజ్జనంపై రాష్ట్ర ప్రభుత్వం భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీతో చర్చించి ప్రజలకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నా. హిందువుల పండుగలపై వివక్ష చూపుతున్నారనే భావన హిందువుల్లో నెలకొంది. ఆ భావనను తొలగించేలా ప్రభుత్వం వ్యవహరించాలి.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్





**హైదరాబాద్:**సెక్రటేరియట్ ఎదుట మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం ప్రాణాలు పణంగా పెట్టిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశం కోసం తల్లిని కూడా పొగోట్టుకున్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని అన్నారు. యువతకు దశా దిశా చూపిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. సీఎం రేవంత్ తన ప్రసంగంలో బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. రండి... విగ్రహాన్ని ఎవడొచ్చి తొలగిస్తాడో నేను కూడా చూస్తా... మాపై నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లేళ్లు మొలిపిస్తా అని హెచ్చరించారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిందే రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. కంప్యూటర్లు రాకపోతే సిద్ధిపేటలో ఇడ్లీ, వడ అమ్ముకునేవాళ్లని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా తామే పెడతామని స్పష్టం చేశారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు, మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారత రత్న మనందరి మార్గదర్శి దేశాన్ని 21 వ శతాబ్దంలోకి తీసుకురావడానికి మనం ఉపయోగిస్తున్న సాంకేతిక టెక్నాలజీ విప్లవానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ నాంది పలికారని అన్నారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం చేసారని అన్నారు.

వార్తాతరంగాలు



## సంపాదకీయం

# రాహుల్ గ్రాఫ్ పెరుగుతోందా

పొలిటికల్ సెన్సేషన్. ఫైర్ బ్రాండ్ పాలిటిక్స్‌కు కేరాఫ్. అతని ప్రతి మాట ఇప్పుడో పెద్ద సంచలనం. తానిచ్చే ప్రతి స్టేట్‌మెంట్ చర్చనీయాంశమే. గడ్డుకాలం అయిపోయింది. సీన్ మారింది. ఇప్పుడు రాహుల్ గాంధీ మాట్లాడే ప్రతీమాటకు బీజేపీ ఆలోచించి సమాధానం చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఒకప్పుడు రాహుల్ ఏ కామెంట్ చేసినా లైట్ తీసుకున్న కమలనాథులు ఇప్పుడు ప్రతీ చిన్న మాటకు కౌంటర్ ఇవ్వడం లేకపోతే సంజాయిషీ ఇచ్చుకుంటున్నారు. అంతలా కమలం పార్టీ కళ్లలో నలుసులా మారారు రాహుల్ గాంధీ.అమెరికా పర్యటనలో రాహుల్ చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి. మోదీ, ఖీూ టార్గెట్‌గా విమర్శల దాడి పెంచుతున్నారు. మోదీ అంటే విద్వేషం లేదంటూనే మాటల బాణాలు ఎక్కుపెడుతున్నారు. యూఎస్ టూర్‌లో రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవుతున్నాయి. సిక్కులు భారతదేశంలో తలపాగా పెట్టుకోవడానికి, గురుద్వారాకు వెళ్లడానికి అనుమతించబోతున్నారా లేదా అనేదానిపై పోరాటం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం సిక్కులకే కాదు, అన్ని మతాలకు సంబంధించిన విషయమంటూ కామెంట్ చేశారు రాహుల్.2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత పీఎం మోదీ పట్ల ఉన్న భయం పోయిందంటున్నారు రాహుల్. ఎన్నికల తర్వాత ఏదో మార్పు వచ్చిందని.. అంతకముందు ప్రధాని మోదీ భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. వివిధ ఏజెన్సీలు, మీడియా, ఐటీ చిన్న, మధ్య తరహా వ్యాపారాల్లో కూడా భయాన్ని కల్పించే ప్రయత్నం జరిగిందన్నారు. కానీ అవేమీ పని చేయలేదని.. అందరిలో భయం మాయమైందంటున్నారు. మోదీ ప్రభావం తగ్గిపోయిందని.. 56 ఇంచుల ఛాతీ, దేవుడితో ప్రత్యక్ష సంబంధం అంతా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సీరియస్‌గా రియాక్ట్ అవుతోంది. విదేశీ గడ్డపై భారత్ పరువు తీసేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని.. సిక్కుల ఊచకోతకు ఎవరు కారణమో రాహుల్ సమాధానం చెప్పాలంటూ ప్రశ్నిస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలంటూ సూచిస్తున్నారు కమలనాథులు.సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై కూడా విమర్శలు చేశారు రాహుల్. ఎన్నికలు పారదర్శకంగా జరిగినట్లు తాను భావించట్లేదని.. ఫేర్ ఎలక్షన్ జరిగితే బీజేపీకి 240 సీట్లు కూడా వచ్చేవి కావంటున్నారు రాహుల్. ఆర్థిక అండతో పాటు ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఏం కావాలో అదే చేసిందని.. తమ బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ప్రచారంపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారన్నారు రాహుల్. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గా?ంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది- దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ది పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి- రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. వైసీపీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి: రోజాతో సమాన హోదా రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూర్ఖులుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.అగ్రరాజ్యం అమెరికాకు వెళ్లిన రాహుల్.. ఔఖీఎల మీటింగ్‌లో బీజేపీ తీరుపై తీవ్రస్థాయి విమర్శలు చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతోన్న రాహుల్ గ్రాఫ్.. ఔఖీఎల్లో వస్తున్న స్పందన చూసి బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. రాహుల్ ప్రతి మాటలో నిజం ఉందని.. బీజేపీ వ్యవస్థలను నాశనం చేసిందని.. దేశాన్ని ఆగం పట్టించిందని ఘాటుకు కౌంటర్ ఇస్తోంది హస్తం పార్టీ. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ యూఎస్ టూర్‌లో చేసిన వ్యాఖ్యలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా డైలాగ్‌వార్‌కు తెరదీశాయి. ఇది ఎటు టర్న్ తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.అమెరికా పర్యటనలోఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ దేశంలో రిజర్వేషన్ల విషయంతో పాటు పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విదేశాల్లో భారత్ కు వ్యతిరేకంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అమెరికాలో భారత దేశాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు.. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ పార్టీ నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీకి ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను.. బీజేపీ ఉన్నంతకాలం దేశంలో రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు. అదేవిధంగా దేశ భద్రతతో ఆటలాడలేరని అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీ ప్రతీసారి దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అమిత్ షా అన్నారు. ప్రాంతీయ వాదం, మతం, భాష పరంగా చీలకలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటన బయటపెట్టిందని అమిత్ షా అన్నారు.

# వైవిధ్యభరితం.. వామనావతారం



"సంభవామి యుగే యుగే"... ధర్మ సంస్థాపనకోసం అవసరమైన సందర్భాల్లో అవతరిస్తూనే ఉంటా'నని శ్రీమహావిష్ణువు అభయ ప్రదానం చేశాడు. ఆ పరంపరలో ఆవిష్కారమైనది...వామనుడు లేదా త్రివిక్రముడు, హిందూ పురాణాల ప్రకారం శ్రీమహావిష్ణువు యొక్క దశావతారాలలో ఐదవ అవతారం. భాద్రపద శుద్ధ ద్వాదశి నాడు అదితి, కశ్యపుల కుమారుడిగా శ్రీహరి వామన మూర్తిగా అవతరించాడు. దీన్ని వామన ద్వాదశిగా, విజయ ద్వాదశిగా వ్యవహరిస్తారు. సృష్టిలోని జీవావరణంలో జీవులు సూక్ష్మ రూపం నుంచి మహా భారీకాయం వరకు వైవిధ్య భరితంగా గోచరమవుతాయి. ఈ అణుత్వం, మహారూపాలు పరస్పర విరుద్ధమైనవి. కానీ, ఆ వైవిధ్యం ఆత్మ, పరమాత్మల విషయంలో లేదని వేదోక్తి. ఆత్మ అణువు కంటే సూక్ష్మమైనది, మహత్తరమైనది. అది ఎంత సూక్ష్మమైనదో, అంత స్థూల మైనదని కఠోపనిషత్తు ప్రకటించింది. వామనావతార నేపథ్యం ఇదే! దేవాసుర యుద్ధంలో ఇంద్రునితో ఓడి పోయిన బలి, రాక్షస గురువైన శుక్రాచార్యుల దయ వలన బ్రతికి, గురూపదేశంతో విశ్వజిత్‌యాగం చేసి బంగారు రథము, మహా శక్తివంతమైన ధనుస్సు, అక్షయ తూణీరములు, కవచము, శంఖములు పొందుతాడు. బలగర్వితుడై ఇంద్రుని మదమణి చేందుకు, రాక్షసుల నందరినీ ఒకచోటచేర్చి, యుద్ధమునకు సంసిద్ధం చేసి అమరావతిపై దండెత్తుతాడు. ఆ దుర్భర దానవ శంఖా విర్భూత ధ్వనులు నిండి, విభుదేంద్ర వధూగర్భములు పగిలి, లోపలి శిశువులు ఆవురని ఆక్రోశించుచుండ, దేవతలు బృహస్పతి వచనములు విని అమరావతి వీడి పారిపోయారు. దేవతల దుస్థితిని చూసి, సుర మాత అదితి, తన భర్తయైన కశ్యప బ్రహ్మను వేడుకున్నది. అంతట కశ్యపుడు అదితికి పయోభక్షణ వ్రతాన్ని ఉపదేశిస్తాడు. ఆమె ఫాల్గుణ మాసం, శుక్లపక్ష పాడ్యమి నుంచి 12 రోజులు హరి సమర్పణంగా వ్రతం చేసి భర్తను చేరగా, భగవ దంశతో, శ్రవణ ద్వాదశి (శ్రవణ నక్షత్రంతో కూడిన భాద్రపద బహుళ ద్వాదశిని శ్రవణ ద్వాదశి అంటారు), ఆనాడు శ్రోణ అభిజిత్ సంజ్ఞాత లగ్నంలో, రవి మధ్యాహ్నమున చరించు నప్పుడు, గ్రహ తారా చంద్ర భద్రస్థితిలో వామనుడు జన్మించాడు. వామనుడు పుట్టినప్పుడు శంఖ, చక్ర, గదా కమల కలిత, చతుర్భుజునిగా, బిశంగ వర్ణ వస్త్రాలతో, మకర కుండల మండిత గండ భాగుడై, శ్రీ విరాజిత లోలంబ, కదంబ వనమాలిగా సమస్త అలంకారాలతో, నిఖిల జన మనోహరుడిగా అవతరించాడు. రూపాంతరంబున తన దివ్య రూపాన్ని ఉపసంహరించుకొని, కపట వటుని వలె, ఉపనయ వయస్కుండై వామన బాలకుడయ్యాడు. బృహస్పతి యజ్ఞోపవీతాన్ని ఇచ్చాడు. కశ్యప మహర్షి మొలత్రాడు ప్రసాదించాడు .తల్లి అదితి కౌపీనాన్ని , భూమాత నల్లజింక చర్మాన్నీ , చంద్రుడు దండాన్నీ , గగనాధిష్ట దేవత ఛత్రాన్నీ , బ్రహ్మ కమండలువునూ , సరస్వతి అక్షమాలికనూ (జపం చేసే సమయాన జప సంఖ్యను లెక్కపెట్టుకోవడానికి ), సప్తర్షులు పవిత్రలను ( కుశలను /దర్భలు ) వామన మూర్తికి బహూకరించారు . స్వయంగా సూర్య భగవానుడే గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించాడు.వామనుని చూసి జనులు గుజగుజలు పోవుచూ, గజిబిజి పడుచూ, కలకలములై ఎవరీ పొట్టి బాలుడు? శివుడా? హరియా? బ్రహ్మయా? సూర్యుడా? అగ్నియా? ఈ బ్రహ్మచారి ఎవరు? అని విస్మయం చెందారు. కొందరితో చర్చించుచూ కొందరితో జటలు చెప్పుచూ, గోష్ఠిలో పాల్గొనుచూ, తర్కించుచు, ముచ్చటలాడుచు, నవ్వుచూ అనేక విధంబుల అందరికీ అన్ని రూపులై వినోదించుచూ, వెడవెడ నడకలు నడుచుచూ, బుడి బుడి నొడువులు నొడుచుచు, జిడిముడి తడబడగ, వడుగు రాజును సమీపించి "స్వస్తి ! జాగత్త్రయీ భావన శాసన కర్తకు! హాసమాత్ర విధ్వస్త నిలింప భర్తకు, ఉదారపద వ్యవహర్తకు, మునీంద్ర స్తుత మంగళాధ్వ విధాన విహర్తకు, దానవ లోక భర్తకు స్వస్తి అని దీవించెను. బలి అతనికి సముచితాదరమిచ్చి గౌరవించి...వడుగా ! ఎవ్వరి వాడవు? నీకేమి కావలయును కోరుకొమ్మన్నాడు. "ఒంటి వాడను నేను. నాకు ఒకటి, రెండడుగుల మేర యిమ్ము . అయినను అడుగ మంటివి కనుక అడిగితిని. దాత పెంపు సొంపు తలపవలెను గదా! కావున నాకు మూడడుగుల నేలనిమ్ము, చాలు అని మాయా వడుగు పలికెను. ఆ వామనుడిని విష్ణువుగా గుర్తించిన శుక్రుడు బలి చక్రవర్తిని వారించెను. బలి గురువుకు వినయముగా నమస్కరించి ...ఇచ్చెదనని పలికితిని. ఆడిన మాట తప్పను అన్నాడు. అప్పుడు శుక్రాచార్యుడు నీవిచ్చినచో అఖిలంబు పోవును. "ఇంతింతై...వటుడింతయై...అలా ధారా పరిగ్రహంబు చేసి, ఇంతితై వటుడింతయై, దానింతై, నభో వీధిపైనంతై, తోయద మండలాగ్రమున కల్లంతై, ప్రభారాశి పైనంతై, చంద్రునికంతయై, ధ్రువునిపైనంతై, మహర్వాటి పైనంతై, బ్రహ్మాండాంత సంవర్ధియై", సత్యపదోన్నతుడైన విష్ణువునకు అప్పుడే ఉదయించిన సూర్యబింబము మొదట గొడుగులా, తదుపరి శిరోరత్నమై, చెవి కుండలమై, మెడలోని ఆభరణమై, బంగారు కేయూరమై, కంకణమై వడ్డాణపు ఘంటమై, నూపుర ప్రవరమై, చివరకు పాదపీఠమై ఒప్ప అతడు బ్రహ్మాండము నిండినాడు - అని బమ్మెర పోతన భాగవతంలో పద్య రచన అద్భుతంగా చేశాడు. వారి జాక్షులందు, వైవాహికము లందు ప్రాణ విత్త మాన భంగమందు జకిత గోకులాగ్ర జన్మరక్షణ యందు బొంక వచ్చు.....తప్పు లేదు. అది పాపము కాదు. అని శుక్రాచార్యుడు వివరించెను. దానికి బలి చక్రవర్తి ..కారే రాజులు రాజ్యముల్ కలుగవే, గర్వోన్నతిం బొందరే వారేరీ? సిరి మూట గట్టుకొని పోవంజాలిరే? భూమిపై పేరైనంగలదే! శిబి లాంటి దాతల పేరు ఈనాటికీ స్థిరములైనవి కదా! భార్గవా! అని పలుకుతూ తన మాటను తోసి పుచ్చిన రాజును పదభ్రష్ఠునివి గమ్మని శుక్రాచార్యుడు శపించాడు. అయినను బలిచక్రవర్తి హరి చరణములు కడిగి, "త్రిపాద ధరిణిం దాస్యామి" అనుచు నీటిధార విడిచాడు. ఆ కలశములో సూక్ష్మకీటక రూపమున చేరి శుక్రాచార్యుడు నీటిధారను ఆప బోయాడు. అప్పుడు హరి కుశాగ్రముతో కలశ రంధ్రమును బొడువగా కన్ను పోగొట్టుకొని శుక్రాచార్యుడు ఏక నేత్రుడయ్యెను. "పుట్టి నేర్చుకునెనో, పుట్టక నేర్చెనో.. ఈ పొట్టి వడుగునకీ చిట్టి బుద్ధులెట్లబ్బెనో, ఈతని పొట్టనిండా అన్నీ భూములే.. అని నవ్వుతూ మూడడుగుల నేలను బలి వడుగుకు దానమిచ్చెను.ఒక పాదంబులో భూమిని కప్పి, దేవ లోకమును రెండవ పాదమున నిరోధించి, జగములెల్ల దాటి చనిన త్రివిక్రముడు మరల వామనుడై బలి నవలోకించి నా మూడవ పాదమునకు స్థలము జూపమన్నాడు. అప్పుడు బలి వినయముతో నీ తృతీయ పాదమును నా శిరమున ఉంచమని వేడుకొనగా సమ్మతించిన హరి బలిని ఆశీర్వదించి, ప్రహ్లాదునితో సుతల లోకమునకు పంపి, తానే ఆలోకమునకు ద్వారపాలకు డాయెను. బలి నడిగి సంపాదించిన లోకము లను తన సోదరుడైన ఇంద్రున కిచ్చి సంతోషపరిచాడు శ్రీహరి. "ఛలయసి విక్రమణే బలి మద్భుత వామన పదనఖ నీరజ నతజన పావన కేశవ ధృత వామన రూప జయ జగదీశహరే" ఎ జయదేవుని దశావతార స్తోత్రము ఈ వామనా వతార గాథను విన్న వారు, చదివిన వారు సకల శుభాలను పొందుతారు.

# న్యాయ పోరాట యోధుడు ఏచూరి

కరుడుగట్టిన కామ్రేడ్, సీనియర్ కమ్యునిస్టు యోధుడు, మంచి రచయిత, కాలమిస్ట్, విద్యావేత్త, మహోన్నత వ్యక్తిత్వం మూర్తీభవించిన బడుగుల పక్షపాతిగా 72 ఏండ్ల సుదీర్ఘ జీవితాన్ని సామాజిక న్యాయ స్థాపనకు అంకితం చేసిన సిపిఐ- ఎం ఐదవ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ సమస్యతో ఢిల్లీ ఏయిమ్స్‌లో గత మూడు వారాలుగా వైద్యం తీసుకుంటూ నేడు అనగా 12 సెప్టెంబర్ 2024న తుది శ్వాస విడవడంతో దేశవ్యాప్త పౌర సమాజం, ముఖ్యంగా కమ్యునిస్టు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దుఃఖ సాగరంలో మునిగి పోతున్నారు. భారత కమ్యునిస్టు పార్టీ (మార్కిస్ట్) పార్లమెంటరీ పార్టీ నాయకుడు, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఏచూరి సీతారామ్ 12 ఆగష్టు 1952న ప్రభుత్వ అధికారిణి ఏచూరి కల్పకం - ఇంజనీర్ సర్వేశ్వర సోమయాజీ దంపతులకు మద్రాసులోని తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ప్రముఖ సంఘ సంస్కర్త దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ శిష్యురాలిగా తల్లి కల్పకం నేర్పిన సామాజిక న్యాయ బాధ్యతలను అర్థం చేసుకున్నారు. ఆమె సోదరుడు పూర్వ ఐఏఎస్ అధికారి, చీఫ్ సెక్రటరీ మోహన కందా మేనల్లుడుగా సీతారామ్ రాజకీయాల పట్ల చిన్నతనం నుంచే ఆసక్తి పెంచుకున్నారు. హైదరాబాదు 'ఆల్ సేయింట్స్ స్కూల్'లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన సీతారామ్ ఏచూరి 1967-69 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కారణంగా 'నిజామ్ కాలేజీ'లో పియూసీని వదిలి తదనంతర విద్యా భ్యాసం ఢిల్లీలో కొనసాగింది. 1970లో ఢిల్లీ 'ప్రెసిడెంట్ ఎస్టేట్ స్కూల్'లో సిబిఎస్సీ చదివి పరీక్షలో జాతీయ స్థాయిలో ప్రథ మ ర్యాంకు సాధించి, ఢిల్లీ యూనివర్సిటీ 'సేయింట్ స్టీఫెన్స్ కాలేజీ'లో బి ఏ ఆనర్స్ (ఆర్థిక శాస్త్రం), 'జె ఎన్ యూ'లో ఎం ఏ ఎకనమిక్స్ ప్రథమ శ్రేణిలో పట్టాలు పొందారు. 1975లో సిపిఐ-ఎంతో చేరి ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితిలో నిరసనల్లో పాల్గొని అరెస్టు కావడంతో జెఎన్‌యూలో రీసెర్చ్ స్కాలర్‌గా పిహెచ్‌డి పూర్తి చేయలేక పోయారు. వీసా మజుందార్ గారి కూతురును వివాహమాడి కొన్నాళ్లకు విడాకులు తీసుకొని సీమా చిస్తీని(బిబిసి ఢిల్లీ ఎడిటర్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రెసిడెంట్ ఎడిటర్) రెండవ వివాహం చేసుకున్నారు. హిందూస్తానీ టైమ్స్ పత్రికలో సంపాదకీయ వ్యాసాలు రాయడంలో మన సీతారామ్ మేధో సంపత్తిలో దిట్ట అని నిరూపించుకున్నారు. 34వ ఏట కుమారుడు అశీష్ 2021లో కరోనాతో మరణించగా, కుమార్తె అఖిల హిస్టరీ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నారు. 50 ఏండ్ల క్రితం జెఎన్‌యూలో విద్యార్థి నాయకుడిగా రాజకీయ జీవితం ప్రారంభించిన సీతారామ్ విద్యార్థిగా ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, తదనంతరం జాతీయ అధ్యక్షు డిగా తన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. 1970ల్లో జెఎన్‌యూ పర్యటనను వ్యతిరేకించి నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి యూనివర్సిటీ విద్యార్థుల కోరికలు వినిపిస్తూ రాజీనామా చేయాలని ముందుండి ధైర్యంగా పోరాడారు. జెఎన్‌యూ ఎన్నికల్లో మూడు సార్లు గెలిచి అధ్యక్షుడిగా నాయకత్వ పటిమ చూపారు. 1975లో సిపిఐ-ఎంతో చురుకైన కార్యకర్తగా చేరి 1984లో సిపిఐ-ఎం సెంట్రల్ కమిటీలో సభ్యుడిగా ఎదిగారు. 1985లో సిపిఐ-ఎం కాంగ్రెస్, 1988లో సెంట్రల్ సెక్రటేరియట్, 1992లో సిపిఐ-ఎం పొలిట్‌బ్యూరోలకు ఎన్నికైనారు. 1996లో యూపిఏ కూటమి ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. 19 ఏప్రిల్ 2015 నుంచి నేటి వరకు సిపిఐ-ఎం ప్రధాన కార్యదర్శిగా అమూల్య సేవలు అందించారు. 2015 - 17 వరకు పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఇటీవల ఏర్పడిన 'ఇండియా కూటమి' నిర్మాణంలో ప్రధాన భూమిక నిర్వహించిన ఏచూరి పలు పార్టీలను ఏకతాటిపైకి తేగలిగారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా, రాహుల్ గాంధీలతో సత్సంబంధాలను కలిగిన ఏచూరి తీరును స్వంత సిపిఐ-ఎం పార్టీ నాయకులే కాకుండా కాంగ్రెస్ నాయకుల విమర్శలు కూడా ఎదుర్కొన్నా రు. 2017లో రాజ్యసభలో ఉత్తమ పార్లమెంటేరియన్ అవా ర్డు, అత్యంత ప్రతిభ కలిగిన రాజకీయ వ్యవస్థను ప్రభావితం చేయగల ఆకర్షణీయ వ్యక్తిత్వం స్వంతం చేసుకున్న ఏచూరి సీతారామ్ నిజాయితీకి ప్రతిరూపంగా కమ్యునిస్టు భావాలను ఆకళింపు చేసుకున్న చురుకైన వ్యక్తిగా దేశ రాజకీయాల్లో తనదైన చెరగని ముద్ర వేశారు. తన మరణానంతరం తన పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి (ఏయిమ్స్ - ఢిల్లీ) దానం చేయాల్సిందిగా కోరుకున్న ఏచూరి సీతారామ్ ప్రదర్శించిన విలువలు, నడిచిన సన్మార్గం మనందరికీ జీవిత పాఠం కావాలి, వారి అడుగు జాడల్లో మనం నడిచి వారి ఆత్మకు శాంతి చేకూర్చడానికి ప్రయత్నిద్దాం. ప్రముఖ కామ్రేడ్స్ సుర్జిత్ సింగ్, జ్యోతి బసు లాంటి నాయకులను ఆదర్శంగా తీసుకొన్న ఏచూరి చూపిన రాజకీయ పరిపక్వత, నైతిక ప్రవర్తన, నీతి నియమాలకు పట్టం కట్టిన అర్థ శతాబ్దపు జీవన ప్రస్థానం నేటి యువభారతానికి, ముఖ్యంగా కుళ్లిన రాజకీయ వ్యవస్థకు దారి దీపం కావాలని కోరుకుందాం.

# గెస్ట్ లెక్చరర్లను ఆదుకోవాలి!

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేక అరిగోస పడుతున్నారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్స్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతి రిక్రూట్‌మెంట్ సిస్టంకు స్వస్తి పలికి, గెస్ట్ (అతిథి) సిస్టంలో అధ్యాపకుల రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్ జారీ చేసింది ప్రభుత్వం.ఈ పోస్టుకు త్రీమెన్ కమిటీల ద్వారా డెమో లేదా ఇంటర్వ్యూ నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరిగింది. అయితే గత పదేళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్, కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి పాటుపడుతూ, నిరుపేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తూ వచ్చిన అతిథి అధ్యాపకుల పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారింది. ప్రతి సంవత్సరం ఇంటర్ కళాశాలలు జూన్ నెలలో ప్రారంభం అవుతాయి. కానీ ఆ విద్యార్థులకు బోధించే గెస్ట్ ఫ్యాకల్టీని ఆటో రెన్యువల్ చేయకుండా, ఒక సంవత్సరం జూలైలో, మరో సంవత్సరం ఆగస్టులో అధికారులకు ఇష్టం ఉన్నట్టు విధుల్లోకి తీసుకొని నెలంతా బోధించిన పీరియడ్‌ల ప్రకారం ఒక్కో పిరియడ్‌కు రూ. 390 చొప్పున, నెలకు 72 పిరియడ్‌ల కు రూ. 28,080 మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ వేతనాన్ని సైతం ప్రతి నెలా కాకుండా, మూడు, నాలుగు నెలలకు ఒకసారి చెల్లించడం జరుగుతుంది. ఇక ఇతర ఉద్యోగులకు పండగ సెలవులు వస్తే సంబరం, కానీ గెస్ట్ లెక్చరర్లకు, వీరి కుటుంబాలకు మాత్రం ఉపవాసం. ఎందు కంటే పనిదినాలలో మాత్రమే వీరికి వేతనం వస్తుంది. ఈ సెలవులకు వీరికి పైసలురావు. అయినప్పటికీ గత పదేళ్లుగా అష్ట కష్టాలు పడుతూ వీరు కొనసాగుతున్నారు. రెగ్యులర్, కాంట్రాక్టు అధ్యాపకులతో సమానంగా రోజంతా పనిచేస్తూ, చాలీచాలని జీతాలతో తమ బతుకులను వెళ్లదీస్తూ, ఉద్యోగం ఒక్కటే దిక్కు అనే ఉద్దేశంతో పనిచేస్తున్నప్పటికీ, ప్రతి విద్యాసంవత్సరం ప్రభుత్వం వీరికి ఆటో రెన్యువల్ చేయకపోవడమే కాక, ఎలాంటి ఉద్యోగ భద్రతనూ కల్పించదు. ఒకవేళ రెగ్యులర్, కాంట్రాక్ట్ అధ్యాపకులకు బదిలీలు జరిగాయంటే వీరు ఆ స్థానం నుండి వెళ్లిపోవాల్సిందే. రెగ్యులర్ అధ్యాపకులు లేని చోటే వీరి నియామకం జరుగుతుంది కాబట్టి విద్యాసంవత్సరం మధ్యలో బదిలీల వల్ల ఉద్యోగాలు పోయి, మధ్యలో వేరే ఉద్యోగం దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి . ఇక ఇప్పుడు ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా నియమించుకునే రెగ్యులర్ జూనియర్ లెక్చరర్ల ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చింది. ఇదే జరిగితే మరికొద్ది రోజుల్లో వీరు ఉద్యోగాల నుండి వైదొలగవలసి వస్తుంది. దీంతో వీరు చేసిన పదేళ్ల శ్రమ వృధా అవ్వడమే కాకుండా, కుటుంబంతో సహా రోడ్డున పడాల్సిన పరిస్థితి. ఏళ్లుగా ఇదే ఉద్యోగంలో ఉండటంతో ఇప్పటికిప్పుడు ఉద్యోగం పోయి వేరే ఉద్యోగం చేయలేని పరిస్థితి.

# ట్యాంక్ బండ్‌తో పాటు ప్రధాన మండపాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ

## చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణపై సీఎం రేవంత్ కీలక సూచనలు

## గణేష్ నిమమజ్జనం ఏర్పాట్ల పై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష సమావేశం

**హైదరాబాద్ సెప్టెంబర్ 16:** గణేష్ నిమమజ్జనం ఏర్పాట్లు, పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈరోజు(సోమవారం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణపై సీఎం రేవంత్ కీలక సూచనలు చేసారు. ట్యాంక్ బండ్‌తో పాటు ప్రధాన మండపాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పర్యవేక్షణతో పాటు ప్రతీ గంటకు ఒకసారి సిబ్బందికి కమాండ్ కంట్రోల్ నుంచి సూచనలు ఇచ్చి అలెర్ట్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు. బ్లైండ్ స్పాట్స్, హాట్ స్పాట్లకు సంబంధించి రికార్డు మెయింటనెన్స్ చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికు సీపీ ఆనంద్ వివరించారు.

**సాగర్ వద్ద నిమజ్జనాల కోలాహలం**

హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాల కోలాహలం నెలకొంది. నెక్లెస్ రోడ్ వద్ద నిమజ్జనానికి గణనాథులు బారులు తీరారు . పీపుల్స్ ప్లాజా వద్ద నిమజ్జనాలు ఆలస్యంగా జరుగుతున్నాయి. పీపుల్స్ ప్లాజా వద్ద ఆరు క్రేన్లను మాత్రమే ఏర్పాటు చేయడంతో ఆలస్యంగా నిమజ్జనాలు జరుగుతున్నాయి. ఒక్కొక్క విగ్రహం నిమజ్జనానికి మూడు గంటలకు పైగా సమయం పడుతోంది.

**జీహెచ్ఎంసీ ఏర్పాట్లు**

కాగా, రేపటి మహా నిమజ్జనానికి జీహెచ్ఎంసీ తరపున ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 160 గణేష్ టీమ్స్ పని చేస్తున్నాయి. నిమజ్జనానికి మొత్తం 15 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిమజ్జనానికి 10 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు.



జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. నిమజ్జనం మరుసటి రోజు అదనంగా మరో 500 మంది సిబ్బంది పని చేయనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 73 వినాయక పాండ్స్, పెద్ద చెరువుల్లో జీహెచ్ఎంసీ నిమజ్జన ఏర్పాట్లు చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో 468 క్రేన్లు. హుస్సేన్ సాగర్ చుట్టూ 32 క్రేన్లు ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రేపటి నుంచి మూడు రోజులపాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

కాగా గణేష్ నిమజ్జనం నేపథ్యంలో బల్దియా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. రోడ్లపై చెత్త వేయకుండా జీహెచ్ఎంసీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. మొత్తం 15 వేల మంది జీహెచ్ఎంసీ సిబ్బంది నిమజ్జనంలో పాల్గొంటున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో 465 క్రేన్స్, హుస్సేన్ సాగర్లో 38 క్రేన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జీహెచ్ఎంసీ నిమజ్జన కార్యక్రమాలు ఏర్పాటు చేసిందన్నారు. రేపటి నుంచి మూడు రోజుల పాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి అసలైన పని ఉంటుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి పేర్కొన్నారు.

**సెలవులు రద్దు...**

కాగా.. రేపటి మహా నిమజ్జనానికి జీహెచ్ఎంసీ తరపున ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 160 గణేష్ టీమ్స్ పనిచేయనున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిమజ్జనానికి 10 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు అయ్యాయి. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. నిమజ్జనం మరుసటి రోజు అదనంగా మరో 500 మంది సిబ్బంది పాల్గొననున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 73 వినాయక పాండ్స్, పెద్ద చెరువులలో నిమజ్జనానికి ఏర్పాటు చేశారు. అలాగే రేపటి నుంచి మూడు రోజులపాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

**ఆరోగ్యశాఖా...**

లంబోదరుడి నిమజ్జనం సందర్భంగా జంటనగరాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అత్యవసర వైద్య చికిత్స అవసరమున్నవారికి అంబులెన్స్‌లను కూడా ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ.. అధికారులను ఆదేశించారు. అందుకుతగ్గట్లు వైద్య, ఆరోగ్య శాఖ ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సచివాలయంలో ఆయన మాట్లాడుతూ.. "నిమజ్జనం జరిగే ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలి. అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్యాన్ని అందించేందుకు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉండాలి" అని దామోదర సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం జరుగుతున్న ప్రాంతాలలో ముందస్తుగా 30 చోట్ల హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని ట్యాంక్ బండ్‌కు లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు, పర్యాటకులకు అత్యవసర పరిస్థితులలో వైద్య సేవలు అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అందుకు తగ్గట్లు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచారు. వైద్య అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికి చేరుకునే వారికి సత్వర వైద్యాన్ని అందించేందుకు సమాయత్తం అయ్యారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు..!

**పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి..**



**కరీంనగర్:** శోభాయాత్ర మరియు నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ పరంగా పకడ్బందీ ఏర్పాట్లు. సిసి కెమెరాల పర్యవేక్షణలో శోభాయాత్ర.ప్రధాన చోట్ల రూఫ్ టాప్ బందోబస్త్ ఏర్పాటు%ఎ% బందోబస్త్ లో పాల్గొనే అధికారులకు పలు సూచనలు చేసారు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి.కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని జాన్ విల్సన్ హాలు నందు గణేష్ నిమజన బందోబస్తులో పాల్గొనే అధికారులకు సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, నిమజ్జన కేంద్రాలయిన మానకొండూరు చెరువు , చింతకుంట కెనాల్ , కొత్తపల్లి చెరువులతో పాటు , గణేష్ శోభాయాత్ర జరిగే రూట్ ల యందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన చోట్ల పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశామని, పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో రూఫ్ టాప్ లో సైతం బందోబస్త్ ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు మరియు సిబ్బంది అంతా నిమజ్జన కార్యక్రమం ముగిసే వరకు అప్రమత్తంగా వుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం జరిగేలా పోలీస్ పరంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైనా పోలీసులు జారీచేసిన నియమాలు ఉల్లంఘించి ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఎ లక్ష్మీనారాయణ , ఏసీపీ లు శ్రీనివాస్ సిఎస్ బి, నరేందర్ టౌన్, కాశయ్య , మాధవి , విజయ్ కుమార్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల:** ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 వ రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేసిందని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేయాలని తెలిపారు. ప్రజా పాలన దినోత్సవ వేడుకలను కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటగా జాతీయ గీతం ఆలపించిన తర్వాత, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గౌరవ ముఖ్య అతిథిచే ప్రసంగం ఉంటుందని తెలిపారు. మైక్ ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు కలిగి ప్రసంగానికి అవాంతరం కలుగకూడదని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 10 గంటలోగా ఉద్యోగులు అందరూ కార్యాలయానికి హాజరు కావాలని పేర్కొన్నారు. అలాగే ప్రోటోకాల్, షామియా మొదలగు వాటికి సంబంధించినవి చూసుకోవాలని ఆర్డీఓలకు కలెక్టర్ సూచించారు. అంబులెన్స్, ప్రథమ చికిత్స కు సంబంధించిన మందులు కానీ, ఓ. ఆర్. స్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, తహశీల్దార్లు అందరూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతిలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగురేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు రాకూడదని, వస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ పరిసరాలను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతం రెడ్డి, జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, డిఎస్పీ రఘు చందర్, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంత రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహణ ప్రపంచ రికార్డుగా నమోదు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధిచే రికార్డు పత్రం ప్రదానం

ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించిన 100 రోజులలోపే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభల నిర్వహణ ప్రపంచ రికార్డు సాధించింది. ఆగస్టు 23వ తేదీన 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించారు. రూ.4500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసింది.ఈ మేరకు సోమవారం ఉదయం హైదరాబాద్ లోని పవన్ కల్యాణ్ నివాసంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని, మెడల్ ను వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ ఉప ముఖ్యమంత్రికి అందచేశారు. గ్రామాలకు స్వపరిపాలన అందించాలనే ఆకాంక్షతో మొదలైన ఈ ప్రయాణంలో ఈ కొత్త మైలు రాయిని అందుకోవడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామ సభలు విజయవంతం చేయడంలో భాగస్వాములైన అధికార యంత్రాంగానికి, స్థానిక సంస్థల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.. గ్రామసభల్లో ఒకేరోజున రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,500 కోట్ల పనులను ఆమోదించారు. 87 విభిన్న పనులకు సంబంధించి తీర్మానాలు చేశారు. ఈ పనుల వల్ల 9 కోట్ల మందికి ఉపాధి లభించేలా, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి ఫలాలు అందేలా గ్రామసభల్లో నిర్ణయాలు జరిగాయి. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, పశువుల పాకలు, చెరువుల పూడికతీత, హార్టికల్చర్ పనులు, చెక్ డ్యాం నిర్మాణం, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు తదితర పనులను చేసుకునేందుకు గ్రామస్థులంతా ఒకేసారి రాష్ట్రంలో ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలను తూతూమంత్రంగా నిర్వహించకుండా గ్రామీణులంతా కలిసి కూర్చొని చర్చించిన తర్వాత నిర్ణయాలు తీసుకునేలా చైతన్యం కలిగించింది. మహిళలు, యువత గ్రామసభలకు తరలివచ్చి గ్రామానికి ఏమి అవసరమో దానిపై చర్చించి, తీర్మానం చేసేలా ప్రోత్సహించింది. రాష్ట్రమంతటా ఒకేసారి జరిగిన ఈ గ్రామ సభల నిర్వహణ కార్యక్రమం భారతదేశంలోనే జరిగిన అతి పెద్ద గ్రామపాలన కార్యక్రమంగా ప్రపంచ రికార్డులకెక్కింది.

# ఘనంగా మిలదున్న వేడుకలు

**భక్తితో అల్లాహు ఆరాధించాలి**

**ముస్లిం సోదరులు భక్తి మార్గంలో నడవాలి**

**భక్తి శ్రద్ధలతో అల్లాహ్ ను ఆరాధించాలి**

**కౌతాళం:** భక్తితో భావనతో భక్తిశ్రద్ధలతో అల్లాను ఆరాధించి పూజించాలని ముస్లిం సోదరులు అల్లహ్ మార్గం లో నడవాలని మౌలి సాహెబ్, మొహమ్మద్ ముత్తలి హుస్సేన్ వలి టైలర్ బాషా.జీలన్, హర్షద్,ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. మహమ్మద్ ప్రవక్త సోల్లెల్లాహు అలైహి వ సొల్లెం మొహమ్మద్ రసూలుల్లాహ్ జన్మదిన సందర్భంగా మసీదు ల్లో బయన్, ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. .బయన్ లో మొహమ్మద్ ప్రవక్త గురించి ముస్లిం సోదరులు 5 పుటల నమాజ్ గురించి ప్రత్యేకంగా వివరణ ఇచ్చారు. ప్రతి ముస్లిం సోదరులు 5 పుటల నమాజ్ చేస్తూ భక్తి మార్గం లో నడవాలని కోరారు. మసీదులో జెండా తోరణాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అసర్ నమాజ్ అనంతరం మొహమ్మద్ ప్రవక్త జ్ఞాపకాలను ట్రాక్టర్ లో మరియు జెండా జూలూస్ ను విడివిదుల్లో భారీగా ఊరేగింపుగా విది విధుల్లో ఊరేగించారు.. ఈ ఊరేగింపు లో ముస్లిం సోదరులు నారే తక్బీర్, అల్లాహు అక్బర్ ,హమ్ ఏక్ హై, అంటూ నినాదాలు చేశారు. ఊరేగింపు అనంతరం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక ఫతేహాలు నిర్వహించరు. అనంతరం మసీదుల్లో ముస్లిం సోదరులకు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటి సభ్యులు మరియు అన్నీ మసీదు లో మౌళిసాహెబ్ లు సభ్యులు మొహమ్మద్ ముత్తలి మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లు కలిసి తెలంగాణ కు విముక్తి కల్పించారు

**సెప్టెంబర్ 17 న తెలంగాణ కు విముక్తి కలిగిన రోజు**

**సర్దార్ పటేల్ తో బీజేపీ కి ఏం సంబంధం..**

**పటేల్ నిక్కార్స్ అయిన కాంగ్రెస్ బిడ్డ**

**కౌశిక్ రెడ్డి అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లో కోవర్టుగా పని చేశారు**

**బిఆర్ఎస్ లో పార్టీ అధ్యక్ష పదివిని వేరొకరికి ఇచ్చే ధైర్యం ఉందా..**

**తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల శ్యాముల్**




**హైదరాబాద్ సెప్టెంబర్ 16:** బీసెప్టెంబర్ 17 న తెలంగాణ కు విముక్తి కలిగిన రోజని మందుల తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యేశ్యాముల్ అన్నారు. సోమవారం గాంధీ భవన్ లో పార్టీ అధికార ప్రతినిధి భవాని రెడ్డి, సంగిశెట్టి జగదీష్, జగదీష్ నేతలతో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడుతూ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తో జరిగింది.కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లు కలిసి తెలంగాణ కు విముక్తి కల్పించారన్నారు.సర్దార్ పటేల్ తో బీజేపీ కి ఏం సంబంధం.కాంగ్రెస్ మనిషిని.. బీజేపీ మా వారసుడు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సర్దార్ పటేల్ నిక్కార్స్ అయిన కాంగ్రెస్ బిడ్డ.తెలంగాణ ఉద్యమంలో బీజేపీ లేదు.తెలంగాణ లో బీజేపీ పాచికలు పారవు.మొన్నటి ఎన్నికల్లో బియార్ఎస్ వల్ల నాలుగు సీట్లు వచ్చాయి.బీజేపీ పాలన లో బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ఏమైన లబ్ది కలిగిందా..కౌశిక్ రెడ్డి అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లో కోవర్టుగా పని చేశారు.కౌశిక్ లాంటి వ్యక్తి ని వెనకేసుకొస్తే.. హరీష్ రావు, కేటీఆర్ పరువు పోతుంది.డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే హర్హత లేదు.రుణమాఫీ ఏక కాలంలో పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తుంది.కౌశిక్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నాడు. రేవంత్ రెడ్డి కి పీసీసీ ఇచ్చే మొగోడివా..?రాష్ట్రం లో బిఆర్ఎస్ పని అయిపోంది. బిఆర్ఎస్ లో పార్టీ అధ్యక్ష పదివిని వేరొకరికి ఇచ్చే ధైర్యం ఉందా..కాంగ్రెస్ పార్టీలో పీసీసీ చీఫ్ గా మహేష్ గౌడ్ కు ఇచ్చారు.ఎస్సీ వర్గీకరణ కోసం మంత్రి వర్గ ఉప సంఘం వేయడం శుభ పరిణామం. త్వరలో వర్గీకరణ అమలు జరుగుతున్దన్నారు.

# వరదతో బురద మయమైన నున్న పోలీసుస్టేషన్

**విజయవాడ:** విజయవాడ నగర పరిధిలోని నున్న పోలీసుస్టేషన్ 15 రోజులుగా బుడమేరు వరదలోనే ఉంది. ఆదివారానికి వరద తగ్గడంతో సిబ్బంది వచ్చి శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పోలీసుస్టేషన్ మొత్తం వరదలో ఉండిపోవడంతో ముఖ్యమైన పత్రాలన్నీ బురదతో నిండి పనికి రాకుండాపోయాయి. సిబ్బంది పోలీసు స్టేషన్ను అంతా ఖాళీ చేసి సామగ్రి అంతా బయట వేసి శుభ్రం చేస్తున్నారు.

# హీటెక్కిన ఢిల్లీ పాలిటిక్స్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కేజ్రీవాల్ విసిరిన క్రేజీ ఛాలెంజ్.. ఢిల్లీ రాజకీయాల్ని హీటెక్కించింది. మద్యం పాలసీ కేసులో అరెస్టయి శనివారమే బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్.. సంచలన ప్రకటన చేశారు. రెండురోజుల్లో రాజీనామా చేస్తా.. కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటా.. ప్రజాక్షేత్రంలో పోరాడి.. కడిగిన ముత్యంలా బైటికొచ్చాకే మళ్లీ ముఖ్యమంత్రి అవుతా.. అరవింద్ కేజ్రివాల్ విసిరిన ఓపెన్ ఛాలెంజ్ ఇది.ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని కేజ్రీవాల్ చెప్పగానే, వద్దువద్దంటూ నినాదాలు చేశారు ఆమ్‌ఆద్మీ కార్యకర్తలు. కానీ.. దోషిగా పడ్డ మరకను తుడిచేసుకోవాలి.. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు ఈ పదవి నాకొద్దు అన్నారు కేజ్రివాల్. నేను అవినీతికి పాల్పడలేదని వాళ్లకూ తెలుసు.. నా పార్టీని చీల్చి, సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే వాళ్ల కుట్ర అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు కేజ్రివాల్.ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఈ నిర్ణయంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. అరవింద్ కేజ్రివాల్ రాజకీయాల్లోకి రావడానికి ముందే తాను నిరాకరించానని అన్నారు. 'రాజకీయాల్లోకి వెళ్లొద్దని.. సమాజానికి సేవ చేయాలని, దాంతో గొప్ప వ్యక్తి అవుతారని సూచించినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇద్దరం కలిసి ఉన్నామని, రాజకీయాల్లోకి రావద్దని..సామాజిక సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో ఉండాలంటూ పదే పదే చెప్పానన్నారు. గతంలో సంతోషం వ్యక్తం చేసిన ఆయన, ఆ తర్వా అతని హృదయంలో ఉన్నది ఇప్పుడు లేదన్నారు.ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో శుక్రవారం తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్, మరికొద్ది రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సమావేశం ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యేలను, పార్టీకి చెందిన ఓ నేతను ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో ఎన్నికలు జరగాల్సి ఉందని, అయితే నవంబర్‌లో మహారాష్ట్రతో పాటు దేశ రాజధానికి కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కేజ్రీవాల్.ప్రజలు నాకు నిజాయితీ సర్టిఫికేట్ ఇచ్చినప్పుడే ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చుంటానని సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత అగ్నిపరీక్ష ఇవ్వాలనుకుంటున్నానన్నారు. నిజాయితీపరులమని ప్రజలు చెప్పినప్పుడే ముఖ్యమంత్రిని అవుతానని, సిసోడియా ఉప ముఖ్యమంత్రి అవుతారని కూడా ఆయన అన్నారు.అరవింద్ కేజ్రీవాల్ అధికారికంగా సంతకాలు చేయకూడదంటూ బెయిల్ షరతుల్లో పేర్కొంది సుప్రీంకోర్టు.



ఈ నేపథ్యంలో తాను సిగ్నేచర్ పవర్ లేని సీఎంగా ఎలా ఉంటారంటూ దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. అధికారాల్లేని ముఖ్యమంత్రిగా ఉండడం కంటే తప్పుకోవడమే బెటరని కేజ్రివాల్ నిర్ణయించుకున్నారు. దాని ఫలితమే ఈ సంచలన ప్రకటన.ఇక షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ.. ఈ ఏడాది నవంబర్ నెలలోగానే మహారాష్ట్ర అసెంబ్లీతోపాటే ఢిల్లీ అసెంబ్లీకీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు సీఎం కేజ్రీవాల్. అసెంబ్లీని ముందస్తుగా రద్దు చేస్తే.. ఎలక్షన్ కమిషన్ తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి.

# పెద్దిరెడ్డిని సైడ్ చేసినట్టేనా

**కర్నూలు :** రాయలసీమలో వైసీపీకి అంతో ఇంతో మర్యాద నిలిపిన జిల్లా అంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా అని చెప్పవచ్చు. గత ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు రెండు ఎంపీ స్థానాలు గెలిచిన జిల్లా చిత్తూరు ఒక్కటే.. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిస్తే అందులో ఇద్దరు ఈ జిల్లా నుంచే గెలిచారు. ఇక జిల్లా నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఒక ఫ్యామిలీ వారే.. పుంగనూరు నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలు మెజార్టీలు గణనీయంగా తగ్గినా గట్టెక్క గలిగారు. రాజంపేట ఎంపీగా గెలిచిన మిథున్‌రెడ్డి కూడా పెద్దిరెడ్డి వారసుడే.జగన్ అధికారంలో ఉన్న అయిదేళ్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనం ఒక రేంజ్లో నడిచింది. రాయలసీమ జిల్లాల్లో అనధికార సీఎంగా ఆయన చెలామణి అయ్యారు. అలు ప్రభుత్వంలో నెంబర్ టూగా ఫోకస్ అయ్యారు. అలాంటాయనికి జగన్ జిల్లాలో ఊహించని షాక్ ఇచ్చారు. నిజంగా పార్టీ పునర్మిణాంపై దృష్టి సారించారో? లేకపోతే ఇంకే లెక్కలు వేసుకున్నారో కాని జిల్లాలో పరాజయం పాలైన నేతలకు పార్టీలో కీలక పదవులు కట్టబెట్టారు. తన నమ్మిన బంటు అయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఇప్పటికే రాష్ట పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చి సొంత పార్టీలోనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఉండవల్లి ప్యాలెస్‌లో చిత్తూరు జిల్లా నాయకులతో భేటీ అయిన జగన్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉండమని అదేశాలు ఇచ్చారంట. జిల్లా వైసీపీ శ్రేణులతో పెద్దాయనగా పిలిపించుకునే పెద్దిరెడ్డికి అది మింగుడుపడటం లేదంటున్నారు. జగన్ లెక్కల వెనుక కారణమేంటని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు బయటపడుతున్నాయి. పెద్దిరెడ్డి అనుచరులను టార్గెట్ చేసుకుని వారి వల్ల ఓటమి పాలయ్యామని జగన్‌కు ఫిర్యాదులు చేస్తున్నారంట జిల్లా నేతలు.జిల్లాలోని దాదాపు ప్రతి నియోజకవర్గంలో పెద్దిరెడ్డికి సొంత కేడర్ ఉంది. సొంత పార్టీలో తనకు నచ్చని నేతలను ఓడించడానికి పెద్దిరెడ్డి తన సైనాన్ని ఉపయోగించారన్న ఆరోపణలున్నాయి. ఆ క్రమంటో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నికల తర్వాత పెద్దిరెడ్డి అనుచరుడు అయిన ఎర్రవారిపాల్యం మండలానికి చెందిన ఎమ్మార్పీ రెడ్డి అనే నేతను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. ఆయన ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా పనిచేసాడని అరోపించారు. అయితే ఆ నాయకుడు పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ పెద్దిరెడ్డితో కనిపిస్తుండటం విశేషం. నగరి నియోజకవర్గంలో రోజా కంటే



ముందు నుంచి పార్టీలో ఉంటు పార్టీ కోసము పనిచేసిన కేజే కూమార్ ,అయన భార్య నగరి మాజీ మున్సిపల్ చైర్మన్ శాంతిని కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు అయిన ఎమ్మెల్సీ భరత్ ప్రకటన విడుదల చేశారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో కేజే కుమార్ భార్య నగరి మున్సిపల్ చైర్ పర్సన్ గా పనిచేశారు. అదే సమయంలో పలుసార్లు ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో వారు అరెస్టయ్యారు. అయితే 2019 తర్వాత రోజా వారిని పట్టించుకోవడం లేదని విమర్శలు వచ్చాయి. కుటుంబ పెత్తనము జరుగుతుందని అసమ్మతి నాయకులు విమర్శించారు.రోజాకు టికెట్ ఇవ్వవద్దని డిమాండ్ చేసిన వారిలో కేజే కుమార్ దంపతులు కూడా ఉన్నారు. అయితే రోజా వ్యతిరేక నేతల్లో అందరూ వైసీపీని వీడినా ఆ దంపతులు మాత్రం జగన్‌పై అభిమానంతో పార్టీలోనే కనసాగుతూ వచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత కెజె కూమార్ భార్య శాంతి ఏకంగా నగరికి శని వదిలి పోయిందని సెల్ఫీ వీడియో పెట్టడం కూడా అప్పట్లో సంచలనం రేపింది. ఆ క్రమంలో పార్టీ సమావేశంలో రోజాకు మద్దతుగా చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన విజయానందరెడ్డి కూడా మాట్లాడటంతో ఇప్పుడు కుమార్ దంపతులను సస్పెండ్ చేశారంట.అలాగే చిత్తూరులో కూడా తనకు వ్యతిరేకంగా పనిచేసాడని పెద్దిరెడ్డి అనుచరుడు మొదలియార్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ అయిన బుల్లెట్ సురేష్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారంట.. వారితో పాటు మరికొంత మంది పెద్దిరెడ్డి అనుచరుల పేర్ల లిస్టును కూడా పార్టీ ఆఫీసులో సమర్పించారంట. వారి విషయంలో కూడా త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.మరో వైపు పలమనేరు మాజీ ఎమెల్యే వెంకటేగౌడ కూడా తనకు కో అపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రెడ్డెమ్మ తో పాటు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఎన్నికలలో సహాకరించలేదని జగన్ ఫిర్యాదు చేశారంట. అయితే వీరిలో రెడ్డెమ్మది పెద్దిరెడ్డి వర్గం కాగా శ్రీనివాసులు మాత్రం భారతి సిఫార్సుతో పదవి తెచ్చుకున్న వ్యక్తి .. కుప్పంతో పాటు రాష్ట వ్యాప్తంగా చంద్రబాబుకు సింపతీ ఇమేజ్ పెరగడానికి సెంథిల్ లాంటి వ్యక్తులు వ్యవహారించిన తీరు కారణమని పార్టీ సమావేశంలో చర్చించుకున్నారంట.అయితే జిల్లాలో ఒవర్ యాక్షన్ చేసి పార్టీ ఇమేజ్ దెబ్బతీసిన వారిలో ఎక్కువ మంది పెద్దిరెడ్డి అనుచరులు ఉన్నారని సమావేశంలో పాల్గొన్న నేతలు అభిప్రాయపడ్డారంట. తిరుపతిలో టీటీడీ మాజీ సభ్యుడు ,పెద్దిరెడ్డి అనుచరుడు అయిన పోకల అశోక్ కూమార్ వర్గానికి చెందిన వారు జనసేనకు అనుకూలంగా పనిచేశారని అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్లాయంటున్నారు. అందుకే పార్టీ సలహాదారులు ,సీనియర్లు అంతా కలిసి జిల్లాలో పార్టీ పునర్నిర్మాణ బాధ్యతను పెద్దిరెడ్డి మీదాపెట్టాలని నిర్ణయించారంట.వల్ల పార్టీ నష్ట పోయిందే వారే పార్టీని సెట్ చేయాలని జగన్ పేర్కొన్నట్లు తెలిసింది. అందుకే పెద్దిరెడ్డి జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారంట .. అదే సమయంలో జూనియర్ అయిన చెవిరెడ్డికి కీలకమైన పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం కూడా ఇప్పుడు పార్టీలో చర్చగా మారింది .. కేవలం పెద్దిరెడ్డి స్థాయిని తగ్గించడానికి ఈ విధంగా చేస్తున్నారని అంటున్నార ..మొత్తం మీదా ఓటమి పాలైనా పార్టీలో తమదే పైచేయి అని రోజా, చెవిరెడ్డిలు నిరూపించుకున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే మాట్లాడకుండా ఉండలేని రోజాకు పార్టీ అధికార ప్రతినిధి పదవి ఇవ్వక పోవడం కూడా అమెను గీత దాటవద్దని హెచ్చరించడానికే అంటున్నారు? ఇటీవల వరద ప్రాంతాలకు వెళ్లకుండా అక్కడ సహాయక చర్యల గురించి మాట్లాడిన రోజా.. చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. అయితే వారిపై రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీకి మైనస్‌గా మారాయని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.ఆ నోటి దూకుడు కారణంగానే రోజాకు అధికారప్రతినిధి పదవి దూరమైందంటున్నారు. మరోవైపు చంద్రబాబు కుటుంబంపై విమర్శలు చేసిన శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యుడు బియ్యం మధుసూదన్‌రెడ్డితో పాటు మిగతా నాయకులను సైలెంట్ గా ఉండమని పార్టీ పెద్దలు హెచ్చరించారంట. మొత్తం మీదా పెద్దిరెడ్డిని జిల్లా పార్టీ బాధ్యతలకు పరిమితం చేయడంపై అయన అనుచరులు సీరియస్ గా ఉన్నారంట. మొత్తానికి అలా సాగిపోతుంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ రాజకీయం

# కుర్చీ సెంటిమెంట్ ఫాలో అవుతున్న మహేష్ గౌడ్

**హైదరాబాద్ :** తెలంగాణ కొత్త పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ పగ్గాలు చేపట్టారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశించినప్పటికీ ఈక్వేషన్లు కుదరక టికెట్ దక్కని ఆయన్ని పార్టీ పదవి వరించింది. క్రమంలో మహేష్‌కుమార్ పాటిస్తున్న సెంటిమెంట్ ఆసక్తికరంగా మారింది. మహేష్ గౌడ్ కుర్చీ సెంటిమెంట్ ను చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారట. ఆయనకేంటి కుర్చీ సెంటిమెంట్ అని చర్చించుకుంటున్నారు. తే ఏవరు ఏమనుకుంటే ఏంటి. తనకు అదృష్టం తెచ్చిన కూర్చీని సెంటిమెంట్‌గా ఫాలో అవ్వడానికి ఫిక్స్ అయ్యారాయన. ఎవరి నమ్మకాలు వారివి మరి. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాంధీభవన్లో తాను కూర్చున్న కూర్చినే ఇప్పుడు ఆయన పీసీసీ చీఫ్ ఛాంబర్‌కి మార్పించుకున్నారు. దాంతో ఆ కుర్చీ టాక్ ఆఫ్ గాంధీభవన్ అయిపోయింది. ఆ కుర్చీ వల్లే ఆయనకు అదృష్టం వరించిందిజఆయన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ముఖ్యనేతలతో పాటు ఢిల్లీ పెద్దలు హాజరుయ్యారు పార్టీ పెద్దలు పలువురు హాజరు కానుండటంతో గాంధీ భవన్ లో భారీ ఏర్పాట్లు చేశారు..అవన్నీ రోటీన్‌గా జరిగేవే అయినా ఒక కుర్చీ గురించి హస్తం పార్టీ లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. గాంధీ భవన్‌లో ఉన్న ఓ కుర్చీ కి పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు వీడదీయలేని బంధం ఉందంట. మహేష్ గౌడ్ ఎక్కడ ఉంటే అక్కడ ఆ కుర్చీ ఉండాలట. కుర్చీ వచ్చిన నాటి నుంచి మహేష్ గౌడ్‌కు అన్ని కలసి వచ్చాయని ఆయన సన్నిహితులు అంటున్నారు. దాంతో ఇంతకీ ఆ కుర్చీ కథేంటో తెలుసుకోవాలని అందరూ ఆరా తీస్తున్నారు.మహేష్ గౌడ్



ఎన్ఎస్‌యూఐ నుంచి పార్టీలో ఉన్నప్పటికీ ఆ కుర్చీ వచ్చిన తర్వాతే అన్ని కలసి వస్తున్నాయట. ఏ రోజైతే తన ఇంటికి ఆ కుర్చీ వచ్చిందో అనాటి నుంచి రాజకీయాల్లో అన్ని కలసి వచ్చాయని మహేష్ గౌడ్ చెపుతుంటారు. తన ఇంట్లోకి ఆ కుర్చీ రాగానే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ వచ్చిందని సన్నితులతో చెప్తుంటారంట. దాంతో గాంధీ భవన్‌లోని తన ఛాంబర్ లో ఇంటి దగ్గర ఉన్న కుర్చీ తెప్పించుకుని ఇన్ని రోజులు దాంట్లోనే కూర్చున్నారు. ఇప్పుడు పీసీసీ పదవి రావడం తో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏ కుర్చీ లో అయితే కూర్చున్నారో అదే కూర్చిని తన కొత్త చాంభర్‌కు మార్పించుకున్నారు.

## కేరళలో నిపా కలకలం..




దేశంలో నిఫా వైరస్ కలకలం సృష్టిస్తున్నది. కేరళలో మరో కొత్త కేసు నమోదైంది. వైరస్ సోకిన 23 సంవత్సరాల వ్యక్తిగత సోమవారం మృతి చెందాడు. ఈ క్రమంలో వైరస్‌ని అదుపులో చేసేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. మలప్పురం జిల్లాలో మరోసారి మాస్క్‌లను తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు మాస్క్ నిబంధన కొనసాగుతుందని అధికారులు తెలిపారు. అయితే, పుణేలోని వైరాలజీ నమూనాలను పంపగా.. నిఫా పాజిటివ్‌గా తేలిందని ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ తెలిపారు. మృతుడితో సన్నిహితంగా ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇక కేరళలో ఇప్పటి వరకు 2018 నుంచి ఆరు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం 150 మందిని అబ్జర్వేషన్‌లో పెట్టగా.. ఇద్దరిలో జ్వరం లక్షణాలు ఉన్నట్లు సమాచారం. నిపా వెలుగు చూసిన నేపథ్యంలో ప్రోటోకాల్ మేరకు కఠిన నిబంధనలు అమలులోకి తీసుకువచ్చారు. తిరువలి పంచాయతి పరిధిలో ఉన్న నాలుగు సినిమా థియేటర్లు, విద్యాసంస్థలను మూసివేయాల్సిందిగా ఆదేశించారు. ఒకేచోట జనం గుమిగూడొద్దని అధికారులు తెలిపారు. నిపా వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకుతుంది. ఇది జునోటిక్ వైరస్. ఈ వైరస్‌ను తొలిసారిగా 1999లో గుర్తించారు. వైరస్ ఫ్రూట్ బ్యాట్స్‌లో ఎక్కువగా కనిపిస్తుంది. వాటిపై వైరస్ ఎలాంటి ప్రభావం చూపదు. కానీ.. బ్యాట్స్ పండ్లను కొరికిన సమయంలో వాటిని జంతువులు తిన్న సందర్భాల్లో వైరస్ ప్రవేశిస్తుంది. జంతువుల నుంచి మనుషులకు సోకేందుకు అవకాశం ఉంటుంది

## సీఎం మమతా బెనర్జీ ఆఖరి ప్రయత్నం సఫలం...



కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్‌లో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారానికి నిరసనగా కొన్ని వారాలుగా ఆందోళన చేపడుతున్న వైద్యులు ఎట్టకేలకు సీఎం మమతా బెనర్జీతో చర్చలకు అంగీకరించారు. ఆఖరి ప్రయత్నంగా 5వ సారి విజ్ఞప్తి చేయగా చర్చలకు వెస్ట్ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ సుముఖత వ్యక్తం చేసింది. హత్యాచారం కేసులో సీబీఐ తాజా అరెస్టులతో సాక్ష్యాల ట్యాంపరింగ్‌ను ఎత్తిచూపుతోందని, అందుకే చర్చలలో పారదర్శకత అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. ఇవాళ సాయంత్రం 5 గంటలకు సీఎం మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు రావాలంటూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ ఈ-మెయిల్ పంపించారు. దక్షిణ కోల్‌కతాలో కాళీఘాట్‌లో ఉన్న ముఖ్యమంత్రి నివాసానికి రావాలని ఆహ్వానించారు. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే వేదిక ఏదైనా అధికారిక లేదా పరిపాలనా ప్రదేశం అయితే బాగుంటుందని వైద్యులు సూచించారు. చర్చలు పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. హత్యాచారం ఘటనలో సాక్షాల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారంటూ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వస్తుండడం, తాలా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అభిజిత్ మోండల్‌ను కూడా అరెస్టు చేసిన నేపథ్యంలో చర్చలు మరింత పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందని వైద్యులు పేర్కొన్నారు. చర్చలను కెమెరాలతో పూర్తిగా చిత్రీకరించాలని కోరారు. వీడియోగ్రఫీ చేయాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. కాగా చర్చలను ప్రత్యక్ష ప్రసారం చేయాలంటూ అంతకుముందు కోరినప్పటికీ.. ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నందున అది సాధ్యంకాదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో వైద్యులు వెనక్కి తగ్గారు. ఇరు పక్షాలకు చెందిన వేర్వేరు వీడియోగ్రాఫర్లతో వీడియో రికార్డింగ్ చేయకపోయినా ఫర్వాలేదు... సమావేశం ముగిసిన వెంటనే జూనియర్ డాక్టర్లకు ప్రొసీడింగ్‌ల వీడియోను ఇవ్వాలని కోరారు. అయితే సుప్రీంకోర్టు అనుమతి తర్వాతే వీడియోలు అందజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే హామీ ఇచ్చింది. అంతేకాదు చర్చలకు వచ్చిన వారందరూ మినిట్స్ బుక్‌లో సంతకాలు చేయాలని కూడా వైద్యులు కోరారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కాగా చర్చలకు అంగీకరించినప్పటికీ చర్చల షెడ్యూల్, ప్రభుత్వం తరపున ఎవరెవరు హాజరవుతారనేది తెలియాల్సి ఉంది.

## క్షుద్రపూజల అనుమానంతో హత్య

**రాయ్ పూర్ :** ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. చేతబడి, క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు మహిళలతోసహా ఐదురుగురిని గ్రామస్థులు దారుణంగా కొట్టి చంపారు. ఈ సంఘటన కొంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏక్తాల్ గ్రామంలో చోటుచేసుకుంది. మృతులను మౌసం కన్న (34), మౌసం బిరి, మౌసం బుచ్చా (34), మౌసం అర్జో (32), కర్మా లచ్చి (43), 11-నెలల కుమారుడు యష్గా గుర్తించారు. అప్రమత్తమైన పోలీసులు, ఉన్నతాధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ గ్రామంలోని ఐదుగురిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న సుక్మా జిల్లా ఇక్తాల్ గ్రామంలో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్‌లోని బలోడా బజార్ జిల్లా నుంచి సెప్టెంబర్ 13న ఇద్దరు దంపతులను, మరో ఇద్దరు మహిళను తీసుకొచ్చి గ్రామస్థులంగా దారుణంగా హింసించి, చంపిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ఓ చిన్నారి కూడా మరణించింది. వీళ్లంతా ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తించారు. ఇద్దరు దంపతులు, భర్త ఇద్దరు సోదరీమణులు, చిన్నారిని సుత్తి, పదునైన ఆయుధాలతో కొట్టి చంపారు. ఆ గ్రామస్థులకు చేతబడి చేస్తున్నారనే అనుమానం కలగడంతో ఈ దారుణానికి పాల్పడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పసికందుతో సహా ఛిద్రమైన మృతదేహాలను చూసి నివ్వెరపోయారు. ఈ ఘటన రాష్ట్రంలో పెను సంచలనంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశామని బలోడా బజార్ ఎస్పీ విజయ్ అగర్వాల్ చెప్పారు.హబాధితులు చేతబడి చేస్తున్నారనే అనుమానంతో కుటుంబంపై దాడి చేశారని తెలిపారు.ఈ హత్యలు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కస్డోల్‌లోని ఛార్‌చెడ్ గ్రామంలో జరిగాయి.

## వైఎస్‌ఆర్‌సీపీకి నాయకుల సమస్య

**నెల్లూరు :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులుగా భూమన కరుణాకర్ రెడ్డి, రోజాలతో పాటు యాంకర్ శ్యామలను నియమించారు. ఈ నియామకాలు చూసి వైసీపీ నేతల్లో చాలా మంది ఆశ్చర్యం వేసింది. పెద్ద నోరున్న కొడాలి నాని, అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్ సహా ఎంతో మంది నేతల్ని కాదని రాజకీయాల నుంచి విరమించుకుంటానని చెప్పి కుమారుడికి టిక్కెట్ ఇప్పించుకున్న భూమన కరుణాకర్ రెడ్డికి చాన్సివ్వడం వెనుక ఏ కారణాలు ఉన్నాయో చాలా మందికి అర్థం కాలేదు. ఇక యాంకర్ శ్యామల పార్టీ తరపున మాట్లాడితే సీరియస్ గా తీసుకునేవాళ్లు ఎవరు ఉంటారని.. ఆమెకు మరో బాధ్యత ఇచ్చినా బాగుండేదన్న వాదన కూడా ఉంది. ఇక రోజాను ఒప్పించడానికి నగరిలో ఆమె చెప్పిన వారందర్నీ పార్టీ నుంచి తొలగించాల్సి వచ్చింది.



# క్రీడలు




## కోచ్‌గా సెలెక్టైన వెంటనే అతడికే ఫోన్ చేసిన మోర్నే మోర్కెల్..?



సౌతాఫ్రికా క్రికెట్ టీమ్‌లో కీలక ప్లేయర్‌గా చాలా పేరు తెచ్చుకున్న మోర్నే మోర్కెల్, ఇప్పుడు టీమిండియాకు బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యాడు. ఇది చాలా మంచి పొజిషన్ అని చెప్పుకోవచ్చు.దీన్ని సాధించిన తర్వాత అతని ఎంతో సంతోషించారు. అంతేకాదు ఎవరినీ కలవకుండా, చివరికి తన భార్యను కూడా కలవకుండా ఒకరిని కలిశారు. ఆయన మరెవరో కాదు అతడి తండ్రి. ఈ కొత్త పదవి గురించి తన తండ్రితో ఎంతో ఆనందంగా, గర్వంగా ఉన్నట్లు చెప్పాడట. ఈ పెద్ద బాధ్యత తనకు ఎంతో ప్రత్యేకమని తెలిపినట్లు పేర్కొన్నాడు. సెప్టెంబర్ 1 నుంచి తన కొత్త పదవిని చేపట్టారు. ఇంతకు ముందు ఆటగాడిగా 12 ఏళ్లు దక్షిణాఫ్రికా జట్టుకు ఆడి, మూడు రకాల క్రికెట్‌లో కలిపి 544 వికెట్లు పడవేశారు. "టెస్ట్ మ్యాచ్‌ల కోసం టీమిండియాకు బౌలింగ్ కోచ్‌గా నేను నియమితులయ్యాను. ఈ విషయం తెలిసిన వెంటనే నేను మొదట నా తండ్రికి ఫోన్ చేశాను. నా భార్యకు కాదు. ఎందుకంటే, నా తండ్రిక్రికెట్ ఫ్యాన్. ఈ పదవి నాకు చాలా ప్రత్యేకమని చెప్పాను. నాకు ఈ పదవి దక్కడం చాలా ఆనందంగా ఉంది. నా కుటుంబంతో కలిసి ఈ ఆనందాన్ని పంచుకున్నాను." అని మోర్నే మోర్కెల్ వెల్లడించాడు.మోర్కెల్ తన కొత్త పొజిషన్‌లో కొనసాగుతూనే తన సహచరులతో మంచి సంబంధం ఏర్పరుచుకోవాలని కోరుకుంటున్నాడు. "నేను టీమిండియాలో కొత్తగా చేరినందున, జట్టులోని అందరితో స్నేహం చేయాలని ఆశిస్తున్నా. ఇంతకు ముందు చాలా మంది భారతీయ ఆటగాళ్లతో ఆడాను. ఇప్పుడు వారితో కలిసి ప్రాక్టీస్ చేయడం, స్నేహం చేయడం నాకు చాలా ఆనందంగా ఉంది." అని అన్నాడు. మోర్కెల్ ఇప్పుడు భారత క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా ఉన్నారు. ఆయనకు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో గౌతమ్ గంభీర్‌తో కలిసి ఆడారు. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు కోచింగ్ చేశారు. అంటే వీళ్ళిద్దరూ చాలా కాలంగా కలిసి పని చేస్తున్నారు. ఆ పరిచయంతోనే తన దగ్గరకు మోర్కెల్ ను తీసుకొచ్చాడు. ఈ ప్లేయర్ గతంలో పాకిస్తాన్ జట్టుకు కూడా కోచ్‌గా పనిచేశారు. ఇప్పుడు భారత జట్టుకు కోచ్‌గా వచ్చారు. అంటే అతను చాలా దేశాల క్రికెట్ జట్లకు కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తి.

## సిక్స్‌తో గోడ బద్దలు కొట్టిన కోహ్లీ!



టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విరాట్ కోహ్లీ బ్యాట్ పట్టాడంటే ప్రత్యర్థిలకు చుక్కలు చూపించడమే.అలాంటిది సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ విరాట్ కోహ్లీ బ్యాటింగ్కు దిగాడు. అంతేకాదు ఓ గోడను బద్దలు కొట్టాడు. ప్రస్తుతం ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సుదీర్ఘ ఫార్మాట్ అయినా టెస్ట్ మ్యాచ్లకు రంగం సిద్ధం చేశాడు విరాట్ కోహ్లీ. ఈ నెల 19వ తేదీ నుంచి బంగ్లాదేశ్ తో.. మొదటి టెస్ట్ ఆడనుంది టీమిండియా. ఈ తరుణంలోనే ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టాడు విరాట్ కోహ్లీ. అంతేకాదు భయంకరమైన బ్యాటింగ్ చేస్తూ... ప్రాక్టీస్ మ్యాచ్ లో స్టేడియం గోడ బద్దలు కొట్టాడు విరాట్ కోహ్లీ. బంగ్లాదేశ్ ల పైన.. కూడా అచ్చం ఇలాగే రెచ్చిపోవాలని విరాట్ ఫాన్స్ అంటున్నారు. అయితే గొడవ బద్దలు కొట్టిన సంఘటన ఆదివారంచేసుకోవడం జరిగింది. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం లండన్ లోనే ఎక్కువగా ఉంటున్న విరాట్ కోహ్లీ... క్రికెట్ మ్యాచ్లు ఉంటేనే ఇండియాకు వస్తున్నాడు. అతి త్వరలోనే లండన్... వారసత్వం కూడా తీసుకోబోతున్నానని విరాట్ కోహ్లీ. టి20 ప్రపంచ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికా పైన.. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కోహ్లీ.. ఆ తర్వాత శ్రీలంక పైన మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. ప్రతిసారి జీరో కు అవుట్ అయి అందరిని నిరాశపరచాడు టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ. అయితే ఆస్ట్రేలియా పర్యటనకు ముందు... బంగ్లాదేశ్ తో మ్యాచ్లో ఉన్న నేపథ్యంలో.. విరాట్ కోహ్లీ తొందరగా ఫామ్ లోకి రావాలని కొంతమంది అంటున్నారు. విరాట్ కోహ్లీ ఫామ్ లోకి వస్తే... టీమిండియాను అడ్డుకునే వాడే ఉండడని... చెబుతున్నారు. ఇక అటు ఐపీఎల్ టోర్నమెంట్ లో... రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు... ఈసారి కూడా విరాట్ కోహ్లీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## టీమిండియా హ్యాట్రిక్ కొడుతుంది..



సాధారణంగా అంతర్జాతీయ క్రికెట్లో పాకిస్తాన్, ఇండియా జట్లను చిరకాల ప్రత్యర్థులుగా పిలుచుకుంటూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలపై నిషేధం కొనసాగుతున్న నేపథ్యంలో.. పాకిస్తాన్, ఇండియా మధ్య ఎప్పుడు మ్యాచ్ జరిగిన కూడా అది వరల్డ్ క్రికెట్లో హాట్ టాపిక్ గా మారిపోతుంది. రెండు దేశాల క్రికెట్ ప్రేక్షకులు మాత్రమే కాదు క్రికెట్ ప్రపంచం మొత్తం కాస్త కళ్ళు పెద్దవి చేసుకొని ఈ మ్యాచ్ వీక్షిస్తూ ఉంటాయి. అయితే పాకిస్తాన్ తర్వాత ఇలా భారత్కు చిరకాల ప్రత్యర్థిగా కొనసాగే టీం ఏది అంటే ఆస్ట్రేలియా అని చెబుతారు భారత క్రికెట్ ప్రేక్షకులు. వరల్డ్ క్రికెట్లో అగ్రశ్రేణి టీమ్స్ గా కొనసాగుతున్న ఇండియా, ఆస్ట్రేలియా మధ్య ఎప్పుడు పోరు జరిగిన ఉత్కంఠ మరో లెవెల్ లో ఉంటుంది ఇక ఇరు జట్ల ఆటగాళ్లు సాదాసీదా మ్యాచ్ లోకి గెలుపును కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ ఉంటారు. అయితే ఈ రెండు జట్ల మధ్య జరిగే బోర్డర్ కవాస్కర్ ట్రోఫీ అయితే వరల్డ్ కప్ రేంజ్ లో పాపులారిటీ సంపాదించుకుంది అని చెప్పాలి. ఇక ఈ సిరీస్ విజయాన్ని వరల్డ్ కప్ విజయంగానే భావిస్తూ ఉంటారు ప్లేయర్లు. గత కొంతకాలం నుంచి వరుసగా సిరీస్లను అందుకుంటూ ఆస్ట్రేలియనూ దెబ్బకొడుతూ వస్తుంది టీమిండియా ఇక ఇప్పుడు మరి మరికొన్ని రోజుల్లో ఈ సిరీస్ ప్రారంభం కాబోతుంది అన్న విషయం తెలిసిందే. కాగా ఇదే విషయంపై స్పందించిన భారత స్టార్ బౌలర్ షమి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియాపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్ లో భారత్ హ్యాట్రిక్ కొట్టబోతుంది అంటూ చెప్పుకొచ్చాడు ఇండియానే ఈ సిరీస్ లో ఫేవరెట్ అందులో డౌట్ లేదు. ప్రత్యర్థి ఆస్ట్రేలియా కాబట్టి పోటీ గట్టిగానే ఉంటుంది. కానీ తప్పకుండా గెలిచి తీరుతాం అంటూ పేర్కొన్నాడు. ఇక కం బ్యాక్ విషయంలో తాను కంగారు పడటం లేదని.. పూర్తిగా బలం పుంజుకున్న తర్వాత గ్రౌండ్లో అడుగు పెట్టాలి. లేదంటే మళ్లీ ఇబ్బంది పడాలి. అందుకే ఎంత ఫిట్ అయితే అంత మంచిది అంటూ షమీ కామెంట్ చేశాడు.

## జదీలోకి కేఎల్ రాహుల్?



2025 ఐపీఎల్ సీజన్లో ఏం జరగబోతుంది.. ఏ ఆటగాడు ఏ జట్టులోకి వెళ్ళబోతున్నాడు. ప్రస్తుతం ఇదే విషయం గురించి ఇండియన్ క్రికెట్ లో ఎక్కడ చూసినా కూడా చర్చ జరుగుతూ ఉంది. ఎందుకంటే 2025 ఐపీఎల్ సీజన్ కి ముందు మెగా వేలం జరగబోతుంది. దీంతో ఈ మెగా వేలం కోసం ఆయా ఫ్రాంచైజిలు. ఎలాంటి వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయ్ తెలుస్తోంది. అదే సమయంలో కొంతమంది ఆటగాళ్లు ఇక జట్టును మారె అవకాశాలు ఉన్నాయి అన్న విషయంపై కూడా చర్చ జరుగుతుంది అని చెప్పాలి. ఇప్పటికే ఐపీఎల్ లోని కొన్ని ఫ్రాంచైజీలు ఏకంగా తమ జట్టు కెప్టెన్లను కూడా తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాయ్ అన్న విషయం తెలిసిందే. దీంతో టీమ్ ఇండియాలో స్టార్ ప్లేయర్లుగా కొనసాగుతున్నవారు పలనా టీం లోకి వెళ్ళబోతున్నారంటూ ఎన్నో ఊహాగానాలు కూడా తెరపైకి వస్తున్నాయి. అయితే మొన్నటి వరకు ఐపీఎల్ లో లక్నో కెప్టెన్ గా కొనసాగిన టీమిండియా స్టార్ బ్యాట్స్మెన్ కే ఎల్ రాహుల్ ఆ జట్టు నుంచి తప్పుకున్నాడు. దీంతో అతను పాత టీం అయినా ఆర్సీబీలోకి వెళ్లబోతున్నాడు అంటూ ప్రచారం జరుగుతుంది. అయితే కేఎల్ రాహుల్ ఆర్సిబి లోకి వస్తే బాగుండు అని ఆట అభిమానులు కూడా కోరుకుంటున్నారు అని చెప్పాలి. అయితే ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో కేఎల్ రాహుల్ కి కూడా ఇదే విషయం పై ప్రశ్న ఎదురైంది. ఈ క్రమంలోనే అతను చేసిన వ్యాఖ్యలు అతడు నిజంగానే ఆర్సిబి లోకి వెళ్లబోతున్నాడు అనే ప్రచారానికి బలం చేకూరుస్తున్నాయి అని చెప్పాలి. మీరు మళ్లీ ఆర్సిబి జట్టు తరఫున ఆడితే చూడాలని ఉంది అంటూ ఒక అభిమాని సోషల్ మీడియాలో అడిగాడు. దీనికి కేఎల్ రాహుల్ బదులిస్తూ లెట్స్ హోప్ అంటూ కామెంట్ చేశాడు. దీంతో అతను ఆర్సిబి జట్టులోకి వెళ్లేందుకు ఇప్పటికే చర్చలుజరుగుతున్నాయి అని అభిమానులు అంచనా వేస్తున్నారు.

## అశ్విన్ షాకింగ్ కామెంట్స్?




టీమ్ ఇండియాలో సీనియర్స్ స్పిన్నర్ గా కొనసాగుతూ ఉన్నాడు రవిచంద్రన్ అశ్విన్. తన ఆట తీరుతో ఇప్పటికే ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నాడు అని చెప్పాలి.వరల్డ్ క్రికెట్లో ఉన్న బెస్ట్ స్పిన్నర్లలో అతను ఒకరు అనడంలో సందేహం లేదు. అంతే కాదు స్పిన్ బౌలింగ్లో అతను లెజెండరీ క్రికెటర్ గా కూడా ఉన్నాడు. అయితే సీనియర్ గా కొనసాగుతున్న అశ్విన్ ను తెలివైన బౌలర్ అని కూడా పిలుస్తూ ఉంటారు క్రికెట్ విశ్లేషకులు. ఏ బ్యాట్స్మెన్ కి ఎక్కడ బంతి వేస్తే వికెట్ దక్కుతుంది అనే విషయంపై అశ్విన్.. ఎంతో తెలివిగా ఆలోచిస్తూ ఉంటాడు అని చెప్పాలి. అందుకే అతను బౌలింగ్ చేస్తున్నాడు అంటే పరుగులు చేయడం కాదు ముందు వికెట్ కాపాడుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. అంతేకాదు ఐసీసీ లోని క్రికెట్ రూల్స్ అన్నింటినీ కూడా అవపాసన పట్టిన క్రికెటర్ గా అతనికి పేరుంది. అయితే ఇప్పటికే దశాబ్దాన కాలం నుంచి టీమిండియా తరఫున ఆడుతున్న ఇతగాడు రిటైర్మెంట్ కి దగ్గరపడ్డాడు అంటూ గత కొంత కాలం నుండి వార్తలు వస్తున్నాయి. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న అశ్విన్ కు రిటైర్మెంట్ గురించి ఇలాంటి ప్రశ్నలు ఎదురయింది. ఈ క్రమంలోనే అశ్విన్ ఈ విషయంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. తన ఆటను మెరుగుపరచుకోలేను అని భావించినప్పుడే రిటైర్మెంట్ గురించి ఆలోచన చేస్తాను అంటూ అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఆటకు వీడ్కోలు పలకడం ఎప్పుడు అనేది ఇంకా నిర్ణయించుకోలేదు అంటూ తెలిపాడు. స్పిన్నర్ అనిల్ కుంబ్లె రికార్డును బద్దలు కొట్టాలని అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. ప్రస్తుతమైతే ఎలాంటి లక్ష్యం లేదని ఆటను ప్రేమిస్తున్నాను అంటూ తెలిపాడు. ఇకపోతే రవిచంద్రన్ అశ్విన్ సీనియర్ ఆయన కారణంగా ఇప్పటికే కొన్ని ఫార్మాట్లకు సుదీర్ఘకాలం నుంచి సెలెక్ట్ కావట్లేదు. టెస్ట్ ఫార్మాట్లో మాత్రం తరచు అవకాశాలు దక్కించుకుంటున్నాడు అన్న విషయం తెలిసిందే.

## సినిమా



# 'దేవర' టీమ్‌కి బిగ్ షాక్..



త్రిబుల్ ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్ గా పేరు సంపాదించుకున్న జూనియర్ ఎన్టీఆర్.. ఇక ఇప్పుడు సరికొత్త సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు అన్న విషయం తెలిసిందే.తారక్ ప్రధాన పాత్రలో నటించిన దేవర మూవీ రిలీజ్ కు సిద్ధమైంది. ఈనెల 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అన్న విషయం తెలిసిందే. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రస్తుతం చిత్ర బృందం ప్రమోషన్స్ లో బిజీబిజీగా ఉంది. కేవలం తెలుగులో మాత్రమే కాకుండా వివిధ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీ అయ్యారు.ఈ క్రమంలోనే అన్ని భాషల్లో కూడా మేకర్స్ ప్రస్తుతం వరుసగా ప్రమోషన్స్ చేస్తూ బిజీ బిజీగా ఉన్నారు అన్న విషయం తెలిసిందే. కాగా ఇప్పటికే దేవర మూవీకి సంబంధించి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులు అందరిలో కూడా అంచనాలను పెంచేసింది. ఇక ఈ మూవీ ప్రమోషన్స్ లో దేవర సినిమా గురించి నటీనటులు చెబుతున్న ఇంట్రెస్టింగ్ విషయాలు అభిమానుల్లో మూవీపై ఆత్రుతను మరింత పెంచేస్తూ ఉన్నాయి అని చెప్పాలి. అయితే ఇక ఇప్పుడు ఈ మూవీ గురించి ఒక న్యూస్ వైరల్ గా మారిపోయింది. దేవర టీం కి పోలీసులు బిగ్ షాక్ ఇచ్చారట. దేవర సినిమా టీం ఔట్ డోర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించాలని అనుకున్నారట. ఇలాంటి ప్రమోషన్ చేస్తే సినిమాకు బాగా ప్లేస్ అవుతుందని భావించారట. కానీ ఇలా అవుట్ డోర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి పోలీసుల నుంచి అనుమతి రాలేదని సినీ వర్గాల నుంచి సమాచారం. జూనియర్ ఎన్టీఆర్కు ఉన్న పాపులారిటీ దృశ్య పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చే అవకాశం ఉండడంతో భద్రత పరమైన సమస్యలు ఏర్పడతాయని పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారట.

# నవ్వించే సత్యం.. సుందరం



హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న చిత్రం 'సత్యం సుందరం'. '96' ఫేమ్ సి. ప్రేమ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. టీజర్‌ని విడుదల చేసి మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ టీజర్ కార్తీ, అరవింద్ స్వామిల ప్రపంచాలను పరిచయం చేసింది. వారి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ హైలెట్‌గా ఉంది. వీరిద్దరు డిఫరెంట్ లైఫ్ స్టయిల్‌లో ఆకట్టుకున్నారు. కార్తీ అమాయకత్వంతో కూడిన రస్టిక్ క్యారెక్టర్ చేస్తే, అరవింద్ స్వామి రిజర్వ్డ్, అర్బన్ పర్సనాలిటీగా కనిపించారు. '96'లో డ్రామాని డీల్ చేయడంలో తన సత్తా చాటిన దర్శకుడు ప్రేమ్ కుమార్ లీడ్ రోల్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాడు. కార్తీ, అరవింద్ స్వామి డిఫరెంట్ రోల్స్‌లో మ్యాజిక్ క్రియేట్ చేసారు. ఈ టీజర్ గ్రేట్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసింది. ఈ సినిమాలో శ్రీ దివ్య, స్వాతి కొండే, దేవదర్శిని ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. మహేంద్రన్ జయరాజు కెమెరా పనితనం అద్భుతంగా ఉంది. గోవింద్ వసంత బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఎమోషన్‌ని మరింత ఎలివేట్ చేసింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈనెల 28న ఈ సినిమా విడుదల కానుంది. 'వైవిధ్యమైన సినిమాలకు, పాత్రలకు అరవింద్‌స్వామి, కార్తీ పెట్టింది పేరు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమా కచ్చితంగా తెలుగు ప్రేక్షకులను విశేషంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని చిత్రయూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: సి.ప్రేమ్ కుమార్, నిర్మాతలు: సూర్య, కార్తీ, సంగీతం: గోవింద్ వసంత, డీవోపీ: మహేందిరన్ జయరాజు, ఎడిటర్: ఆర్ గోవింద్‌రాజ్.

# మత్తు వదలరా 3 చేస్తాం

'మత్తు వదలరా 2' చిత్రాన్ని చూసి ప్రేక్షకులు మనస్ఫూర్తిగా నవ్వుకోవడం చాలా ఆనందాన్నిస్తోంది" అన్నారు హీరో శ్రీసింహా.ఆయన.. సత్య ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని రితేశ్ రానా తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో చెర్రీ, హేమలత పెదమల్లు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు.దర్శకులు గోపీచంద్ మలినేని, శివ నిర్వాణ, వివేక్ ఆత్రేయ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శ్రీసింహా మాట్లాడుతూ.. "మత్తు వదలరా' ప్రపంచంలో నాకు బాబు లాంటి పాత్ర ఇచ్చినందుకు దర్శకుడు రితేశ్‌కు కృతజ్ఞతలు" అన్నారు. "ఈ చిత్రం నాకెంతో ప్రత్యేకం. పేరుతో పాటు విజయాన్నిచ్చింది" అన్నారు నటుడు సత్య. దర్శకుడు రితేశ్ రానా మాట్లాడుతూ.. "ఆదరణ ఆనందాన్నిస్తోంది. నాకు ఒక స్టార్‌తో పని చేయాలని ఉండేది. సత్యతో పని చేయడంతో ఆ కోరిక తీరింది (నవ్వుతూ). 'మత్తు వదలరా 3' తప్పక చేస్తాం. అదెప్పుడన్నది ఇప్పుడే చెప్పలేను" అన్నారు. ఈ కార్యక్రమంలో చెర్రీ, కాలభైరవ, అనుదీప్, మహేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# మరోసారి సత్తా చాటిన నాని..




కొత్త ప్రతిభను ప్రోత్సహిస్తూ విభిన్న కథలను ప్రేక్షకులకు పరిచయం చేసే నటుడు నాని. 'దసరా'తో తొలిసారి రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరిన ఆయన మరోసారి సత్తా చాటారు. 'సరిపోదా శనివారం' సైతం రూ. 100 కోట్లకుపైగా వసూళ్లు (గ్రాస్) సాధించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆనందం వ్యక్తం చేసింది. "ఇప్పుడు సరిపోయింది. మీరంతా (ప్రేక్షకులు) ఈ చిత్రాన్ని ఆదరించి.. బాక్సాఫీసు వద్ద హిట్‌గా నిలిపారు" అని పేర్కొంది. 'బాక్సాఫీసు శివతాండవమే' పేరుతో కొత్త పోస్టర్ రిలీజ్ చేసింది. 'అంటే సుందరానికీ!' తర్వాత నాని హీరోగా దర్శకుడు వివేక్ ఆత్రేయ తెరకెక్కించిన యాక్షన్ మూవీ ఇది. శనివారం మాత్రమే కోపాన్ని ప్రదర్శించే సూర్యగా నాని, సీఐ దయానంద్‌గా ఎస్.జె. సూర్యల మధ్య ఘర్షణ సినిమాకి హైలైట్‌గా నిలిచింది. 'షోలే', 'ఒక్కడు' తర్వాత ఈ సినిమా విషయంలోనే విలన్ పాత్ర గురించి ప్రేక్షకులు చర్చించుకున్నారంటూ పలువురు టాలీవుడ్ దర్శకులు సైతం కొనియాడటం విశేషం. అగస్టు 29న విడుదలైన సినిమా హవా కొనసాగిస్తూనే ఉంది. కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన 'దసరా'తో నాని తొలిసారి రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరారు. ఈ చిత్రం మంచి వసూళ్లతోపాటు తాజాగా పలు విభాగాల్లో 'సైమా- 2024' అవార్డులు సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడిగా నాని, ఉత్తమ నటిగా కీర్తి సురేశ్, ఉత్తమ దర్శకుడిగా శ్రీకాంత్, ఉత్తమ సహాయ నటుడిగా దీక్షిత్ శెట్టి పురస్కారాలు అందుకున్నారు. నాని హీరోగా నూతన దర్శకుడు తెరకెక్కించిన 'హాయ్ నాన్న' సైతం 'సైమా' పురస్కారాలు సొంతం చేసుకోవడం విశేషం. ఉత్తమ సహాయ నటి (బేబీ కియారా ఖాన్) సహా ఆరు కేటగిరీల్లో సత్తా చాటింది.

# భావోద్వేగాల సితార



భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జీ5. దీని నుంచి రాబోతున్న ఒరిజినల్ ఫిల్మ్ 'లవ్, సితార'. ఈనెల27 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అనేక భావోద్వేగాల కలయికగా ఈ ఫ్యామిలీ డ్రామా తెరకెక్కింది. ఓ కుటుంబంలోని సభ్యుల మధ్య ఉండే వివిధ రకాలైన సమస్యలను, ఎమోషన్స్‌ను చక్కగా ఎలివేట్ చేసే సినిమా ఇదని ట్రైలర్‌ను చూస్తుంటే అర్థమవుతుంది. రోనీ స్క్రూవాలా ఆర్ఎస్‌విపి మూవీస్ నిర్మాణంలో వందనా కటారియా దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. శోభితా ధూళిపాళ మాట్లాడుతూ,'ఇందులో నటిచడం చక్కటి అనుభూతినిచ్చింది. నేను పోషించిన పాత్రలో అనేక షేడ్స్ ఉన్నాయి. వైవిధ్యమైన పాత్ర. స్వతంత్ర్య భావాలున్న ఇంటీరియర్ డిజైనర్ పాత్రలో నటించాను. నిజాయితీగా ఉండే ఓ అమ్మాయి తన జీవితంలో ఎదురైన సవాళ్లను ధైర్యంగా ఎలా ఎదుర్కొందనేదే కథ. చక్కటి ఫ్యామిలీ ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి' అని అన్నారు. డైరెక్టర్ వందన కటారియా మాట్లాడుతూ, 'ఇది ప్రేక్షకులకు ఓ ఆహ్లాదకరమైన ప్రయాణం. చక్కటి ఫ్యామిలీ డ్రామా. వినోదంతో పాటు ప్రేమ, కుటుంబంలో వ్యక్తుల మధ్య ఉండే భావోద్వేగాలను ఇందులో చక్కగా చూపించాం' అని అన్నారు.

# చెప్పలేని అల్లరేదో..



శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతి జయన్, ఐశ్వర్యా అనిల్ కుమార్, వైవా రాఘవ ప్రముఖ పాత్రల్లో నటించిన 'నరుడి బ్రతుకు నటన' మూవీని రిషికేశ్వర్ యోగి తెరకెక్కిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్, సుకుమార్ బొరెడ్డి, డా. సింధు రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్, పోస్టర్లు మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం విడుదలకు ముందే దాదాపు అరవైకి పైగా అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న సంగతి తెలిసిందే. కేరళలోని అందమైన ప్రాంతాల్లో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి మంచి మెలోడీ పాటను రిలీజ్ చేశారు. 'చెప్పలేని అల్లరేదో..' అంటూ సాగే ఈ పాటను చిత్రన్ రచించగా, అనంతు ఆలపించారు. లోపెస్ ఇచ్చిన మెలోడీయస్ ట్యూన్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఎంతో వినసొంపుగా ఉన్న ఈ పాట లిరికల్ వీడియో, అందులో చూపించిన విజువల్స్ మరింత హైలెట్ అవుతున్నాయి. దీంతో సినిమాపై అందరిలోనూ ఆసక్తి పెరిగింది. ఈ చిత్రానికి రచయిత %-% ఎడిటర్ %-% దర్శకుడు: రిషికేశ్వర్ యోగి, కెమెరామెన్ : ఫహద్ అబ్దుల్ మజీద్, సంగీత దర్శకుడు : ఎన్‌వైఎక్స్ లోపెజ్.

# ట్రెడిషనల్ లుక్‌లో సంయుక్త..


మలయాళీలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ ఓనం. కేరళలో అందరూ వేడుకగా జరుపుకునే ఈ ఫెస్టివల్ రానే వచ్చేసింది. ఈరోజు పద్ధతిగా సంప్రదాయ కసావు చీరల్లో అందంగా మెరిసిపోయారు మలయాళీ ముద్దుగుమ్మలు. తాజాగా హీరోయిన్ సంయుక్త ఫోటోస్ షేర్ చేసింది. ఓనం ఫెస్టివల్ స్పెషల్.. కసావు చీరలో అందంగా ముస్తాబయ్యింది ఈ ముద్దుగుమ్మ. మలయాళీలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ ఓనం. కేరళలో అందరూ వేడుకగా జరుపుకునే ఈ ఫెస్టివల్ రానే వచ్చేసింది. ఈరోజు పద్ధతిగా సంప్రదాయ కసావు చీరల్లో అందంగా మెరిసిపోయారు మలయాళీ ముద్దుగుమ్మలు. తాజాగా హీరోయిన్ సంయుక్త ఫోటోస్ షేర్ చేసింది. ఓనం ఫెస్టివల్ స్పెషల్.. కసావు చీరలో అందంగా ముస్తాబయ్యింది ఈ ముద్దుగుమ్మ. ఫాలోవర్లకు, అభిమానులకు, నెటిజన్లకు ఓనం శుభాకాంక్షలు తెలుపుతూ ఫోటోస్ చేసింది. ప్రస్తుతం ఆ ఫోటోలలో సంయుక్త లుక్ చూసి ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్. భీమ్లా నాయక్ తో తెలుగు తెరకు పరిచయమైన సంయుక్త.. ఆ తర్వాత బింబిసార, సార్ వంటి చిత్రాలతో హిట్స్ అందుకుని గోల్డెన్ బ్యూటీగా ట్యాగ్ సొంతం చేసుకుంది. అందం, అభినయంతో మెప్పించినప్పటికీ ఈ బ్యూటీకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు.చివరి సారిగా డెవిల్ చిత్రంలో కనిపించిన సంయుక్త.. ప్రస్తుతం నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది.



# వ్యాపారం



## ఇఇఎస్ఎల్‌కు 'ఇంపాక్ట్ ప్లేయర్ అవార్డు



కేంద్ర విద్యుత్‌శాఖకు చెందిన ప్రభుత్వరంగ సంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఇఇఎస్ఎల్)కు 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు దక్కింది. 2023-24 సంవత్సరానికిగాను భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) 25వ వార్షికోత్సవం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు అందజేశారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బిఇఇ) మీడియా సలహాదారు ఎ.చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉజాలా పథకంతోపాటు దేశవ్యాప్తంగా విభిన్న పరిశ్రమల్లో విజయవంతంగా ఇంధన సామర్థ్య కార్యక్రమాలను అమలు చేసినందుకుగాను ఇఇఎస్ఎల్‌కు ఈ అవార్డు దక్కిందని వెల్లడించారు. ఎల్ఇడి దీపాల ఏర్పాటుతో భారతదేశ లైటింగ్ పరిశ్రమ గతిని మార్చడంలో ఇఇఎస్ఎల్ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. 36 కోట్ల ఎల్ఇడి బల్బుల పంపిణీతోపాటు 3.5 లక్షల కిలోమీటర్ల రహదారుల్లో 1.3 కోట్ల వీధి దీపాలను అమర్చారని వివరించారు. తద్వారా ఇందన పొదుపుతోపాటు పర్యావరణానికి భారీగా లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈ సందర్భంగా బిఇఇ సెక్రటరీ మిలింద్ దేవరా మాట్లాడుతూ స్వచ్ఛ ఇంధనం దిశగా భారత్ దూసుకెళ్తోందని వెల్లడించారు. ఉజాలా, పెర్ఫామ్-అచీవ్-ట్రేడ్ (పిఎటి) వంటి కీలకమైన ఇంధన సామర్థ్య కార్యక్రమాల అమలుతో వివిధ రంగాల్లో ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా ఇందన సామర్థ్య కార్యక్రమాల అమలుపై మరింత దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలను స్థిరంగా అమలు చేయడం ద్వారా హైదరాబాద్, అమరావతి ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. ఇంధన సామర్థ్య కార్యక్రమాల అమలులో కృషిచేసిన ఇఇఎస్ఎల్ బృందానికి ఆ కంపెనీ సిఇఒ విశాల్ కపూల్ అభినందనలు తెలిపారు.

## జీఎస్టీ ఎగవేతల విలువలు రూ.2 లక్షల కోట్లు




జీఎస్టీ ఎగవేతల విలువ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2.01 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇందుకు సంబంధించి 6,084 కేసులను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ) గుర్తించింది. ఆన్‌లైన్ గేమింగ్, బీఎఫ్ఎస్ఐ, ఇనుము, రాగి, స్క్రాప్ విభాగాల్లో అత్యధిక ఎగవేతలు నమోదయ్యాయని డైరెక్టరేట్ వెల్లడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 4,872 కేసులు నమోదు కాగా, ఎగవేతల విలువ రూ.1.01 లక్షల కోట్లుగా ఉంది. డీజీజీఐ వార్షిక నివేదిక ప్రకారం%ో% పన్ను చెల్లించకపోవడానికి సంబంధించిన ఎగవేత కేసుల్లో 46 శాతం రహస్యంగా సరఫరా, తక్కువ మూల్యాంకనం, 20 శాతం నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు (ఐటీసీ) సంబంధించినవి కాగా 19 శాతం ఐటీసీని తప్పుగా పొందడం, రివర్సల్ చేయకపోవడం వంటివి ఉన్నాయి. 2023-24లో ఆన్‌లైన్ గేమింగ్ రంగంలో 78 కేసుల్లో గరిష్ఠంగా రూ.81,875 కోట్ల ఎగవేత జరిగింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగం 171 కేసుల్లో రూ.18,961 కోట్ల ఎగవేతలను నమోదు చేసింది.

## వివాదాల సుడిగుండంలో సెబీ చీఫ్




సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అది స్టాక్ మార్కెట్‌ను నియంత్రించే అత్యున్నత సంస్థ. సెక్యూరిటీలలో పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు, స్టాక్ మార్కెట్‌ను నియంత్రించేందుకు, దానిని అభివృద్ధి చేసేందుకు కట్టుబడిన దర్యాప్తు సంస్థ. 2022 ఫిబ్రవరి వరకూ సెబీ బోర్డులో హోల్ టైమ్ సభ్యురాలిగా ఉన్న మాధబి పురి బచ్‌ను కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థకు అధిపతిని చేసింది. సెక్యూరిటీల మార్కెట్లను నియంత్రించే సంస్థకు సారథ్యం వహించిన తొలి మహిళ ఆమే. మాధబి న్యూఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుండి గణిత శాస్త్రంలో గ్రాడ్యుయేట్ డిగ్రీ పొందారు. ఆ తర్వాత అహ్మదాబాద్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో విద్యాభ్యాసం చేశారు. 56 సంవత్సరాల వయసులో సెబీ పగ్గాలు చేపట్టారు. తద్వారా ఆ బాధ్యతలు చేపట్టిన అతి పిన్న వయస్కులలో ఒకరుగా నిలిచారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్‌లో, ఆర్థిక సేవల రంగంలో మాధబి బచ్‌కు విశేష అనుభవం ఉంది. ఆమె ఐసీఐసీఐ సెక్యూరిటీలకు ఎండీగా, సీఈఓగా పనిచేశారు. ఈ అనుభవంతో మాధబి బచ్ సెబీలో తన హోదాకు వన్నె తెస్తారని, పెట్టుబడిదారుల ప్రయోజనాలను పరిరక్షిస్తారని అందరూ ఆశించారు. ఐసిఐసిఐలో ఉన్నప్పుడు ఎన్ వాఘుల్, కెవి కామత్ పర్యవేక్షణలో విధులు నిర్వర్తించారు. షాంఘైకి చెందిన బ్రిక్స్ ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్‌కు కన్సల్టెంటుగానూ వ్యవహరించారు. దానికి కొంతకాలం కామత్ నేతృత్వం వహించారు. సెబీ అధిపతిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం కూడా గడవక ముందే మాధబి బచ్‌పై ఆరోపణలు మొదలయ్యాయి. అదానీ గ్రూప్ కంపెనీలు తమ వాటాల విలువను పెంచి చూపేందుకు అవకతవకలకు పాల్పడ్డాయంటూ అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ ఆరోపించడంతో ఆమెకు కష్టకాలం ప్రారంభమైంది. హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ కంపెనీల వాటాల విలువ భారీగా పతనమైంది. కొన్ని ట్రేడింగ్ సెషన్స్‌లోనే వందల కోట్ల రూపాయల మదుపరుల సంపద ఆవిరై పోయింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాల్సిందిగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి.

## మూడు వేరియంట్లతో మామూలుగా లేదుగా 'విండ్సర్'



ఎలక్ట్రిక్ కార్లకు మన దేశంలో విపరీమైన ఆదరణ లభిస్తోంది. దానికి అనుగుణంగా ఈ మార్కెట్ కు అనేక కొత్త కార్లు పరిచయమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రఖ్యాత ఎంజీ మోటార్స్ ఇండియా నుంచి కొత్త ఎంజీ విండర్స్ ఎలక్ట్రిక్ కార్ విడుదలైంది. ఆధునిక టెక్నాలజీతో, అన్ని ఫీచర్లతో, ఆకట్టుకునే లుక్ తో దీన్ని విడుదల చేశారు. ఈ కంపెనీ నుంచి గతంలో జెడ్ ఎస్, కామెట్ అనే పేర్లతో ఈవీలు విడుదలయ్యాయి. ఇప్పుడు మూడో కారును ఆవిష్కరించారు. కొత్త కారు మూడు రకాల వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. వాటి ఫీచర్లు, ఇతర ప్రత్యేకతలు ఇలా ఉన్నాయి. ఎంజీ విండ్సర్ ఈవీ బుకింగ్‌లు అక్టోబర్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెస్ట్ డ్రైవ్‌లు సెప్టెంబర్ 25 నుంచి మొదలవుతాయి. బుక్కింగ్ చేసుకున్నవారికి అక్టోబర్ 12వ తేదీ నుంచి డెలివరీలు చేస్తారు. కొత్త ఎంజీ విండ్సర్ ఈవీ ధర రూ.9.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి మొదలవుతుంది. విండ్సర్ ఈవీ మూడు రకాల వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. ఎక్సైట్, ఎక్స్‌క్లూజివ్, ఎసెన్స్ అనే పేర్లతో లభిస్తాయి. ఈ మూడు వేరియంట్లు 136 హెచ్ పీ శక్తి, 200 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేసే ఫ్రంట్ మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటార్‌తో నడుస్తాయి. ఇ-మోటార్ 38కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఆధారంగా రూపొందించారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 331 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. ఎంజీ విండ్సర్ ఎక్సైట్ వెర్షన్ రూ.9.99 లక్షలకు (ఎక్స్-షోరూమ్) అందుబాటులో ఉంది. దీన్ని ఎంట్రీ లెవల్ వేరియంట్ అని పిలుస్తారు. వీల్ కవర్‌లతో కూడిన 17 అంగుళాల స్టీల్ వీల్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, గ్లాస్ యాంటెన్నా, ఫ్రంట్ ఆర్మ్‌రెస్ట్, 60:40 వెనుక సీట్ స్ప్లిట్‌తో కూడిన ఫ్యాబ్రిక్ సీట్లు, ఎల్ఈడీ లగేజ్ ల్యాంప్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి.

## యువతే టార్గెట్‌గా రీవోల్ట్ కొత్త ఈ-బైక్..




ఎలక్ట్రిక్ మోటారు సైకిళ్ల రంగంలో రివోల్ట్ మోటార్స్‌కు ఎంతో ప్రత్యేక స్థానం ఉంది. ఈ కంపెనీ విడుదల చేసిన బైక్ లంటే యూత్ లో విపరీతమైన క్రేజ్. ఆకట్టుకునే లుక్ తో అదిరే ఫీచర్లతో విడుదలయ్యే బైక్ లపై కుర్రకారు సర్రుమంటూ దూసుకుపోతుంటారు. ఈ నేపథ్యంలో రివోల్ట్ కంపెనీ మంచి శుభవార్త చెప్పింది. సెప్టెంబర్ 17వ తేదీన కొత్త బైక్ విడుదల చేయనున్నట్టు వెల్లడించింది. మీడియా ప్రతినిధులకు ఈ విషయాన్ని తెలియజేసింది. అయితే కొత్త బైక్ గురించి ఏ విషయాలు బయటపెట్టలేదు. విడుదల చేసిన రోజునే దాని గురించి అన్ని విషయాలు వెల్లడించనుంది. రివోల్ట్ కంపెనీ నుంచి విడుదలైన ఆర్ వీ 400 మోటార్ బైక్ కు ఎంతో ఆదరణ లభించింది. ఆ మోడల్ బండి యువతకు చాలా బాగా నచ్చింది. దానికి అనుగుణంగానే విక్రయాలు జోరుగా జరిగాయి. గత ఐదేళ్లగా ఆ వాహనాన్ని రివోల్ట్ కంపెనీ విక్రయాలు జరుపుతోంది. ఇప్పుడు ఈవీ రంగంలో తన స్థాయిని మరింత పెంచుకునేందుకు కంపెనీ చ ర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మరో కొత్త మోడల్ ఎలక్ట్రిక్ బైక్ ను విడుదల చేయనుంది. ఇది కూడా ఆర్ వీ 400 మాదిరిగానే ప్రజల ఆదరణ పొందుతుందని కంపెనీ భావిస్తుంది. రివోల్డ్ విడుదల చేయనున్న కొత్త ఈవీ బైక్ గురించి వివరాలు ఏవీ వెల్లడి కాకపోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఈ కంపెనికి చెందిన ఆర్‌వీ 400, ఆర్‌వీ 400 బీఆర్ జెడ్ వాహనాల విక్రయాలు జరుగుతున్నాయి. వీటిలో ఆర్‌వీ 400 బీఆర్ జెడ్‌కు కొనుగోలుదారుల నుంచి ఆదరణ లభిస్తోందని సమచారం. ఈ రెండింటి డిజైన్, మెకానిక్ భాగాలు దాదాపు ఒకేలా ఉంటాయి. వీటిలో 3.24 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ లను ఏర్పాటు చేశారు. రేంజ్ విషయాన్ని పరిశీలిస్తే ఏకో మోడ్లో 150 కిలోమీటర్ల వరకూ ఉంటుంది. సాధారణ మోడ్ లో 100 కిలోమీటర్లు, స్పోర్ట్ మోడ్ లో 80 కిలోమీటర్ల వరకూ వస్తుంది.

## ఫెడ్ నిర్ణయమే కీలకం..




దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల జోష్‌లో సాగుతున్నాయి. మదుపరులు పెట్టుబడులకు మద్దతు పలుకుతున్నారు. గత వారం ట్రేడింగ్‌లో గురువారం ఒక్కరోజే సెన్సెక్స్ 1,440, నిఫ్టీ 470 పాయింట్లు పెరిగాయి. ఈ క్రమంలోనే వారం మొత్తంగా సూచీలు భారీ ఎత్తున పుంజుకోగలిగాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,707.01 పాయింట్లు ఎగిసి 82,890.94 వద్ద నిలిచింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 504.35 పాయింట్లు ఎగబాకి 25,356.50 దగ్గర ముగిసింది. మునుపెన్నడూ లేనివిధంగా సెన్సెక్స్ తొలిసారి 83వేల మార్కును అధిగమించింది. నిఫ్టీ సైతం నూతన గరిష్ఠాలను తాకింది. ఈ నేపథ్యంలో ఈ వారం అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం కనిపిస్తున్నది. శుక్రవారమే మార్కెట్లలో సెల్లింగ్ ప్రెషర్ ఉండటాన్ని గమనించవచ్చు. పారిశ్రామికోత్పత్తి మందగించడం, ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభిస్తున్న సంకేతాలు రావడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు బ్రేక్ వేయవచ్చన్న అభిప్రాయాలను మెజారిటీ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. పైగా సూచీలు ఆల్‌టైమ్ హైల్లో ఉండటం కూడా లాభాల స్వీకరణకు తావిస్తోందంటున్నారు. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య సమీక్ష ప్రభావం కూడా కనిపించనున్నది. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 24,900 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 25,700-25,900 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.




# ఆరోగ్యం



## బిర్యానీ ఆకుతో టీ ఎప్పుడైనా తాగారా?




సాధారణంగా చాలామందికి బిర్యానీ ఆకు గురించి తెలిసే ఉంటుంది. దీనిని ఎక్కువగా కూరల్లో మసాలా, బిర్యానీ కోసం వాడుతుంటారు. వీటిని అర్థం వల్ల బిర్యానీకి చాలా రుచి వస్తుంది. ఈ ఆకులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ చాలా మందికి ఈ ఆకు చేసే ప్రయోజనాలు అసలు తెలియవు. ఈ ఆకు వాళ్ల కలిగే ప్రయోజనాలు ఒక్కసారి తెలిస్తే.. జన్మలో వీటిని వదిలిపెట్టరు. సాధారణంగా వీటిని మసాలా కోసం వాడుతారు. అయితే ఈ ఆకుతో టీ చేసి తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మరి అవేంటో ఈ రోజు తెలుసుకుందాం. మనలో చాలామందికి టీ, కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అసలు టీ లేకపోతే కొందరికి రోజు కూడా గడవదు. వీటిని తాగడం కూడా ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అయిన వీటినే తాగుతుంటారు. అయితే ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా టీ తాగాలనుకుంటే బిర్యానీ ఆకు టీ ఒకసారి తాగండి. ఈ ఆకు టీ రోజు తాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. చాలా మందికి టీ, కాఫీ వల్ల నిద్ర పట్టదు. అదే బిర్యానీ ఆకు టీ తాగితే రాత్రి బాగా నిద్రపడుతుంది. నిద్ర లేమితో ఇబ్బంది పడేవాళ్లకి ఈ టీ ఉపయోగపడుతుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ టీ తాగడం వల్ల కీళ్ల నొప్పుల సమస్య తగ్గుతుంది. అలాగే ఆర్థరైటిస్ వంటివి రాకుండా కూడా కాపాడుతుంది. ఇందులో రుతిన్, కెఫిక్ అనే రెండు యాసిడ్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడతాయి. అలాగే బాడీలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. యాంటీ యాక్సిడెంట్ ఎక్కువగా ఉండే ఈ ఆకులు ఫ్రీ రాడికల్స్ ను తగ్గిస్తుంది. కణజాలలు ఆరోగ్యంగా ఉండేలా సాయపడుతుంది. రోజుకి కనీసం ఒక పూట అయిన బిర్యానీ ఆకు టీ తాగితే రక్తంలో చక్కర స్థాయిలు అదుపులో ఉంటాయి. బిర్యానీ ఆకులు పచ్చివి దొరకడం చాలా కష్టం. ఇంట్లో ఈ మొక్కను పెంచుకుంటే తాజా ఆకులు దొరుకుతాయి. పశ్చిమ లేకపోతే ఎండిన బిర్యానీ ఆకులను ఒక నాలుగు తీసుకోవాలి. ఒక పాత్రలో గ్లాస్ నీరు వేసి కాస్త వేడెక్కనివ్వాలి. ఆ తరువాత ఈ ఆకులు వేసి ఒక పది నిమిషాల పాటు మరగనివ్వాలి. అంతే ఇక బిర్యానీ ఆకు టీ రెడీ అయినట్లే. అయితే కొందరు రుచి కోసం నిమ్మరసం, తేనె వంటివి కలుపుతారు. మీ ఇష్టాన్ని బట్టి యాడ్ చేసుకోవచ్చు.

## మందు తాగేటప్పుడు నిజాలు మాట్లాడుతారా?




మందు తాగుతూ ఫుల్ ఖుషీ అవుతారు మందుబాబులు. చిల్ అవుతూ మందులో మునిగితేలుతుంటారు. మందుబాబులం మేము మందుబాబులం అంటూ చిందేస్తుంటారు. ఇక తాగిన తర్వాత ఫ్రెండ్స్ తో కూర్చొని మాట్లాడుతుంటూ దునియాలో జరిగిన అన్ని విషయాలు చెబుతుంటారు. వారు చేసిన మంచి చెడు మొత్తం ఓపెన్ అవుతుంటారు. అన్ని విషయాలను పూస గుచ్చినట్టు చెప్పేవాళ్లు కూడా ఉంటారు. కొందరు కాస్త తాగి పడుకుంటే ఇంకొందరు ఫుల్ గా వాగుతుంటారు. తాగి పడుకునేవాళ్ల గురించి టెన్షన్ ఉండదు. కానీ కాస్త తాగినా కూడా ఫుల్ గా మాట్లాడుతూ లొల్లి లొల్లి చేసే వారి గురించే పెద్ద టెన్షన్ కదా. అయితే వీళ్లు ఇలా ఎందుకు మాట్లాడుతారో ఎప్పుడైనా ఆలోచించారా? అయితే ఇప్పుడు చూసేద్దాం. ఓ సారి లుక్ వేయండి. జనాలు ఇష్టంగా తాగే ఆల్కహాల్ భావోద్వేగాలను తీవ్రతరం చేస్తుందట. అందుకే తాగినవారు ఎక్కువగా మాట్లాడుతుంటారు అంటున్నారు నిపుణులు. ఒక్కోసారి చాలా వేగంగా గట్టిగా మాట్లాడుతారు. అయితే మందు తాగితే నిజాలు మాట్లాడతారు అనుకుంటారు. కానీ ఇది ఎంత వరకు నిజం? కొందరు నిజాలు మాట్లాడితే కొందరు నోటికి ఏది వస్తే అది వాగుతుంటారు.ఇక మందు తాగితే నిజాలు మాట్లాడతారనేది పూర్తిగా నిజం కాదు అంటున్నారు నిపుణులు. అందరూ తాగితే నిజాలు మాట్లాడతారు అంటారు కానీ ఇందులో పూర్తిగా నిజం లేదు అన్నమాట. దీన్ని శాస్త్రీయంగా నిరూపించలేదు. మద్యం మెదడులోని నిర్ణయాలు తీసుకునే భాగాల మీద ప్రభావం చూపిస్తుందట. దీంతో సాధారణంగా తీసుకునే నిర్ణయాల కంటే ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు భిన్నంగా ఉండవచ్చు. మద్యం తాగినప్పుడు మన ప్రవర్తనను నియంత్రించుకోవాలి. కానీ ఇలా చేయడం చాలా కష్టంగా ఉంటుంది. మద్యం తాగేవారి స్పృహను మందగిస్తుంది. ఇలాంటి సమయంలో చుట్టూ జరుగుతున్న వాటిని స్పష్టంగా గ్రహించలేరు.మద్యం మెదడులోని నిషేధాలను తొలగిస్తుంది కాబట్టి సాధారణంగా చెప్పని విషయాలను చెప్పడానికి ప్రేరేపిస్తుందట. మద్యం తాగినప్పుడు, భయం అనే భావన ఎక్కువగా ఉండదు. దీంతో మనం సాధారణంగా చెప్పడానికి భయపడే విషయాలను కూడా ఈ సమయంలో చెబుతారు. మిగతా వారు మద్యం తాగుతుంటే.. ఇతరులు కూడా అదే చేయడానికి ఒత్తిడికి గురవుతారు అంటున్నారు నిపుణులు. అంటే మీరు కూడా నార్మల్ సమయంలో కంటే భిన్నంగానే బిహేవ్ చేస్తారు. ఒకరిపై మద్యం ప్రభావం ఎలా ఉంటుందో అనేది వారి శరీర నిర్మాణం, మద్యం తాగిన పరిమాణం, వారి మానసిక స్థితిపై ఆధారపడి ఉంటుంది అంటున్నారు నిపుణులు.మద్యం తాగడం వల్ల కాలేయ వ్యాధి, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక ఎన్నో సమస్యలు వచ్చే ఆస్కారం ఉంటుంది. ఇక ఈ మద్యం తాగడం చాలా మందికి ఒక వ్యసనంగా మారుతుంది. ఒకవేళ మీరు మద్యం తాగడం మానకపోతే.. వైద్య సహాయం తీసుకొని అయినా సరే మందు తాగడం మానేయండి. లేదంటే ఎన్నో సమస్యల బారిన పడాల్సి వస్తుంది. ప్రతి సినిమాలో కూడా మద్యం తాగవద్దు అంటూ చెబుతుంటారు. సినిమాలో చాలా విషయాలు నేర్చుకుంటారు కానీ ఈ విషయాన్ని మాత్రం చాలా మంది పాటించరు. ఆరోగ్యం మహాభాగ్యం కాబట్టి కాస్త ఆలోచించండి.

## ఎర్ర బెండకాయలతో ప్రయోజనాలు



సాధారణంగా బెండకాయలు పచ్చ రంగులో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివి అని చాలా మంది తింటుంటారు. వీటిని ఎక్కువగా తినడం వల్ల లెక్కలు బాగా వస్తాయని చెబుతుంటారు.ఇవి మార్కెట్ లో అందుబాటు ధరలో దొరుకుతాయి. సీజన్ తో సంబంధం లేకుండా నిత్యం ఈ కూరగాయలు లభిస్తాయి. అయితే కేవలం పచ్చ బెండకాయలు మాత్రమే కాకుండా ఎర్ర బెండకాయలు కూడా ఉన్నాయి. వీటిని తింటే బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవు. పచ్చ కంటే ఎర్ర బెండకాయలు మార్కెట్ లో దొరకడం కొంచెం కష్టమే. వీటిని ఇంట్లోనే పండించుకోవచ్చు. వీటి విత్తనాలు కూడా మార్కెట్ లో లభిస్తాయి. మరి వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం. బెండకాయలను తింటే బాగా తెలివి పెరిగి, లెక్కలు వస్తాయని అంటుంటారు. వీటిని ఎక్కువగా వేయించి తింటుంటారు. వీటితో పోలిస్తే ఎర్ర బెండకాయలో ఎక్కువగా పోషకాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో 94% పాలీఅన్‌శాచురేటెడ్ ఆమ్లాలు ఉంటాయి. ఇవి బాడీ లోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అలాగే రక్త పోటుని నియంత్రణలో ఉంచుతుంది. రక్త హీనత ఉన్నవాళ్లు ఈ ఎర్ర బెండకాయలను తింటే సమస్య తగ్గుతుంది. ఇందులో ఉండే ప్రోటీన్ జీవ క్రియని అదుపులో ఉంచడంలో సాయపడుతుంది. వీటిని వారానికి ఒకసారి అయిన తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. చర్మాన్ని మృదువుగా ఉంచడంతో పాటు ఎర్ర రక్తకణాల సంఖ్యను కూడా పెంచడంలో ఉపయోగపడతాయి. ఇందులో ఉండే ఫోలేట్ గర్భిణీలకు చాలా మేలు చేస్తాయి. అలాగే రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతాయి. ఇందులో విటమిన్లు, కాల్షియం, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ వంటివి పుష్కలంగా ఉన్నాయి. వీటి వల్ల బరువు తగ్గడంతో పాటు మలబద్ధకం, డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ఎర్ర బెండకాయల్లో సోడియం తక్కువగా ఉంటుంది. వీటిని డైట్ లో చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే సమస్యలు తగ్గుతాయి. ఇందులో ఎక్కువగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్లతో పాటు థయామిన్, నియాసిన్, రిబోఫ్లోవిన్, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. లభిస్తాయి. ఇవి రక్తప్రసరణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. అలాగే ఇవి ఎముకలను బలంగా కూడా మార్చుతాయి. ఇవి గ్లూకోజ్ స్థాయిలను పెంచుతాయి. అయితే ఇవి అంతగా దొరకవు. చాలా తక్కువ మంది వీటిని పండిస్తారు. వీటి వల్ల దిగుబడి వస్తుంది. కానీ అందరూ పండించరు. వీటిని పప్పు, రసం, కూరలు, పప్పుచారు వంటి వాటిలో ఎక్కువగా ఉపయోగిస్తారు. కొందరు వీటితో పకోడీలు వంటివి కూడా చేస్తారు.

## సోయా ఆరోగ్య ప్రయోజనాలు



మీరు శాఖాహారులైతే తగినంత శాకాహార ప్రోటీన్‌ను తీసుకోవటం ఉత్తమం. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మీ ఆహారంలో తగిన మొత్తంలో ప్రోటీన్లను చేర్చుకోవడం చాలా ముఖ్యం.అటువంటి అధిక ప్రోటీన్ ఆహారాలలో సోయాబీన్ కూడా ఒకటి.సోయాబీన్స్ మొక్కల ఆధారిత ప్రోటీన్ అద్భుతమైన మూలం. ఇది మొత్తం కేలరీలు తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఎక్కువ సమయం కడుపు నిండిన భావన కలిగిస్తుంది.దీంతో మీరు అతిగా తినకుండా ఉంటారు.సోయాబీన్స్‌లో ఉండే ప్రొటీన్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండే అనుభూతిని కలిగిస్తుంది. ఇది తరచుగా అల్పాహారం, అతిగా తినడం నిరోధించడానికి సహాయపడుతుంది. సోయాబీన్స్‌లో సంతృప్త కొవ్వు తక్కువగా ఉంటుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి మంచిది.సోయాబీన్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది సంపూర్ణతను ప్రోత్సహిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. ఫైబర్ జీర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. సోయాబీన్స్‌లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సహా అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.సోయాబీన్స్ మన మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే వివిధ రకాల పోషకాలను అందిస్తాయి. మీ ఆహారంలో సోయాబీన్‌లను చేర్చడం ద్వారా, మీరు తక్కువ పోషకాలు, కేలరీలు అధికంగా ఉండే ఆహారాన్ని భర్తీ చేయవచ్చు. ఇది మీ మొత్తం కేలరీలు తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడంలో మీకు సహాయపడుతుంది.

## దానిమ్మ డైలీ పరగడుపున తీసుకుంటే...

దానిమ్మ పండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. దానిమ్మ పండును తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దానిమ్మలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.. దానిమ్మపండులోని పాలీఫెనాల్స్ మీ గుండెను, రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు.. వ్యాధుల నుంచి రక్షిస్తాయి. అందుకే.. దానిమ్మపండును పోషకాల పండుగా పేర్కొంటారు. రోజూ ఒక దానిమ్మపండును తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి.. పోషకాలు పుష్కలంగా ఉండే దానిమ్మ పండ్లను తినడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్-సి, ఫోలేట్, పొటాషియం అందుతాయి. దానిమ్మలో చర్మాన్ని అందంగా మార్చే గుణాలు కూడా ఉన్నాయి. అయితే.. సాధారణంగా తినడంతో పోలిస్తే.. ఖాళీ కడుపుతో తింటే బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. దానిమ్మ గింజలతోపాటు.. జ్యూస్ కూడా చేసుకుని తాగొచ్చు.. ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో ఒక దానిమ్మ గింజలను తినడం లేదా జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..దానిమ్మ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు: రోజూ ఒక దానిమ్మ పండును ఖాళీ కడుపుతో తింటే శరీరంలో బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.దానిమ్మను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఒత్తిడి, వాపు తగ్గుతుంది.దానిమ్మ గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహంలో సహాయపడుతుంది.దానిమ్మలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి హృద్రోగులకు మేలు చేస్తాయి..శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది.రోజూ ఒక దానిమ్మపండు తింటే గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది గుండెపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.దానిమ్మ బీపీ సమస్యను కూడా నియంత్రిస్తుంది.దానిమ్మలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ ప్రేగు కదలిక ప్రక్రియలో సహాయపడుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల పేగులు శుభ్రమవుతాయి. ఇది జీర్ణవ్యవస్థలో వాపును తగ్గిస్తుంది.ఖాళీ కడుపుతో తింటే అల్సర్ సమస్య దూరమవుతుంది.దానిమ్మలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి మరియు శరీరంలో మంట నుండి ఉపశమనం కలిగిస్తుంది.పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడే మూలకాలు కూడా దానిమ్మలో ఉన్నాయి.దానిమ్మ విటమిన్ సికి మంచి మూలం. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. డైలీ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దానిమ్మపండు తినడం వల్ల తెల్లరక్తకణాల పెరుగుదల మెరుగుపడుతుంది.దానిమ్మపండులో సన్ టానింగ్ నుండి రక్షించే సమ్మేళనాలు ఉన్నాయి.దానిమ్మపండు తినడం వల్ల మెదడు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.దీనిలోని శోథ నిరోధక లక్షణాలు క్యాన్సర్ లక్షణాలను దూరం చేయడంలో సహాయపడతాయి.నరాల సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే గుణాలు దానిమ్మలో ఉన్నాయి.. రోజూ తినడం వల్ల మూత్రపిండాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.. ఇది కిడ్నీ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది.

# నా ఇంటికి వచ్చావ్.
# నన్ను పీసీసీ చీఫ్ చేయమని నా కాళ్లు మొక్కినవ్..

**ఆరు హామీలు అమలు చేసే దాకా రేవంత్ రెడ్డి.. నీ గుండెల్లో నిద్రపోతా**

**తనపై హత్యాయత్నం చేసిన సీఎంపై కేసు పెట్టాలి..**

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్ :** తనను హత్య చేయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పంపించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కౌశిక్ రెడ్డిని హత్య చేయాలంటూ తానే పంపించినట్లు పరోక్షంగా సీఎం చెప్పారని ఆయన వెల్లడించారు. కానీ మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గొడవపడ్డారని అంటున్నారని, వారిద్ద రూ చెప్పే మాటలకు ఎక్కడా పొంతన లేదని ఎమ్మెల్యే అన్నారు. తనపై హత్యాయత్నం చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని తెలంగాణ డీజీపీని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు.

**సీఎంపై కేసు పెట్టాలి..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.."నాపై దాడి చేసేందుకు తానే పంపినట్లు సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు. నన్ను హత్య చేయాలని ఎందుకు అనుకుంటున్నారు సీఎం గారు?. మీరిచ్చిన హామీలు నెరవేర్చాలంటూ ప్రశ్నిస్తున్నా కాబట్టి హత్య చేయాలని అనుకుంటున్నారా?. రేవంత్ నన్ను హత్య చేయాలని ఒప్పుకున్నారు. దీనిపై డీజీపీ, హోమ్ సెక్రటరీ స్పందించాలి. లేకుంటే గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలుస్తాం. సీఎంపై 307 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని డీజీపీని డిమాండ్ చేస్తున్నా. ఈ విషయంలో సైబరాబాద్ సీపీ డైనమిక్‌గా పని చేయాలి. ఒక ఎమ్మెల్యే ఇంటి మీదకు ఎస్కార్ట్ ఇచ్చి మరీ ఎటాక్ చేపిస్తే ఇప్పటివరకూ చర్యలు తీసుకోరా?. కాంగ్రెస్ పాలన శాశ్వతం కాదు.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదిలిపెట్టం. చంపితే చావడానికి సిద్ధమే, కానీ రేవంత్ రెడ్డితో కాంప్రమైజ్ మాత్రం కాను. ఆరు హామీలు అమలు చేసే దాకా సీఎం గుండెల్లో నిద్రపోతా. నా ఇంటికి వచ్చావ్. నన్ను పీసీసీ చీఫ్ చేయమని నా కాళ్లు మొక్కినవ్. తెలంగాణ నీ అయ్య జాగీరా?. చంపేస్తామంటూ నాకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. భయపడేది లేదు. నన్ను ఎవరైనా హత్య చేస్తే రేవంత్ రెడ్డిదే బాధ్యత. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడికి హైడ్రా నోటీసులు ఇచ్చి 20రోజులు అవుతుంది. ఇప్పటివరకూ ఇల్లు ఎందుకు కూల్చలేదు. తన అన్న ఇల్లు కూల్చుతానని చెప్పిన సీఎం ఆయనకు మరో ఇల్లు ఇప్పించారు. బిల్డర్‌ను బెదిరించి మరీ తన సోదరుడికి ఇంటిని ఇప్పించారు. మరి పేద ప్రజల పరిస్థితి ఏంటి?" అంటూ ప్రశ్నించారు.

# సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ పెట్టడం సిగ్గుమాలిన చర్య

**ఇది తెలంగాణ తల్లిని అవమానించడమే**

**మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శ**



**హైదరాబాద్ :** తెలంగాణకు సంబంధం లేని దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర సచివాలయం ఎదుట పెట్టడం సిగ్గుమాలిన చర్య అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వేముల ప్రశాంత్ రెడ్డి) విమర్శలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ విగ్రహాన్నిపెట్టడం అంటే తెలంగాణ తల్లిని అవమానించడమేనని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ బాసులకు ప్రసన్నం చేసుకోవడానికి.. తెలంగాణ ఆత్మను తాకట్టు పెట్టారని ఆరోపించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆనాడే సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని భావించారని అన్నారు. 2023 జూన్‌లో అందుకు సంబంధించిన ప్రణాళికలను సైతం సిద్ధం చేశారని గుర్తుచేశారు. సచివాలయానికి, అమరజ్యోతి మధ్య అనుసంధానంగా ఉండేలా కేసీఆర్ చేశారని చెప్పారు. కానీ రేవంత్ చర్యలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. డైవర్ట్ పాలిటిక్స్‌లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి పనులు చేస్తున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు చేశారు.రేవంత్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి గౌరవం పెంచేలా తమ చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అమరజ్యోతి కట్టి ఏడాది దాటినా రేవంత్ దాన్ని ఇంకా అందుబాటులోకి తీసుకు రావడం లేదని అన్నారు. కేసీఆర్ కట్టిన సచివాలయంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు కూర్చుంటున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు.కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో రివ్యూలు చేస్తున్నారని అన్నారు. కానీ కేసీఆర్ కట్టారన్న కారణంతో అమరజ్యోతిని సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ అమరులను అగౌరవ పరచవద్దని వేముల ప్రశాంత్ రెడ్డి హితవు పలికారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించి ఏడాది అవుతున్న ఇంకా లోపలకు సందర్శకులను ఎందుకు అనుమతించడం లేదని నిలదీశారు. కేసీఆర్ కట్టినందుకే అనుమతించడం లేదా అని అడిగారు. కేసీఆర్ ఆనవాళ్లు ఎవరు చెరిపేయలేరని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.


# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు!

**పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి..**



**కరీంనగర్ :** శోభాయాత్ర మరియు నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ పరంగా పకడ్బందీ ఏర్పాట్లు. సిసి కెమెరాల పర్యవేక్షణలో శోభాయాత్ర.ప్రధాన చోట్ల రూఫ్ టాప్ బందోబస్త్ ఏర్పాటుఎ బందోబస్త్ లో పాల్గొనే అధికారులకు పలు సూచనలు చేసారు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మోహంతి. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని జాన్ విల్సన్ హాలు నందు గణేష్ నిమజ&జన బందోబస్తులో పాల్గొనే అధికారులకు సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మోహంతి సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నిమజ్జన కేంద్రాలయిన మానకొండూరు చెరువు , చింతకుంట కెనాల్ , కొత్తపల్లి చెరువులతో పాటు , గణేష్ శోభాయాత్ర జరిగే రూట్ ల యందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన చోట్ల పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశామని, పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో రూఫ్ టాప్ లో సైతం బందోబస్త్ ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు మరియు సిబ్బంది అంతా నిమజ్జన కార్యక్రమం ముగిసే వరకు అప్రమత్తంగా వుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం జరిగేలా పోలీస్ పరంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైనా పోలీసులు జారీచేసిన నియమాలు ఉల్లంఘించి ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఎ లక్ష్మీనారాయణ , ఏసీపీ లు శ్రీనివాస్ సిఎస్ బి, నరేందర్ టౌన్, కాశయ్య , మాధవి , విజయ్ కుమార్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల్లో దోమల బెడద



**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా ఉన్నతాధికారులు సంబంధిత శాఖల ఉద్యోగులతో.. సమన్వయ సమావేశం నిర్వహించి పల్లెల శుభ్రతపై దిశానిర్దేశం చేశారు. కానీ ఆయా శాఖలు మాత్రం పూర్తిస్థాయిలో దృష్టిసారించడం లేదనే ఆరోపణలున్నాయి. మరోపక్క పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయి. దీంతో పల్లెలు నిధుల సమస్యను ఎదుర్కొంటున్నాయి. కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుకు కూడా డబ్బుల్లేని పరిస్థితి ఉందని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.జిల్లాలో జ్వరాల తీవ్రత పెరిగిపోతోంది. జ్వర బాధితులతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులన్ని రద్దీగా మారాయి. పల్లె, పట్టణం తేడా లేకుండా అనేక ప్రాంతాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. వైరల్ జ్వరాలతో పాటు డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలు వస్తున్నాయి. ఇప్పటికే వైద్యఆరోగ్యశాఖ పలు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి అదుపు చేసే చర్యలు చేపట్టింది. అనేక పల్లెలు జ్వర బాధితులతో మంచానపడ్డాయి. తాజాగా.. ఖానాపూర్ మండలంలో ఇంటికొకరు చొప్పున జ్వరంతో మంచం పట్టగా.. వైద్యాధికారులు స్పందించి అక్కడ శిబిరం ఏర్పాటుచేసి చికిత్స అందించారు. ఈ జ్వరాలన్నింటికీ పారిశుధ్య లోపమే ప్రధాన కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పల్లెల్లో నిధుల కొరత కారణంగా రెగ్యూలర్ గా చేపట్టాల్సిన కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతోందని తెలుస్తోంది. ఇటీవల ప్రభుత్వం కొన్ని నిధులు విడుదల చేసినప్పటికి పారిశుధ్య కార్మికుల వేతనాలకే సరిపోయాయని తెలుస్తోంది.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1512 పంచాయతీలు ఉండగా.. ఆదిలాబాద్లో 468, మంచిర్యాలలో 311, నిర్మల్ జిల్లాలో 396, కుమురంభీం ఆసిఫాబాద్ లో 335 పంచాయతీలున్నాయి. వర్షాల కారణంగా పల్లెలన్ని పచ్చదనం సంతరించుకుంటున్నా.. స్వచ్ఛదనం లేకపోవడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. పల్లెల్లో ఇండ్ల చుట్టూ మురికినీరు నిల్వ ఉండటం.. ఏపుగా పిచ్చిమొక్కలు పెరగడం.. రోడ్ల పక్కనే గడ్డి మొలవడం.. ఖాళీ స్థలాలు చెత్తచెదారంతో నిండిపోవడం వంటి కారణాలతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. మురికి కాల్వలు, అపరిశుభ్ర ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లడం, దోమల మందు ఫాగింగ్ చేయడం వంటి చర్యలు చేపట్టాల్సి ఉండగా.. నిధుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పట్టణాల్లో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికి దోమల నివారణకు ఫాగింగ్ చేయలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు చిరుద్యోగులు కావడం.. సామగ్రి కొనుగోలుకు రూ.లక్షల్లో ఖర్చు కావడం వంటి సమస్యల కారణంగా సొంతంగా డబ్బులు పెట్టుకోలేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ సమస్య మీద దృష్టిసారించాల్సిన ప్రత్యేక అధికారులు మనకెందుకులే అనే భావనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరూ పట్టించుకోకపోవడం కారణంగా.. పల్లెల్లో దుర్గంధంతో జ్వరాలు ప్రబలడానికి కారణమవుతోందనే వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అపరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## అనుమానంతో హత్య

**మెదక్ :** మానవ సంబంధాలు రోజురోజుకూ దిగజారి పోతున్నాయి..వివాహేతర సంబంధాలు పెనుభూతంగా మారి ప్రాణాలు తీస్తున్నాయి. ఒకవైపు భర్తను భార్య మోసం చేస్తుంటే, మరోవైపు భార్యను భర్త మోసం చేస్తున్నాడు. కొంత మంది కేవలం అనుమానం పెంచుకుని భాగస్వామి ప్రాణాలు తీసేస్తున్నారు. దీంతో వారి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోతోంది. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి సంగారెడ్డి జిల్లా అందోల్‌లో చోటు చేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న వ్యక్తి ఆమె గొంతు నులిమి హత్య చేశాడు.పూర్తి వివరాల్లోకి వెళ్తే అందోల్‌కు చెందిన నర్సింహులు, ఇందిర దంపతులు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు..భార్యకు వివాహేతర సంబంధం ఉందని నమ్మిన నర్సింహులు తరచూ ఆమెతో గొడవకు దిగేవాడు. ఇదే విషయమై వారి మధ్య ఆదివారం సంవాదం జరిగింది. దీంతో ఇద్దరూ ఘర్షణకు దిగారు. తీవ్ర కోపోద్రిక్తుడైన భర్త ఆమెను గొంతు నులిమి చంపేశాడు..అనంతరం ఏమీ తెలియనట్లు మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామం అందోల్‌కు తీసుకెళ్లాడు. ఇందిరది సాధారణ మరణంగానే కుటుంబ సభ్యులు, బంధువులను నమ్మించే ప్రయత్నం చేశాడు నర్సింహులు.అయితే మృతురాలి బంధువులు, స్థానికులంతా నిందితుడ్ని గట్టిగా నిలదీయడంతో భార్య ఇందిరను గొంతు నులిమి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసిన జోగిపేట పోలీసులు.. నిందితుడు నర్సింహులను అదుపులోకి తీసుకున్నారు..పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు..ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## హైదరాబాద్‌లో దారుణం...

**హైదరాబాద్ :** హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓ నర్సింగ్ విద్యార్థిని హోటల్ రూంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన విద్యార్థిని (23).. హైదరాబాద్‌లో గణేష్ వేడుకలను చూసేందుకు రెండు రోజుల క్రితం ముగ్గురు స్నేహితులతో కలిసి నగరానికి వచ్చారు. వీరిలో ఓ యువతి, ఇద్దరు యువకులు ఉన్నారు. వీరంతా చిన్న అంజయ్యనగర్‌లోని ఓ హోటల్‌లో దిగారు. ఆదివారం రాత్రి భోజనం అనంతరం స్నేహితులు బయటకు వెళ్లారు. తనకు తలనొప్పిగా ఉందని వారి వెంట వెళ్లకుండా విద్యార్థిని హోటల్ గదిలోనే ఉండిపోయింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు స్నేహితులు వచ్చి గది తలుపులు కొట్టగా తీయలేదు.హోటల్ సిబ్బందికి తెలియజేయగా వారు మాస్టర్ కీ సాయంతో తలుపులు తీశారు. విద్యార్థిని లోపల ఫ్యానుకు ఉరి వేసుకుని కనిపించడంతో అంతా షాక్‌కు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తమ కుమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వారి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, గదిలో రక్తపు మరకలను పోలీసులు గుర్తించారు. గది మొత్తం చిందర వందరగా ఉండడంతో గొడవ జరిగినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గదిలో పెద్ద ఎత్తున బీరు బాటిల్స్ ఉన్నట్లు గుర్తించారు. గదిలో మొత్తం ముగ్గురు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తుండగా.. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఓ వ్యక్తి అనుమానంతో భార్యను హతమార్చిన ఘటన హైదరాబాద్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్యాస్ డెలివరీ బాయ్‌గా పని చేసే నర్సింహులు అనే వ్యక్తికి 13 ఏళ్ల క్రితం ఇందిరతో వివాహం జరిగింది. తన భార్యపై అనుమానంతో నగరంలోనే ఆమెను హత్య చేసిన నిందితుడు మృతదేహాన్ని స్వస్థలం ఆందోల్‌కు తీసుకొచ్చాడు. తన భార్య గుండెపోటుతో చనిపోయిందంటూ కుటుంబ సభ్యులకు తెలిపాడు. వారికి అనుమానం వచ్చి గట్టిగా నిలదీయడంతో హత్య చేసినట్లు ఒప్పుకొన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించారు. తాను లేనప్పుడు ఓ పోలీస్ అధికారి తరచూ ఇంటికి వచ్చే వాడని పోలీసులకు తెలిపాడు. తన భార్య గంటల తరబడి అతనితో ఫోన్‌లో మాట్లాడేదని.. వివాహేతర సంబంధం ఉండడం వల్లే ఆమెను హత్య చేసినట్లు చెప్పాడు. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గచ్చిబౌలి యువతి మృతి కేసులో ట్విస్టు

**హైదరాబాద్ :** గచ్చిబౌలి స్టాఫ్‌నర్స్ మృతి కేసులో షాకింగ్ అప్‌డేట్స్ వెలుగు చూస్తున్నాయి. జడ్చర్ల నుంచి రెండ్రోజుల క్రితం యువతి హైదరాబాద్ వచ్చింది. ఓ ఆస్పత్రిలో స్టాఫ్‌నర్సుగా చేసిన మృతురాలు.. రెండు వారాల క్రితమే మానేసింది. హైదరాబాద్‌లో గణేశ్ వేడుకలను చూసేందుకు హైదరాబాద్ వచ్చినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. ఆదివారం కాల్ చేస్తే మంచిగానే మాట్లాడిందని.. రాత్రికి ఇలా ఉరేసుకుని చనిపోయిందని చెప్పడం షాక్‌కు గురిచేస్తోందంటున్నారు పేరెంట్స్. ఆమె ఒంటిపై గాయాలున్నాయని.. ఆమెను రేప్ చేసి, అనంతరం ఉరేసి చంపేశారని ఆరోపణలు చేస్తున్నారు.ఆదివారం రాత్రి స్నేహితులు మోనా, జీవన్ మరో అబ్బాయితో కలిసి యువతి హోటల్‌కు వెళ్లింది. అక్కడ పార్టీ జరిగినట్లు తెలుస్తోంది. హోటల్‌లో రెండు గదులు తీసుకున్నారు. ఆమె చనిపోయిన గదిలో బీరుబాటిల్స్ ఉన్నాయి. తాము నలుగురం కలిసి పార్టీ చేసుకున్నట్లు జీవన్, ఆమె తల్లిదండ్రులకు ఫోన్‌లో చెప్పాడు. మీ కూతురు ఉరేసుకుని చనిపోయిందని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు, హోటల్ దగ్గరకు వచ్చేసరికి డెడ్‌బాడీని అంబులెన్సులోకి ఎక్కించారు. గది నిండా రక్తం మరకలు కనిపిస్తున్నాయి. తమ కూతురు ఒంటిపై గాయాలున్నాయంటున్నారు పేరెంట్స్. తాము వచ్చే వరకు డెడ్‌బాడీని స్పాట్‌లోనే ఎందుకు ఉంచలేదని ప్రశ్నిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తర్వాత తామంతా హోటల్ నుంచి బయటకు వెళ్లామని? తనకు తలనొప్పిగా ఉందని తమతో రాలేదని యువతి ఫ్రెండ్స్ చెబుతున్నారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు తామంతా తిరిగి వచ్చామని.. రూమ్ లోపలి నుంచి గడియ వేసుకుని ఎంతకీ తీయలేదన్నారు. హోటల్ సిబ్బందికి చెప్పడంతో వారు మాస్టర్ కీతో తలుపు తీశారని.. అప్పుడు లోపల ఫ్యానుకు ఉరివేసుకుని కనిపించిదని యువతి ఫ్రెండ్స్ చెబుతున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాచీన ఆలయాల్లో
## మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు పూజలు

**మంథని :** మంథని పట్టణం లోని అతి ప్రాచీన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖ భారత మాజీ క్రికెటర్ వేంకటపతి రాజు దంపతులు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని హనుమాన్ , ఓంకారేశ్వర, బిక్షేశ్వర, మహాలక్ష్మి, గౌతమేశ్వర స్వామి ఆలయాల్లో ప్రముఖ భారత మాజీ క్రికెటర్ తెలుగు వాడైన వెంకటపతి రాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా వెంకటపతి రాజు మాట్లాడుతూ...మంథని కి ఎంతో గొప్ప చరిత్ర ఉందని, ఇక్కడ దేవాలయాలను దర్శించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. దేవుని నమ్ముకోవాలని పూజలు చేసుకోవాలని మనకి ఏది ఇష్టం ఉందో అది చేయాలన్నారు. తరాలు మారుతున్నాయని ఒకప్పటి ఉమ్మడి కుటుంబాలు ఎంతో బాగుండేవని కాలానికి అనుగుణంగా మనం కూడా కొంత మారాల్సి ఉంటుంది అన్నారు. లైఫ్ ఎంజాయ్ చేయాలన్నారు. ఒకప్పుడు టి20 మ్యాచ్ లు ఉండేవి కాదని టెస్ట్ మ్యాచ్ లు ,వన్డే లు మాత్రమే ఉండేవని, అప్పుడు మ్యాచ్లు తక్కువ ఉందని అందరూ మ్యాచ్ ల కోసం వేచి చూసే వారిని , చాలా దూరం నుంచి వచ్చి మ్యాచ్ ఎంజాయ్ చేసి రికార్డ్స్ ను పెట్టుకునే వారన్నారు.ప్రస్తుతం యంగ్ జనరేషన్ లో సోషల్ మీడియా లో అన్నీ దొరుకుతున్నాయి. టి20 మ్యాచ్ లు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. ఎప్పటికైనా టెస్ట్ క్రికెట్ టెస్ట్ క్రికెటే అని పేర్కొన్నారు. ఒకప్పుడు జాబ్ గురించి క్రికెట్ ఆడే వాళ్ళమని ప్రస్తుతం క్రికెట్ ఒక జాబ్ గా అయిందన్నారు. క్రికెట్ పెరగాలంటే చిన్న దేశాలు ఇంకా బాగా ఆడాలన్నారు. అనంతరం మంథని కి చెందిన అన్నదమ్ములైన ప్రముఖ స్పోర్ట్స్ కామెంటేటర్స్ మహావాది సుదీర్, మహావాది విజయ్ ల తల్లి గారు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని వెంకటపతి రాజు దంపతులు పరామర్శించారు.

## జమిలి ఎన్నికలు ఒక కుట్ర

**హైదరాబాద్ :** జమిలి ఎన్నికలను బిజెపి తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తోంది. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలను దెబ్బతీయడమే లక్ష్యంగా బిజెపి కసరత్తు చేస్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ అన్నారు. రాజ్యాంగబద్ధంగా చేయాల్సిన వాటిపై మాత్రం దృష్టి పెట్టడం లేదు. నియోజకవర్గాల పునర్విభజన, బీసీ కుల గణన, జనాభా లెక్కలు వంటి అంశాల జోలికి పోవడం లేదు.

# ఆఖరిరోజు క్యూ కట్టిన భక్తులు



ఖైరతాబాద్ బడా గణేష్ దర్మనానికి భక్తులు క్యూ కట్టారు. ఆఖరి రోజుకు తోడు ఆదివారం కావడంతో భక్తులు స్వామి దర్శనానికి భారీగా తరలివస్తున్నారు. ఖైరతాబాద్ గణేష్ వినాయకుడి నిమజ్జనం మంగళవారం అయినప్పటికీ.. రేపు నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేయాల్సి ఉండటంతో భక్తులను దర్శనానికి అనుమతించరు. ఈరోజు (ఆదివారం) మాత్రమే దర్శనానికి అవకాశం ఉండటంతో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఖైరతాబాద్‌కు తరలివస్తున్నారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తుండటంతో ఖైరతాబాద్ భక్త జనసంద్రంగా మారింది. మరోవైపు ఖైరతాబాద్ గణేష్ సన్నిదిలో శ్రీనివాస కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. బడా గణేష్ దర్మానానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఖైరతాబాద్, లక్డీకపూల్, మెట్రోస్టేషన్లు జనంతో కిటకిటలాడుతున్నాయి. ఖైరతాబాద్ రైల్వే ట్రాక్, ఐమాక్స్, లక్డీకపూల్ మార్గాల్లో గణేష్ దర్శనానికి భక్తులు వస్తున్నారు. అతిపెద్ద వినాయకుడు కావడంతో స్వామివారిని చూసేందుకు జనం ఆసక్తి చూపిస్తున్నారు. దాదాపు దర్శనానికి క్యూలైన్‌లో 30 నిమిషాల నుంచి గంట సమయం పడుతుంది.

**ఫోన్‌లలో ఫోటోలు**

ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. గంటకు సరాసరి మూడు నుంచి ఐదు వేల మంది దర్శనం చేసుకుంటున్నారు. ప్రధానంగా వినాయకుడిని దర్శనం చేసుకున్న తర్వాత స్వామివారిని ఫోన్లలో ఫోటోలు తీస్తుండటంతో క్యూలైన్‌లో భక్తుల దర్శనానికి ఆలస్యమవుతోంది. చిన్న పిల్లలతో దర్శనానికి వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలతో వచ్చిన భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు లేకపోవడంతో వాళ్లంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దర్శనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గణేష్ ఉత్సవ సమితి ఏర్పాట్లు చేసింది.

**నిమజ్జనం ఇలా..**

ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం సెప్టెంబర్ 17 మంగళవారం జరగనుంది. మధ్యాహ్నం 1.30 గంటలలోపు ఖైరతాబాద్ బడా గణేష్ నిమజ్జనం పూర్తవుతుందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ఉదయం 6.30 గంటల వరకు పూజలు ముగించుకుని, నిమజ్జనానికి తరలివెళ్లనున్నట్లు తెలిపారు. పోలీసులు, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో కలిసి పనిచేస్తూ ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనాన్ని సకాలంలో పూర్తయ్యేలా చూస్తామన్నారు.

# మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బీఆర్ఎస్వీ యత్నం




**హైదరాబాద్:** జీఓ నెం. 33ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలు కార్యకర్తలు మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి యత్నించారు. దీంతో బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం ప్రెసిడెంట్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సహా విద్యార్థి నేతలను తెలంగాణ భవన్ ముందు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. జీవో నెంబర్ 33ని వెంటనే రద్దు చేయాలన్నారు. తెలంగాణ స్థానిక విద్యార్థులకు మెడికల్ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్ర విద్యార్థులకు కన్వీనర్ కోటలో సీట్లు అమ్ముకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రానరసింహ ప్లాన్ చేస్తున్నారని, జీవో నెంబర్ 33 వల్ల తెలంగాణ స్థానిక విద్యార్థులకు నష్టం జరుగుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణలో పుట్టిన ప్రతి విద్యార్థి తెలంగాణ స్థానికుడేనని, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 33 పై సుప్రీంకోర్టులో వేసిన అప్పీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రవేట్ మెడికల్ కాలేజీలో డీమ్డ్ యూనివర్సిటీల ఏర్పాటు చేసుకుంటున్నారని, కన్వీనర్ కోటలో వందల సీట్లు తెలంగాణ విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో నీట్ కౌన్సిలింగ్ రెండవ దశకు చేరుకుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణలో ఇంతవరకు మెడికల్ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదని గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జీవో 33ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బీఆర్ఎస్వీ యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మినిస్టర్ క్వార్టర్స్ ముందు విద్యార్థులు బైఠాయించి నిరసన తెలిపారు. గణేశ్ నిమజ్జనాలు జరుగుతున్న వేళ ఆందోళనలు చేయవద్దని, ఇక్కడి నుంచి వెళ్లిపోమ్మని పోలీసులు నచ్చచెప్పారు. అయినా విద్యార్థులు వినకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన పోలీసులు వారిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

కాగా తెలంగాణలో 'నీట్' విద్యార్థులు తమ భవిష్యత్తు ఏమిటో తెలియక ఆగమాగం అవుతున్నారు. వైద్యారోగ్యశాఖకు కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదు. వారికి భరోసా కల్పిస్తూ కనీసం ఒక ప్రకటన కూడా చేయలేని దుస్థితిలో హెల్త్ యూనివర్సిటీ, వైద్యారోగ్యశాఖలు ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

# అరెకపూడి గాంధీ నివాసానికి భారీగా చేరుకున్న పోలీసులు



**హైదరాబాద్ :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నివాసం వద్ద ఆదివారం ఉదయం భారీగా పోలీసులు మోహరించారు. దాదాపు 200 మంది పోలీసులు ఆయన నివాసం వద్ద గస్తీ నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు భారీగా.. ఎమ్మెల్యే గాంధీ నివాసానికి తరలి వచ్చే అవకాశముందని ముందస్తు సమాచారం మేరకు పోలీస్ ఉన్నతాధికారులు ఈ చర్యలు చేపట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు కొనసాగుతున్నాయి. ఆ క్రమంలో శుక్రవారం కొండాపూర్‌లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసానికి ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కలిసి వెళ్లారు. ఆ సమయంలో కౌశిక్ రెడ్డి నివాసంలోని వెళ్లేందుకు ఎమ్మెల్యే గాంధీ అనుచరులు ప్రయత్నించారు. అ క్రమంలో వారి ప్రయత్నాలను పోలీసులు నిలువరించారు. దీంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ... కౌశిక్ రెడ్డి నివాసం కిటికి అద్దాలను ధ్వంసం చేశారు. అలాగే ఎమ్మెల్యే గాంధీ సైతం కౌశిక్ రెడ్డి నివాసంలోని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయన్ని సైతం పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం గాంధీతోపాటు అనుచరులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇటీవల పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరెకపూడి గాంధీ ఎంపికయ్యారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు కేటాయించాల్సిన ఆ పదవిని అరెకపూడి గాంధీకి ఎలా ఇస్తారంటూ బీఆర్ఎస్ నేతలు వరుసగా ప్రెస్ మీట్లు పెట్టి ప్రశ్నిస్తున్నారు. అలాంటి వేళ అరెకపూడి గాంధీపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పలు ఆరోపణలు గుప్పించారు. దీంతో ఈ ఇరువురు ఎమ్మెల్యేల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు చేసుకున్నారు. ఇక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించకుంటే కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటుందంటూ కౌశిక్ రెడ్డి.. తన ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ప్రస్తావించారు. అందుకు కౌశిక్ రెడ్డిని హుజూరాబాద్ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని చెప్పారు. అదీకాక పాడి కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత.. ఆ పార్టీ ప్రతిపక్షానికే పరిమితమైందని గుర్తు చేశారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యలో స్థానికత నిర్ణయించటానికి జీవో నంబర్ 33ని ఉప సంహరించి, కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చెస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ నుంచి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బయలుదేరారు. వారిని పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. అంతకు ముందు తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్ట డికి సిద్ధమైన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదంచోటు చేసుకుంది .

## నా కొడుక్కి డెంగ్యూ.. కార్యదర్శే బాధ్యుడు.. కలెక్టర్‌కు ఓ తండ్రి ఫిర్యాదు

**గతంలో డెంగ్యూతో కూతురిని కోల్పోయా..**

**పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**



'నా కుమారుడికి డెంగ్యూ సోకింది. పంచాయతీ కార్యదర్శి మురుగు కాలువలు శుభ్రం చేయించకపోవడంతో దోమలు విజృంభించి రోగాలు సోకుతున్నాయి. మరొకరు డెంగ్యూ బారిన పడకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టి సదరు కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి' అని ఆదిలాబాద్ జిల్లాలో ఓ బాధితుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా.. తాంసి మండలం బండల్‌నాగాపూర్‌లోని తన ఇంటి పరిసరాల్లో 9 నెలలుగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదని పోతెమ్ నవీన్ తెలిపాడు. ఇదే విషయాన్ని జూలై 7న కార్యదర్శి హమీద్ దృష్టికి తీసుకెళ్లితే.. మురుగు కాల్వలు ఆన్‌లైన్ కాలేదని సమాధానం ఇచ్చాడని, ఫలితంగా ఈ నెల 9న తన కొడుకు వృషీన్ డెంగ్యూ బారిన పడినట్టు పేర్కొన్నాడు. చికిత్సకు రూ.57 వేలు ఖర్చు అయిందని తెలిపాడు. గతంలో తన కూతురు వైశాలి (7) కూడా డెంగ్యూతోనే మృతి చెందిందని వాపోయాడు. తన కొడుకు డెంగ్యూ బారిన పడటానికి కారణమైన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశాడు.

## జిట్టా బాలకృష్ణారెడ్డికి నివాళులు అర్పించిన కేటీఆర్



**యాదాద్రి భువనగిరి :** తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులు అర్పించారు. జిట్టా దశదినకర్మ, సంతాప సభకు హాజరైన కేటీఆర్ జిట్టా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, యువజన సంఘాల నాయకులు ఉన్నారు. కాగా, బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొంతూ ఇటీవలే తుదిశ్వాస విడిచారు.

## నాగం జనార్దన్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగం జనార్దన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ఆర్ పరామర్శించారు. కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడిన ఆయన చికిత్స అనంతరం కోలుకున్నారు. విషయం తెలుసుకున్న కేటీఆర్ గచ్చిబౌలిలోని నాగం జనార్ధన్ రెడ్డి నివాసానికి చేరుకొని నాగంను పరామర్శించి, ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. కేటీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## ట్యాంక్‌బండ్ వద్ద ఉద్రిక్తత.. ఆ ఫ్లెక్సీలు, బారికేడ్లను తొలిగిన గణేశ్ ఉత్సవ సమితి



హైదరాబాద్: వినాయక నిమజ్జన వేల ట్యాంక్‌బండ్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ట్యాంక్‌బండ్‌పై గణేష్ నిమజ్జనం లేదంటూ పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, భారీకేడ్లను భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నేతలు తొలగించారు. జాలీలను తొలగించి వినాయకుని నిమజ్జనం చేశారు. అనేక ఏండ్లుగా ట్యాంక్‌బండ్‌పై వినాయక నిమజ్జనం జరుగుతుందని.. ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకువచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని ఉత్సవ సమితి నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. 2022, 2023లో కూడా ఇలాగే చేశారని, చివరకు ట్యాంక్‌బండ్‌లోనే గణేష్ నిమజ్జనాలు జరిగాయని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే ట్యాంక్ బండ్‌పై వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే హైదరాబాద్ వ్యాప్తంగా సోమవారం ఆందోళనలు చేస్తామన్నారు. 'ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వం వెంటనే గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయాలి. లేని పక్షంలో ఈ రోజు అన్ని వినాయక మండపాల నిర్వాహకులకు సమాచారం తెలియజేసి రేపు నగరా వ్యాప్తంగా ఆందోళన చేసి నగరాన్ని స్తంభింప చేస్తాం. ఎక్కడికక్కడ మండపాల్లో వినాయకులను అదే విధంగా ఉంచుతాం' అని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

## అతి తెలివి మంత్రి గారు.. సిగ్గులేకుండా ఇంత నీతిమాలిన రాజకీయం ఎందుకు?.. శ్రీధర్ బాబుపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గొడవ పడితే కాంగ్రెస్‌కు ఏం సంబంధమన్న మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) ఫైర్ అయ్యారు. సిగ్గులేకుండా నీతిమాలిన రాజయం ఎందుకు చేస్తున్నారనంటూ ప్రశ్నించారు. మీ చిట్టినాయుడు కూడా ఇంకా టీడీపీలోనే ఉన్నాడా అని నిలదీశారు. అతి తెలివి మంత్రి గారంటూ ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. అసలు చేర్చుకోవడం ఎందుకు, ఆ తర్వాత పదవులు పోతాయన్న భయంతో ఈ నాటకాలు ఎందుకని ప్రశ్నించారు. మీరు ప్రలోభపెట్టి చేర్చుకున్న వాళ్లను మా వాళ్లని చెప్పుకోలేని మీ బాధను చూస్తే జాలి కలుగుతోందని చెప్పారు. మీ అతితెలివితో హైకోర్టును మోసం చేద్దాం అనుకుంటున్నారు. కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వెల్లడించారు.

'అతి తెలివి మంత్రి గారు.

మీ లాజిక్ ప్రకారం మీ చిట్టినాయుడు కూడా ఇంకా టీడీపీ లోనే ఉన్నాడా లేక కాంగ్రెస్ లో ఉన్నాడా ? సరే మీ మాటే నిజం అనుకుందాం ఒక్క నిమిషం కోసంబీ

మరి మా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టు తిరిగి వారికీ కాంగ్రెస్ కండువాలు కప్పిన సన్నాసి ఎవడు? సిగ్గులేకుండా ఇంత నీతిమాలిన రాజకీయం ఎందుకు ? అసలు చేర్చుకోవడం ఎందుకు, ఆ తర్వాత పదవులు పోతాయి అన్న భయంతో ఈ నాటకాలు ఎందుకు ? మీరు ప్రలోభపెట్టి చేర్చుకున్న వాళ్ళను మా వాళ్ళు అని చెప్పుకోలేని మీ బాధను చూస్తే జాలి కలుగుతోంది. మీరు మీ అతితెలివితో హైకోర్టు ను మోసం చేద్దాం అనుకుంటున్నారు కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# స్పెషల్ స్టోరీ

## తృప్తి

**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ :**



ఇప్పుడు పిల్లలు ఉద్యోగరీత్యా వేరే చోట వుండడం వల్ల, ఈయనగారు రిటైర్ అవడం వల్ల కొంత వూపిరి తీసుకో గలుగుతున్నాను. ఇప్పుడు కూడా నన్ను సుఖపడనీయక ఏవేవో పిండివంటలు చేయమని కోరుతున్నారు. నాకేమో నడుము నొప్పి కూడా వచ్చింది. పనిమనిషి వున్నా కూడా ఇల్లు చక్కదిద్దుకోలేకపోతున్నాను.
ఇలాంటప్పుడు ఎవరైనా 'నా వారు' అనే వారు పక్కన సాయంగా వుంటే బాగుంటుంది అని అనిపిస్తోంది. ఒక నెల రోజులు మా ఇంటికి వచ్చి నాకు సాయంగా ఉండకూడదూ" అని అర్థించింది.
నా మీద అంత అభాండం వేసేసరికి నేను ఖంగుతిన్నాను.
"నేనెప్పుడు నిన్ను అది చెయ్యమని, ఇది చెయ్యమని వేధించాను?" అని ఆశ్చర్యంతో ప్రశ్నించాను.
"చూసావా అత్తయ్యా! ఇంటి విషయాలు బయటకు చెబితే ఈయనగారికి నచ్చదు." అని టపీమని జవాబిచ్చింది నా శ్రీమతి.
మా ఆవిడ సమయస్ఫూర్తి కి మరొక్కసారి ఆశ్చర్యపోయే పరిస్థితి వచ్చింది.
"పోనీ ఒక వంట మనిషిని పెట్టుకోలేకపోయావా?" ప్రశ్నించింది ఆవిడ.

మిగిలిన ది రేపటి వార్తలో...

# ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై కఠిన చర్యలు

## ఇంటి స్థలం కానీ వ్యవసాయ స్థలం కొనుక్కోవాలనుకునే ప్రజలు సరియైన ధ్రువపత్రాలను చూడాలి: జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ జిల్లా సెప్టెంబర్ :**మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం నాడు జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టు పక్కల ఉన్న భూములకు భారీగా డిమాండ్ ఏర్పడింది. శివారులో భూమి కొనుగోలు చేయాలని చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారని ఇంటి స్థలం కానీ వ్యవసాయ స్థలం కొనుక్కోవాలనుకునే సామాన్యుల అమాయకత్వమే వ్యాపారస్తుల ఆదాయవనరు గా మారుతోందని ఎవరైనా ఇంటి స్థలం కానీ వ్యవసాయ స్థలం కొనుక్కోవాలనుకునే ప్రజలు తగు జాగ్రత్తలు, స్థలానికి సంబందించిన సరియైన దృవ పత్రాలు ఉన్నాయా లేవా అని సారి చూసుకోవాలని వారు అన్నారు.అట్టి స్థలం సరియైన దేనా లేక రియల్ ఎస్టేట్ చేసే మోసగాళ్ల పనా అని ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసుకోవాలని డబ్బులు ఎవరికి ఊరికే రావని తాము ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులను తమ పిల్లల భవిష్యత్తు కోసం స్థిరాస్తులపై పెట్టుబడిగా పెడతారని అలాంటి వారి అమాయకత్వా న్ని ఆసరాగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ పేరిట మోసాలకు పాల్పడుతున్నా రని పేద మధ్యతరగతి వర్గాలు కొనుగోలు చేసి ఇబ్బందుల పాలు అవుతున్నారని మరియు ఆర్థికంగా నష్టపోతున్నారని ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మా దృష్టికి వచ్చింది.వాటిని అరికట్టేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం అని ఆదేవిదంగా రియల్ ఎస్టేట్ ఆగడాల



వలన ఎంతోమంది బాధితులు అయిన కేసుల్లో భరోసా కల్పించడానికి పెద్ద శంకరంపేట పోలీసులు రియల్ ఎస్టేట్ మాఫియా నిందితులను అరెస్ట్ చేసి మెదక్ జిల్లా కోర్టు ముందు హాజరుపరచడం జరిగినదని హైదరాబాదు నుండి పెద్ద శంకరంపేట మండల పరిధిలో భూములు కొనడానికని వచ్చిన వాళ్లను ఇక్కడి రియల్ ఎస్టేట్ వ్యాపారులు మధ్యవర్తులుగా ఉండి రోడ్డు సైడు మెయిన్ బిట్ అమ్మడానికి ఉందని ఫేస్ బుక్ లో ఫోటోతో ఫోన్ నెంబర్ తో పోస్ట్ చేసి వాటిని చూసి నిజమని నమ్మిన వారు సంప్రదించగా వారికి మెయిన్ రోడ్డు బిట్టు చూయించి ఎక్కువ డబ్బులు తీసుకొని మోసం చేసి రోడ్డు నుంచి దూరంగా ఉన్న వ్యవసాయాని కి పనికి రాని నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లోని భూమిని రిజిస్ట్రేషన్ చేసి మోసం చేస్తున్నారాన్నారు.హైదరాబాద్ లోని కూకట్ పల్లికి చెందిన ఆడం జ్యోతి ఫేస్ బుక్ లో వారు చేసిన పోస్టుకు స్పందించి పెద్ద శంకరంపేటలో ని పుతులూరు గ్రామ శివారులోని రోడ్డు సైడు బిట్టు అమ్మడానికి ఉన్నదని దాన్ని 31 లక్షల 40 వేల రూపాయల కు మాట్లాడుకుని పెద్ద శంకరంపేట తహాసిల్దార్ ఆఫీస్ లో డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ అయిన తర్వాత భూమి దగ్గరికి వెళ్లి చూసే సరికి మోసపోయిన విషయం తెలిసినది అందులో పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ లో ఏడుగురిపై ఫిర్యాదు ఇవ్వగా ఇట్టి ఫిర్యాదును పరిశీలించిన సిబ్బంది క్రైమ్ నంబర్ 133/2024 యు/ఎస్ 120 %దీ%, 406, 420, 417, 506 ఆర్/డబ్లు 34 ఐ.పి.సి. సెక్షన్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను మెదక్ జిల్లా కోర్టు ముందు హాజరుపరచగా మెదక్ జడ్జి న్యాయస్థానం వారికి 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విదించినారు అని తెలిపినారు.

**నిందితుల వివరాలు**

1 1 చవాన్ సాగర్ తండ్రి దేవిదాస్,వయస్సు 27 సంవత్సరాలు,కులం ఎస్టి లంబాడా, వృత్తి వ్యాపారం, గ్రామం ముకుంద నాయక్ తండా కంగ్టి మండలం, సంగారెడ్డి జిల్లా

2. జంగం శ్రీనివాస్ ఏ జంగం శ్రీను తండ్రి నాగయ్య, వయస్సు 52 సంవత్సరాలు, కులం: పద్మశాలి,వృత్తి వ్యాపారం,గ్రామం పెద్ద శంకరంపేట మండలం,మిగతా వారు పరారీలో ఉన్నారని వారిని కూడా పట్టుకుని కోర్టు ముందు హాజరు పరుస్తామని అన్నారు.

# తెలంగాణ నూతన పి. సి . సి గా నియమితమైన బొమ్మ మహేష్ కుమార్ ను కలసి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ :** తెలంగాణ రాష్ట్ర నూతన పి.సి.సి అధ్యక్షులుగా నియమితులైన శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదర్ గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గౌని నర్సింహ్మా గౌడ్ ,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్, సామాజిక వేత్త శ్రీ సుర్వి శ్రీనివాస్ గౌడ్,ప్రముఖ సంఘ సేవకులు నాతి రాజేందర్ గౌడ్,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల దామోదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# వనస్థలిపురం వైదేహి నగర్ లో గణేష్ కి పూజలు నిర్వహించిన మహిళలు



**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ :** వనస్థలిపురంలోని వైదేవి నగర్ లో మహిళలంతా ఒకే రకమైన దుస్తులు ధరించి గణనాధునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి. శంకర్, భాగ్యమ్మ అలివేలు స్వాతి స్వప్న తులసి కవిత శ్రీదేవి రాజేశ్వరి విజయ సమత మణెమ్మ సుజాత పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యలో స్థానికత నిర్ణయించటానికి జీవో నంబర్ 33ని ఉప సం హరించి, కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చెస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ నుంచి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బయలుదేరారు. వారిని పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. అంతకు ముందు తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్ట డికి సిద్ధమైన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదంచోటు చేసుకుంది .

# బిఆర్ఎస్ పార్టీ 4 లక్షల ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ జిలా సెప్టెంబర్ :** మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్. నాయకులు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ అన్న మార్గం సిద్దిరాములు,అలాగే హవెలిఘనపూర్ మండలం షమ్నాపూర్ గ్రామానికి చెందిన సిద్దిరాములు ఇటీవల ప్రమాదవశాత్తు పిడుగు పడి రెండు గ్రామాల వారు చనిపోయారు.ఈ ఇద్దరు బి ఆర్ ఎస్ పార్టీ మెంబర్ షిప్ ఇన్సూరెన్స్ చేశారు,నామిని అయిన సిద్దిరాములు భార్య మార్గం రాధమ్మ,చెట్ట బోయిన సిద్దిరాములు భార్య బాలమణి ఈ ఇద్దరికీ 2 లక్షల చొప్పున రూ. 4,00,000/- బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వారి ఇంటికి వెళ్లి ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండ%శీ%త భరోసా ఇస్తుందని ఆమె అన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్



పార్టీ అని అన్నారు.ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా మన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు,మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి,హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్.



శ్రీనివాస్ రెడ్డి,షమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం, నాయకులు కిషన్ గౌడ్,ఎలక్షన్ రెడ్డి,నవీన్,రాములు, జహంగీర్,రాంరెడ్డి,రవీందర్ రెడ్డి,రవి,దుర్గయ్య,కిష్టయ్య గౌడ్,సిద్దయ్య,వినయ్ తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎ ఉపాధ్యాయులకు సన్మానం

**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ :** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ జిల్లా గవర్నర్ లయన్ డి. కోటేశ్వర్‌రావు, విశిష్ట అతిదిగా రిటైర్డ్ తెలుగు విభాగాదిపతి ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, గౌరవ అతిథి గా ఎఫ్.వి.డి.జి లయన్ జి. మహేందర్ రెడ్డి,అధ్యక్షత వహించిన అధికారి లయన్ జి. పాండయ్య, ఛైర్ పర్సన్ ఆనంద్ చెకిల, జోన్ చైర్ పర్సన్ వల్లెం భరత్ రాజ్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గంగోత్రి అధ్యక్షురాలు లయన్ స్వప్న వల్లేం పాల్గొన్నారు.ఈ సందర్భంగా లయన్ స్వప్న మాట్లాడుతు ఎంతో మంది విద్యార్థుల కెరీర్ కు బంగారు బాట నేసిన ఫిజిక్స్ లెక్చరర్లు సి. వి శేషాద్రి నాథ్ మరియు




శ్రీమతి బి. దాక్షాయణి ని ఎంతో ఆనందంగా సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక....



**కొమరాడ మండలం,పార్వతీపురం మన్యం జిల్లా, సెప్టెంబర్:**మండలం లో కోటిపాం జెడ్.పి.హెచ్ స్కూల్ పూర్వ విద్యార్థులు గెట్ టూ గెథెర్ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు, మేళ తాళాలు తో విశ్రాంత ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని సన్మానించి ఉపాధ్యాయుల ఆశీర్వదాలు పొందారు, ఇ కార్యక్రమం లో సుమారుగా చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన 2002 బ్యాచ్ కు చెందిన వీరు చాలవరకు అందరు బాగా సెటిల్ అయినవారు ఉండడం విశేషం, కొన్ని గంటలు ఆపాత మధుర క్షణాలు తలుచుకొంటూ ఎంతో ఆనందంగా గడిపారు, ఇ కార్యక్రమం లో విశ్రాంత ఉపాధ్యాలతో పాటు ప్రస్తుత స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు,

# ఈశ్వరయ్య ఎంక్లేవ్ లో సూర్య నాగేశ్వరరావు శాస్త్రి ఆధ్వర్యంలో మహా గణపతి హెూమం నిర్వహించిన కాలనీవాసులు

## హాజరైన కౌన్సిలర్ ముప్పు శ్రీలత రామారావు.

**సెప్టెంబర్.మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా:** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ఈశ్వరయ్య ఎంక్లేవ్ లో కాలనీ వాసి శాస్త్రి మాట్లాడుతూ వినాయక చవితి ఐక్యతకు ప్రతిక వినాయక చవితి పండుగ దేశభక్తికి ఐక్యతకు ప్రతీకగా ప్రజలందరినీ మమేకం చేయడానికి వారి మధ్య ఉన్న కులతత్వ అంతరాలను తగ్గించడానికి ఈ వినాయక నవరాత్రులు జరుపుకోవాలని మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో ఈశ్వరయ్య ఎంక్లేవ్ చెందిన సూర్య నాగేశ్వరరావు శాస్త్రి అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ ముప్పు శ్రీలత రామారావు మాట్లాడుతూ



వేల(25000) లడ్డు కైలాసం చేసుకున్న మంగ యాకయ్య కు గణపతి కృప కటాక్షాలు ఈశ్వరయ్య ఇంక్లైన్ మరియు దమ్మాయిగూడ ప్రజల మీద కురవాలని స్వామివారిని కోరారు...

# శ్రీనగర్ కాలనీలో అన్నప్రసాద వితరణ

**చౌటుప్పల్, సెప్టెంబర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆది వారం రాత్రి అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమనికి ఎలమోని ఆగయ్య జయమ్మ దంపతులు, వారి కుమారులు అన్నప్రసాద వితరణ కార్యక్రమంను ప్రారంభించారు. కాలనీ వాసులు, భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బి .ఎన్. రెడ్డి డివిజన్ పరిధిలో కాలనీలలో ని గణేష్ లను దర్శించుకున్న బి. ఎన్ రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**రంగారెడ్డి జిల్లా , సెప్టెంబర్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, మెడికల్ అండ్ హెల్త్ కాలనీ, గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీ, బృందావనం మెడోస్, అనంత వేణి నగర్, శ్రీ సిద్ధి వినాయక హిల్స్ కాలనీ, వీరాంజనేయ కాలనీ, శాతవాహన నగర్,ఎస్.కె.డి నగర్, చత్రపతి శివాజీ యూత్ నెలకొల్పిన బొజ్జ గణపయ్య విగ్రహాలను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం వినాయకుల మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు జగన్మోహన్ రావు, లక్ష్మీపతి, శశికాంత్, సుబ్బారావు, తిరుమలేశా,



బాల నరసింహ, సుధాకర్ రెడ్డి, కోటి రెడ్డి, మరియు పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్ ,సంజీవ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రెండ్రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

**న్యూఢిల్లీ :** లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో అరెస్టై జైలు నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్.. తాజాగా సంచలన ప్రకటన చేశారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. ఆరు నెలల తర్వాత జైలు నుంచి బయటుకు వచ్చిన కేజ్రీవాల్.. ఇవాళ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన కీలక ప్రకటన చేశారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. 'రెండు రోజుల తర్వాత నేను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తాను. ప్రజలు తీర్పు చెప్పే వరకు ఆ కుర్చీలో కూర్చోను. ఢిల్లీలో ఎన్నికలకు నెలరోజుల సమయం ఉంది. న్యాయస్థానం నుంచి నాకు న్యాయం జరిగింది. ఇప్పుడు ప్రజాకోర్టు నుంచి న్యాయం కావాలి. ప్రజల ఆజ్ఞ మేరకే నేను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటాను' అని కేజ్రీవాల్ అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించాలనే ఇన్నాళ్లూ రాజీనామా చేయలేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మహారాష్ట్రతో పాటు ఢిల్లీకి కూడా ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయి దాదాపు ఆరు నెలల పాటు జైలులో ఉన్న ఆయన తాజాగా బెయిలుపై బయటకు వచ్చారు. ఈ ఉదయం ఆయన తొలిసారి పార్టీ




కొత్త హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

అయితే, ఈ వ్యాఖ్యల పట్ల పార్టీలో అంతర్గతంగా చర్చ బయలుదేరడంతో ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా కేజ్రీవాలే ఉండాలని పార్టీలో ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. అయితే, కేజ్రీవాల్ వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏమిటంటే... నవంబరులో ఎన్నికలకు వెళ్లి సత్తా నిరూపించుకోవాలని ఆయన భావిస్తున్నారని భరద్వాజ్ వివరించారు. ప్రజలు కేజ్రీవాల్ నిజాయతీపరుడు అని గుర్తిస్తే ఆప్ ఎన్నికల్లో గెలుస్తుందని, కేజ్రీవాల్ మరోసారి సీఎం అవుతారని స్పష్టం చేశారు.

అంతకుముందు కేజ్రీవాల్ కార్యకర్తల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ప్రజల్లోకి వెళ్లి ఓటు వేయమని అడుగుతాను. నేను నిజాయతీపరుడిని అనుకుంటే ప్రజల నాకు ఓటేస్తారు. అప్పుడు నేను సీఎం సీటులో కూర్చుంటా. లేదంటే లేదు" అని కార్యకర్తలతో జరిగిన సమావేశంలో కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మరో రెండ్రోజుల్లో సీఎం పదవికి తాను రాజీనామా చేస్తానని, తర్వాత పార్టీ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తుందని, ఆ తర్వాత సీఎం పేరును నిర్ణయిస్తుందని కేజ్రీవాల్ వివరించారు.

**నెక్స్ట్ సీఎం ఎవరు?**

తన ప్రకటన మేరకు అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేస్తే.. తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. తన తరువాత పార్టీలో ముఖ్యనాయకుడు సభ్యుడు ముఖ్యమంత్రి అవుతారని కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రజల మధ్యకు వెళ్లి సపోర్ట్ కోరతానని కేజ్రీవాల్ చెప్పారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరగాల్సి ఉంటుంది. అయితే, నవంబర్‌లో జరగనున్న మహారాష్ట్ర ఎన్నికలతో పాటే ఢిల్లీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు.

# ఇప్పుడు దేశ ప్రాధాన్యతలు మారాతాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ ఒకేసారి 6 వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. మోదీ నేడు ఝార?ండ్ లోని టాటా నగర్ జంక్షన్ రైల్వే స్టేషన్ టాటానగర్-పాట్నా వందేభారత్ రైలును ప్రారంభించారు. అదే సమయంలో మరో ఐదు రైళ్లను కూడా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మిగతా ఐదు రైళ్లు... భాగల్ పూర్-దుమ్కా-హౌరా... బ్రహ్మపూర్-టాటానగర్... గయ-హౌరా... దేవగఢ్-వారణాసి... రూర్కేలా-హౌరా మార్గాల్లో నడుస్తాయి. తన పర్యటన సందర్భంగా మోదీ టాటా నగర్ రైల్వే స్టేషన్ వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.660 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. మోదీ టాటా నగర్ లో భారీ రోడ్ షోలో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ, భారీ వర్షం కారణంగా ఆ రోడ్ షో రద్దయింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం జార్ఖండ్ లో 6 కొత్త వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ప్రధాని మోదీ జంషెడ్‌పూర్ పర్యటన రద్దు చేయబడింది. దీని తరువాత ప్రధాని రాంచీ విమానాశ్రయం నుంచి ఆన్‌లైన్‌లో వివిధ పథకాలను ప్రారంభించారు. భారీ వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కారణంగా రోడ్ షో కూడా రద్దయింది. జార?ండ్‌ను వేగంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. ఈ క్రమంలో కొత్త వందేభారత్ రైళ్ల సంఖ్య 54 నుంచి 60కి పెరుగుతుందని రైల్వే మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

**21,000 కోట్లతో**

దీంతోపాటు మోదీ రూ.21 వేల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. జార్ఖండ్ లో ప్రధాని పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాని మోదీ దాదాపు ఆరు గంటల పాటు జార?ండ్‌లో ఉంటారు. ప్రధాని మోదీ భద్రత కోసం 3,000 మందికి పైగా పోలీసులు, సైనికులను మోహరించారు. ప్రధాని మోదీ ఫ్లాగ్ ఆఫ్ చేసిన వందే భారత్



రైళ్లు బెర్హంపూర్-టాటా, రూర్కెలా-హౌరా, డియోఘర్-బనారస్, హౌరా-గయా, హౌరా-భాగల్పూర్ మధ్య నడుస్తాయి. ఈ కొత్త వందే భారత్ రైళ్లు యాత్రికులు దేవఘర్‌లోని బైద్యనాథ్ ధామ్, వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయం, కాళీఘాట్, కోల్‌కతాలోని బేలూర్ మఠం వంటి మతపరమైన ప్రదేశాలకు త్వరగా చేరుకోవడానికి సహాయపడతాయి.

**టూరిజం**


ఇప్పుడు దేశ ప్రాధాన్యతలు మారాతాయని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. తూర్పు భారతదేశం కోసం రైల్వే ప్రాజెక్టులు ప్రారంభించబడుతున్నాయి. ఇది ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థకు ఊతాన్ని ఇస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ప్రజలు సాధికారత సాధిస్తారని పేర్కొన్నారు. వందేభారత్ వంటి ఆధునిక రైళ్లను నడపడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మోదీ వెల్లడించారు. వారణాసి, డియోఘర్‌లను వందే భారత్ రైలు ద్వారా అనుసంధానించిన తర్వాత, బాబా బైద్యనాథ్‌ను చూడటానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇది జార?ండ్‌లో పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందన్నారు. జంషెడ్‌పూర్ ఇప్పటికే పారిశ్రామిక నగరం. ఇక్కడ అనేక పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**మరోవైపు**

జార?ండ్‌కు వెళ్లే ముందు ప్రధాని మోదీ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. జార?ండ్ వేగవంతమైన అభివృద్ధి కోసం తాము కృతనిశ్చయంతో ఉన్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నేడు ఉదయం 10 గంటలకు టాటానగర్‌లో ఆరు 'వందే భారత్'లకు జెండా ఊపి, పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. టాటానగర్‌లో రూ.660 కోట్లకు పైగా విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రధాని జాతికి అంకితం చేశారు. దీంతోపాటు 20,000 మంది ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీన్ లబ్ధిదారులకు మంజూరు లేఖలను పంపిణీ చేశారు.

# ముస్లింలను విడగొట్టేందుకే ఇంజనీర్ రషీద్ విడుదల

**శ్రీనగర్ :** బారాముల్లా ఎంపీ ఇంజనీర్ రషీద్ జైలు నుంచి విడుదల కావడంతో మోదీ ప్రభుత్వంపై నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ముస్లింలను విడుగొట్టేందుకే అసెంబ్లీ ఎన్నికల ముందు ఇంజనీర్ రషీద్‌ను జైలు నుంచి విడుదల చేశారని ఆరోపించారు. ఒకప్పుడు పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినదించిన వారే.. ప్రస్తుతం ఆ పార్టీతో జత కట్టారని మండిపడ్డారు. గతంలో అంటే 1987లో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలను ఈ సందర్భంగా మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా గుర్తు చేశారు. ఆ సమయంలో పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినదించిన వారితోనే నేడు కలిశారంటూ బీజేపీపై ఆయన నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీతో జత కట్టిన నేషనల్ కాన్ఫరెన్స్ రేపు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే.. కాశ్మీర్ లోయలో ఉగ్రవాదం మళ్లీ పేట్రేగిపోతుందంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై సైతం ఆయన స్పందించారు. 2019లో ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ అయిదేళ్లలో రాష్ట్రంలో ఉగ్రవాద



కార్యకలాపాలు ఇంకా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఉగ్రవాదుల చేతికి ఆయుధాలు ఎలా వస్తున్నాయని మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా సందేహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇంజనీర్ రషీద్ జైలు నుంచి విడుదలవుతున్నారంటే.. అతడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు చెందిన వ్యక్తి అని ఆయన స్పష్టం చేశారు. శనివారం జమ్మూ కశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలపై ఆయన విమర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీల పాలనలో జమ్మూ కశ్మీర్ రాష్ట్రం తీవ్రంగా నష్టం పోయిందంటూ ప్రధాని మోదీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదులకు నిధులు అందిస్తున్నారనే ఆరోపణలపై ఇంజనీర్ రషీద్‌ను గతంలో ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. నాటి నుంచి ఆయన ఢిల్లీలోని తీహాడ్ జైల్లో ఉన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బారాముల్లా లోక్‌సభ స్థానం నుంచి ఆయన ఎన్నికల బరిలో దిగారు. ఆయన ప్రత్యర్థి, నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లాపై ఇంజనీర్ రషీద్ భారీ అధిక్యంతో గెలుపొందిన విషయం విధితమే. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. తీహాడ్ జైలు నుంచి బెయిల్‌పై ఇంజనీర్ రషీద్ ఇటీవలే విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, పీడీపీ, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 5వ తేదీన మూడు దశల్లో జరగనున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడనున్నాయి.

# కుప్ప కూలిన మూడంతస్తుల భవనం.. 10 మంది సజీవ సమాధి

**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో మూడంతస్తుల భవనం కుప్పకూలింది. దీంతో 9 మంది సజీవ సమాధి అయ్యారు. మీరట్‌లోని జాకీర్ కాలనీలో భవనం కూలిపోయింది. ఇప్పటివరకు 9 మంది చనిపోగా, మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వర్షం కురుస్తున్నప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు శిథిలాలను తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యాయి. శిథిలాల కింద 14 మంది చిక్కుకుపోయారని జిల్లా కలెక్టర్ దీపక్ మీనా వెల్లడించారు. వారిలో ఎనిమిది మందిని రక్షించామన్నారు. మిగిలినవారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ ఘటన శనివారం సాయంత్రం జరిగిందని తెలిపారు. కాగా, ప్రమాద ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

స్థానిక జాకీర్ కాలనీలో ఉన్న ఈ భవనం 50 ఏళ్ల నాటిది. శిథిల పరిస్థితుల్లో ఉన్న భవనం గత సాయంత్రం ఒక్కసారిగా కుప్పకూలింది. భవనం కింద ఓ డైరీ ఫామ్ నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఒక కుటుంబం మొత్తం సమాధి అయిపోయింది. కొన్ని పశువులు మృత్యువాత పడ్డాయి.

సమాచారం అందుకున్న వెంటనే జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాలు, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఒక పక్క వర్షం పడుతుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. స్థానిక వలంటీర్లు కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. అర్ధరాత్రి 2 గంటల వరకు శిథిలాలు తొలగించగా, ఈ ఉదయం మళ్లీ ప్రారంభమయ్యాయి. కూలిన భవనం ఇరుకు ప్రదేశంలో ఉండడంతో బుల్డోజర్లు అక్కడి వెళ్లలేకపోతున్నాయని పోలీసులు తెలిపారు.

తీవ్రంగా గాయపడిన ఐదుగురిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించామని, వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతులను ఒకే కుటుంబానికి చెందిన నఫీసా



(63), ఫర్హానా (20), అలీసా (18), సాజిద్ (40), సానియా (15), సాఖిబ్ (11), సిమ్రన్ (15 నెలలు), ఆలియా (6), రిజా (7), రిమ్సా (5 నెలలు) గా గుర్తించారు. భవనం కూలిన ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మేం అధికారంలోకి రాగానే మద్య నిషేధాన్ని ఎత్తేస్తాం : ప్రశాంత్ కిషోర్

బీహార్‌లో తమ పార్టీ అధికారంలోకి రాగానే మద్య నిషేధాన్ని రద్దు చేస్తామని జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ హామీ ఇచ్చారు. అక్టోబర్ 2న తమ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లను వివరిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. పీకే మీడియాతో మాట్లాడుతూ.. జన్ సురాజ్ ప్రభుత్వం ఏర్పడితే అధికారంలోకి వచ్చిన గంటలోపే బీహార్‌లో ఉన్న మద్యపాన నిషేధాన్ని ఎత్తేస్తామని వ్యాఖ్యానించారు. అందుకోసం తాము రెండు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని చెప్పారు. రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజస్వి యాదవ్ రాష్ట్రంలో చేపట్టిన యాత్రపై పీకే మాట్లాడుతూ.. ఆయన కనీసం ఇప్పటికైనా ఇంటి నుంచి బయటకువచ్చి ప్రజల మధ్యకు వెళ్లడం మంచి పరిణామమే అన్నారు. తేజస్వి యాదవ్, సీఎం నితీశ్ కుమార్ వల్ల రాష్ట్రానికి నష్టం తప్ప ప్రయోజనం ఏమీ లేదని వ్యాఖ్యానించారు. బీహార్ ప్రజలు 30 ఏళ్లుగా వారిని భరిస్తున్నారని అన్నారు. ఇకనైనా వారు బీహార్‌ను విడిచిపెట్టాలని సూచించారు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. బీహార్‌లో 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం ఉన్నప్పటికీ అభివృద్ధి సూచీల్లో వెనుకబడి ఉందని తేజస్వీ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఆయన రాజకీయ నాయకుడు కావడానికి ఏకైక కారణం మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు కావడమే అని ఎద్దేవా చేశారు. కాగా బీహార్‌లో 2016 ఏప్రిల్ నుంచి మద్య నిషేధం అమల్లో ఉన్నది.



## అరవింద్ కేజ్రీవాల్ అగ్నిపరీక్ష ఢిల్లీ సీఎం రాజీనామాపై రాఘవ్ చద్దా




ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్ట్ అయి బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. ఆరు నెలల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్ ఆదివారం పార్టీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. తాను నిజాయితీపరుడినని ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చేవరకూ సీఎం పగ్గాలు చేపట్టబోనని చెప్పారు. కాగా కేజ్రీవాల్ సంచలన ప్రకటనపై పార్టీ సీనియర్ నేత రాఘవ్ చద్దా స్పందించారు. కేజ్రీవాల్ తన పదవిని త్యజించి అగ్నిపరీక్షకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు. ఆప్‌నకు ఓటు వేయడం ద్వారా కేజ్రీవాల్ నిజాయితీపరుడని ఢిల్లీ ప్రజలు నిర్ధారించనున్నారని ధీమా వ్యక్తం చేశారు. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ దీవార్ మూవీలోని సన్నివేశాన్ని తలపిస్తూ ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ అమాయకుడని తమ చేతిపై రాసుకోవాలని చద్దా కోరారు. ఢిల్లీ ప్రజలు తమ తీర్పును వెలువరించేవరకూ తాను సీఎం స్థానంలో కూర్చోబోనని వెల్లడిస్తూ రెండు రోజుల్లో ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించడం ఆప్ వర్గాల్లో కలకలం రేపింది. ప్రజా తీర్పు అనంతరమే తాను సీఎం పదవి చేపడతానని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. కేజ్రీవాల్ అమాయాకుడా..? దోషా..? అని తాను ఢిల్లీ ప్రజలను అడగదలుచుకున్నానని చెప్పారు. ఢిల్లీ నూతన సీఎంను ఎన్నుకునేందుకు ఆప్ ఎమ్మెల్యేలతో రెండు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. వచ్చే ఏడాది ఆరంభంలో జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను మహారాష్ట్రతో పాటు ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు.

## తేల్చిచెప్పేసిన మంత్రి.. ఇక ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయను

**బెంగళూరు:** ఇకపై ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేసేది లేదని మధుగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర సహకారశాఖ మంత్రి రాజణ్ణ వెల్లడించారు. తుమకూరులో మీడియాతో మాట్లాడుతూ... ఇకపై ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేసే ఆలోచన లేదన్నారు.



ఎమ్మెల్యేతోపాటు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నానన్నారు. అయితే క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతానని, అవసరమైనవారిని గెలిపిస్తానన్నారు. నచ్చకుంటే ఓడించి తీరుతానన్నారు. మధుగిరిని జిల్లా కేంద్రం చేయాలనే ప్రయత్నం కొనసాగిస్తానన్నారు. తన అధికారం ముగిసేలోగా మధుగిరిని జిల్లాను చేస్తానన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పనులు చేయడం లేదని, నియోజకవర్గ అభివృద్ధి తన ఆశయమన్నారు. మధుగిరి నుంచి 2023 ఎన్నికల్లో 91,166 ఓట్ల మెజారిటీతో జేడీఎస్?కు చెందిన ఎంవీ వీరభద్రయ్యపై గెలుపు సాధించారు. 2018లో వీరభద్రయ్య చేతిలో ఓటమి చెందారు. రాజణ్ణ విలక్షణమైన రాజకీయ నాయకుడు. తప్పు ఎవరు చేసినా, ఎంతటివారైనా సొంత పార్టీలో అగ్రస్థానంలో ఉన్నా విమర్శలు చేస్తారు. ముక్కుసూటిగా మాట్లాడేతత్వం కలిగినవారు.

## భారీగా పెరిగిన మల్లెపూల ధర.. కిలో ఎంతంటే...

**చెన్నై:** ఓనం పండుగ సందర్భంగా పూల ధరలు పెరిగాయి. కిలో మల్లెపూలు రూ.2,000కు విక్రయమవుతున్నాయి. పండుగ సందర్భంగా మలయాళీయులు పువ్వులతో వివిధ రకాల ముగ్గులు వేస్తుంటారు. దీంతో, తిరువనంతపురం చుట్టుపక్కల ప్రాంతాలకు కన్నియాకుమారి జిల్లా దోవాలై నుంచి పూలు ఎగుమతి చేస్తుంటారు. అలాగే, కేరళ వ్యాపారులు ఇక్కడికి నేరుగా వచ్చి కొనుగోలు చేస్తుంటారు. దోవాలై పూల మార్కెట్‌కు ఇతర ప్రాంతాల నుంచి కూడా 150 నుంచి 200 టన్నుల పూలు దిగుమతి అవుతుంటాయి. వినియోగం పెరగడంతో శుక్రవారం 150 టన్నులు పూలు విక్రయమయ్యాయి. గరిష్ఠంగా కిలో మల్లెపూలు రూ.2,000, పిచ్చి పువ్వులు రూ.1,600కు విక్రయమయ్యాయి.



VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad.
Published from PRME Home.Old Bus Stand Road